# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

## అధికార నివేదిక
## OFFICIAL REPORT

★★★★★

బుధవారము, 30 ఆగస్టు, 2000
వాల్యూం -VI నంబరు -3
శకసంవత్సరము - 1922, భాద్రం - 8

WEDNESDAY, THE 30th AUGUST, 2000
VOL -VI, NO.3
8 - BHADRA, 1922 - S.E.

#


శాసనసభ సచివాలయము
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు - 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS
HYDERABAD
500 004.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ
ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | ః | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| ఉప సభాపతి | ః | శ్రీ కె. చంద్రశేఖరరావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | ః | శ్రీ ఎం .వి. కృష్ణారావు |
| | | శ్రీమతి బి. శోభానాగిరెడ్డి |
| | | శ్రీ పి. రాములు |
| | | శ్రీ సి. ముత్యంరెడ్డి |
| | | శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ |
| | | డా.ఆర్. రవీంద్రనాథ్ రెడ్డి |
| కార్యదర్శి | ః | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శులు | ః | శ్రీ బి. వి. శర్మ |
| | | శ్రీ టి.వి. సత్యనారాయణ |
| ఉప కార్యదర్శులు | ః | శ్రీ ఆర్. భాస్కరన్ |
| | | శ్రీ ఎస్. వి. రామిరెడ్డి |
| | | శ్రీమతి వి. జయకుమారి |
| సహాయ కార్యదర్శులు | ః | శ్రీమతి ఇందిరాగాంధి |
| | | శ్రీ పి.కాశిరాజు |
| | | శ్రీ కె. హరినారాయణ రావు |
| | | శ్రీ పి. వెంకటరామారావు |
| | | శ్రీ ఎం .ఎ.సిద్దిఖీ |
| | | శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు |
| | | శ్రీ బి. పద్మారెడ్డి |
| | | శ్రీ మహమ్మద్ దావూద్ అలీ |
| | | శ్రీ జి. ఎస్. గోపాలకృష్ణ |
| చీఫ్ రిపోర్టర్ | ః | శ్రీ ఎస్. రాజ సదారామ్ |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

## ( మూడవ సమావేశము ః పదిహేనవ రోజు )

బుధవారము, 30 ఆగస్టు, 2000

సభ ఉ. 8.30 గం.లకు ప్రారంభమైనది

( గౌ. సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు )

## విషయ సూచిక


1. సభా కార్యక్రమము

2. నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

3. సంతాప ప్రతిపాదన

   మాజీ శాసన సభ్యుని మృతి పట్ల

4. ప్రభుత్వ బిల్లు

2000, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (మూడవ సవరణ) బిల్లు

( ప్రవేశ పెట్టబడినది )

5. నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు

6. లఘు చర్చ

హైదరాబాదు నగరంలో ఆగస్టు 28వ తేదీన జరిగిన పోలీసు కాల్పులకు దారితీసిన పరిస్థితుల గురించి

(కొనసాగింపు)

## సభాకార్యక్రమము

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డి (బాలకొండ): మేడమ్ స్పీకర్.....

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ అవర్ ముందు కానివ్వండి.

SRI K.R. SURESH REDDY: Madam, you take up yesterday's discussion before the Question-Hour. Yesterday's debate on adjournment motion was inconclusive.

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ అవర్ తరువాత తీసుకుందాము.

SRI K.R. SURESH REDDY: Going by the seriousness of the issue we request you to suspend the Question-Hour and continue with our adjournment motion. Kindly tell us when the Government will give reply.

మేడమ్ స్పీకర్ః 9.30 గంటలకు క్వశ్చన్ అవర్ అయిపోతుంది.

శ్రీ కె. ఆర్. సురేష్ రెడ్డిః ఇది సీరియస్ ఇష్యూ. సబ్జెక్ట్ కంటిన్యూ చేసిన తరువాత, మిగతా బిజినెస్‌కు వెళ్లండి.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డి (మలక్‌పేట)ః అందరి అభిప్రాయాలు తీసుకోండి.

SRI Y. RAMAKRISHNUDU: I will try to set the record right.
నిన్న డిస్కషన్ ప్రారంభమయింది. అడ్జర్న్‌మెంట్ మోషన్ అని కాదు. నిన్ననే క్యాటగారికల్‌గా చెప్పాము. అడ్జర్న్‌మెంట్ మోషన్, స్టేట్‌మెంట్ రెండిటి సారాంశము ఒకటే కనుక చర్చ కంటిన్యూ చేశారు కనుక లీడర్ మాట్లాడారు కనుక మాట్లాడించమని చెప్పాము. అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద చర్చ బిగిన్ కాలేదు. చర్చ జరుగుతోంది. క్వశ్చన్ అవర్ తరువాత దానిని కంటిన్యూ చెయ్యండి. 12 గంటలకల్లా రిప్లయ్ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది . 12 గంటల లోగా ఎంత మంది మాట్లాడగలిగితే అంత మందీ మాట్లాడవచ్చు. ఈ రోజునే దీనిని కంక్లూడ్ చేసుకునే అవసరం ఉంది. చాలా బిజినెస్ ఉంది. డిమాండ్స్, మిగతా అంశాలు ఉన్నాయి. బి.ఎ.సిని కూడా పిలవాలని ఉంది. పిలిస్తే కోర్స్ ఆఫ్ యాక్షన్ నిర్ణయం చేసుకోవచ్చు.

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రెకల్)ః ఇది చాలా ఇంపార్టెంట్ ఇష్యూ. ఇంతకంటే ఏం కావాలి?

SRI K.R. SURESH REDDY: The Hon'ble Minister for Legislative Affairs said that at 12.00 Noon the Government will give reply. You are aware that so many Members will speak on the subject and we request you to kindly suspend the Question-Hour and take up the discussion.We request you to allow in to speak on yesterday's subject. Going by the seriousness of the issue we request you to take up the discussion straight-away.

శ్రీ ఎన్. ఇంద్రసేనా రెడ్డిః మనకు ఈ సభలో సభ్యులకు వారి యొక్క అభిప్రాయాలు చెప్పడానికి, వారి నియోజక వర్గంలోని సమస్యలను అడగడానికి, వివరణ తెలుసుకోడానికి, ప్రభుత్వం నుండి వివరాలను రాబట్టడానికి ఉన్నది ఒకే ఒకటి అదే క్వశ్చన్ అవర్. ప్రజాస్వామ్య వ్యవస్థలో క్వశ్చన్ అవర్‌కు చాలా ప్రాముఖ్యత ఉంది. గ్యాలరీలో వచ్చి వినాలనుకునేవారికయినా, సభ్యులు ఏదయినా అడగాలి అన్నా క్వశ్చన్ అవర్ చాలా ముఖ్యమైనది. ఏ బిజినెస్ ఉన్నా, క్వశ్చన్ అవర్‌ను మాత్రం ఛేంజ్ చెయ్యరాదు. మిగతా బిజినెస్ నడుస్తుంది. ఈ సారి సమావేశాలలో ఎన్ని సార్లు క్వశ్చన్ అవర్ పోయిందో మనం చూస్తున్నాము. క్వశ్చన్ అవర్ క్యాన్సిల్ చెయ్యరాదు. చాలా వివరాలు ప్రభుత్వం నుంచి రాబట్టాలి. సభ్యులు వారి నియోజక వర్గాలలోని సమస్యలను అడగవలసి ఉంటుంది. దానికి అవకాశం ఇదొకటే కనుక దీనిని క్యాన్సిల్ చెయ్యరాదు. నిన్నటి చర్చను క్వశ్చన్ అవర్ తరువాత కంటిన్యూ చెయ్యండి. నిన్న ప్రారంభించిన చర్చ కంటిన్యూ చెయ్యాలంటే, క్వశ్చన్ అవర్ తరువాతనే ఉంటుంది. నిన్న ప్రారంభించాము. క్వశ్చన్ అవర్ తరువాత కంటిన్యూ చెయ్యండి. క్వశ్చన్ అవర్ కానీ, 304 నిబంధన క్రింద అంశాలు కానీ, 74 క్రింద అంశాలు కానీ పోతున్నాయి. ఎంతో వాల్యుబుల్ టైం పోతోందనేది గ్రహించండి. అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. నా సజెషన్ ఏమంటే క్వశ్చన్ అవర్‌ను ఎట్టి పరిస్థితిలోను క్యాన్సిల్ చెయ్యరాదు. క్వశ్చన్స్ తరువాతనే మిగతా నిన్న జరిగిన కాల్పులకు సంబంధించిన చర్చను టేకప్ చెయ్యాలి.

SRI ASADUDDIN OWAISI:Madam Speaker, as far as our opinion is concerned it would be in the fitness of things if the discussion is continued. I humbly request you to postpone the Question-Hour. The reason is that ...

(Interruptions)

Who are you to tell the Speaker? Madam, the reason is that the Government is running away because we are on the back foot yesterday. We want to know the Government's reply. We want justice to be done to the people killed yesterday.We want to know the reasons. Kindly, postpone the Question-Hour. They can also speak. We can express our views. We request you to postpone the Question-Hour and let the discussion continue. We want to hear the Hon'ble Chief Minister or the Home Minister's reply. We want to know what steps the Government is going to take. We want to know whether they order for judicial enquiry or not.

శ్రీ నోముల నర్సింహయ్యఃతమరు ముందుగా నిర్ణయించిన ప్రకారం క్వశ్చన్ అవర్ ఉన్నప్పటికీ, కొందరికి అప్రస్తుతం అయింది, కొందరికి ప్రస్తుతం కాదు. నా సబ్మిషన్ ఏమంటే, మొన్నటి కాల్పులలో చాలా మంది క్షతగాత్రులయినారు, ఇబ్బందులు పడుతున్నారు, ప్రజానీకానికి సంబంధించిన ప్రశ్న. హవుస్ నుంచి ప్రజలు సమాధానాన్ని ఆశిస్తున్నారు. దీనికి సంబంధించిన అంశం కాకుండా, మరొకటి తీసుకుంటే, సభ్యసమాజం మరొక విధంగా అర్థం చేసుకుంటుంది.

శ్రీ వై. రామకృష్ణుడుః ముఖ్యంగా అడ్జర్న్‌మెంట్ మోషన్ మీద చర్చ అయితే ఒక సిస్టమ్ ఉంటుంది. అది కంప్లీట్ అయ్యే వరకూ క్వశ్చన్ అవర్ కానీ మిగతా బిజినెస్ కానీ ఉండదు. అట్లా కాకుండా మామూలుగా డిస్కస్ చేస్తే, రెగ్యులర్ బిజినెస్ తరువాత చర్చను టేకప్ చెయ్యడం పద్ధతి. కనుక ఒకసారి మనం చూసినట్లయితే, పవర్ మీద డిస్కస్ చేశాము. కంటిన్యుయెస్‌గా చర్చించాము. ఇప్పటికి దాదాపు 15 వర్కిం గ్‌డేస్ అయినాయి, వాటిలో ఎక్కువగా క్వశ్చన్ అవర్ కానీ, 304 కానీ 74 కానీ లేకుండా, మెంబర్స్‌కి ఎవరికీ ఏ అవకాశం లేకుండా, 15 రోజులూ పవర్ మీదా, వరదల మీదా డిస్కస్ చేసుకున్నాము. ఈ రోజు క్వశ్చన్ అవర్‌ను 9.30 గంటలకల్లా కంప్లీట్ చేసుకుందాము. తరువాత డిబేట్‌లోకి రావచ్చును. 12 గంటలకు రిప్లయ్ ఉంటుంది. 1.30 గంటలకు సభను అడ్జర్న్ చేసుకోవచ్చును.

డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి (పులివెందుల)ః ఈ పర్టిక్యులర్ ఇష్యూ రీసెంట్‌గా జరిగింది.

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

డా. పి. శంకర రావు(షాద్‌నగర్)ః మేడమ్ వారికి చెప్పండి.

ఃఇంటరప్షన్స్ః

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః ఈ విషయం రీసెంట్‌గా జరిగినది. పబ్లిక్ ఇంపార్టెన్స్ గలది. రోడ్డు మీద అసెంబ్లీకి కిలోమీటరు దూరం కూడా లేని చోట శవాలు పడితే, ఉద్యమకారులు వస్తే, చలో అసెంబ్లీ అని కనీసం ప్రభుత్వానికి ఘోష వినిపించడానికి అవకాశం రావడం లేదని, మా ఘోషను వినిపించే ప్రయత్నం చేస్తే,

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

వచ్చిన వారిని పిట్టల్ని కాల్చి పారేసినట్లు కాల్చి పారేస్తే, ఇంత కంటే ముఖ్యమైన అంశం ఉందా అసెంబ్లీలో? మనం టెక్నికాలిటీస్‌లోకి పోరాదు. నిన్నయితే చాలా కేటగారికల్‌గా అనుకున్నాము. అడ్జర్న్‌మెంట్ మోషన్ మీదనా, స్టేట్‌మెంట్ మీదనా చర్చ అనే దానిలోకి పోవలసిన అవసరం లేదు. దీనికి నిన్న ఎంత ప్రాధాన్యతనిచ్చి మనం చర్చించామో, ఈ రోజు ఆ ప్రాధాన్యత తగ్గిపోయిందా? నిన్న దీనికి ఎంత ప్రాధాన్యత ఉందో, ఈ రోజు కూడా అంతే ప్రాధాన్యత ఉంది. కనుక క్వశ్చన్ అవర్‌ను సస్పెండ్ చెయ్యాలి.

(ఈ దశలో మైక్ కట్ కావడం జరిగింది.)

(గౌ. సభ్యులు శ్రీ అసదుద్దీన్ ఒవైసీ, శ్రీ నోముల నర్సింహయ్య తదితరుల నుండి అంతరాయం )

SRI Y. RAMAKRISHNUDU : Madam,

SRI ASADUDDIN OWAISI: How he got the mike?

SRI Y. RAMAKRISHNUDU:What is this? He said that :'How can he got the mike?' It is very unparliamentary behaviour. The point before the House is whether we should continue the Question-Hour or to postpone the Question-Hour.

డా. పి. శంకర రావు: ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతుండగా ఆయన లేచి మాట్లాడడం ఏమిటి? మైక్ ఆపడం ఏమిటి?

మేడమ్ స్పీకర్: రోజూ ఇదేమిటి? దయచేసి కూర్చోండి. ప్లీజ్.

డా. పి. శంకర రావు: వారికి కూర్చోమని చెప్పండి.

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ అవర్ కావాలా, వద్దాఅనేది అడగాలి కానీ సబ్జెక్ట్ ఎందుకు?

(అంతరాయం)

I called him.

SRI ASADUDDIN OWAISI: He is speaking and the Minister stands to speak. What is this, Madam?

SRI Y. RAMAKRISHNUDU: I have got every right to speak whenever a Member deviates from the pro cedure. I am very clear.

(Interruptions)

Madam, I am on my legs.

డా..ఎస్. రాజశేఖర రెడ్డిః ఈ విధంగా అసెంబ్లీని నడపడం కరెక్ట్ కాదు. నేను మాట్లాడుతున్నాను. మాట్లాడుతుంటేనే మధ్యలోనే నా మైక్ కట్ అయిపోతుంది. కట్ చేసి, వారికి మైక్ ఇవ్వడం తప్పు. ఏ పార్లమెంటరీ ప్రాక్టీసులో కూడా ఈ విధంగా జరగదు.

ఉ.8.40

SRI Y. RAMAKRISHNUDU: It is not a question of giving or not giving the mike. The question is whether to continue the Question-Hour or postpone the Question-Hour. I have asked not to go into the subject.

ఈ వంకతో మైక్ తీసుకుని, 5 నిమిషాలు, 10 నిమిషాలు సమయం తీసుకుని సబ్జెక్ట్ మీద మాట్లాడడం, ఇది పార్లమెంటరీ ప్రాక్టీస్ కాదు.

( కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

17 రోజుల నుంచీ సభలో చూస్తున్నాను. ఇది పద్ధతి కాదు. క్వశ్చన్ అవర్ కావాలి. రాజశేఖర రెడ్డిగారు మైక్ తీసుకుని, సబ్జెక్ట్‌లోకి వెళ్లి, 5, 10 నిమిషాల పాటు మాట్లాడడం సమంజసమా అని అడుగుతున్నాను. మైక్ రాలేదు కనుక సీట్ల నుండి లేచి నిలబడతాము, పోడియం వద్దకు పోతాము అంటే ఎట్లా? క్వశ్చన్ అవర్ తీసుకోవాలా, వద్దా అనేది చెప్పాలి. అది కాకుండా నిన్న జరిగినది మళ్లీ తెచ్చి, దాని గురించి మాట్లాడడం పద్ధతి కాదు.

(ఇంటరప్షన్స్)

It is not good parliamentary practice.

ఒవైసీ గారు ఫారిన్‌లో చదువుకుని వచ్చారు. ఇంగ్లాండ్‌లో చదువుకున్నారు. హవుస్ ఆఫ్ కామన్స్ ప్రపంచానికి ఆదర్శంగా ఉన్న స్థలంలో చదువుకుని వచ్చారు . ప్రొసీజర్స్ క్లియర్‌కట్‌గా అబ్జర్వ్ చేస్తారని, పద్ధతిగా ఉంటారని ఆశించాము. ప్రతిపక్ష సభ్యులు ప్రొసీజర్స్‌కు వ్యతిరేకంగా మాట్లాడినా, వారు దానిని సపోర్ట్ చెయ్యడం ఒవైసీగారికి మంచిది కాదు. సమంజసంగా లేదు. రూల్ ఆఫ్ లా గురించి వారు నిన్న మాట్లాడారు. ఒక వైపున రూల్ ఆఫ్ లా గురించి వారు మాట్లాడుతూనే హవుస్‌లో ఏ రూల్స్ అక్కర లేదు, ప్రొసీజర్ అక్కర లేదు, సిస్టమ్ అక్కరలేదు అనే రకంగా వారు మాట్లాడడం మంచి పద్ధతి కాదు. It is our right to prevent him. That is why, I stood on my legs. I, once again, appeal to the Hon'ble Members that let us take up the Question-Hour and then go to the debate. Mr. Owaisi speaks something. He talks about rule of law. But, he does something else. He has to take back his words.

SRI ASADUDDIN OWAISI: Madam Speaker , he has named me. You have to give me opportunity. He has named me. He has named me.

MADAM SPEAKER: Q.No.1018.

శ్రీ నోముల నర్సింహయ్యః మంత్రిగారు వారి పేరు ఎత్తారు. వారికి చెప్పడానికి అవకాశం ఇచ్చే సాంప్రదాయం లేదా?

మేడమ్ స్పీకర్ః కూర్చోండి. క్వశ్చన్ అవర్‌ను బిగిన్ చేస్తున్నాను. దానిలోకి వెళ్లాలి. తరువాతనే డిబేట్. రాజశేఖర రెడ్డిగారూ,

శ్రీ ఇ. దయాకర రావు(వరదన్నపేట)ః వారెంత సేపు మాట్లాడుతారు? అందరికీ సమానంగా సమయం ఇవ్వండి.

( ఇంటరప్షన్స్)

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః మేడమ్, నాకు ఇచ్చారు.

మేడమ్ స్పీకర్ః మిమ్మల్ని పిలిచాను. చెప్పకపోతే ఏం చెయ్యాలి?

డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డిః పార్లమెంటరీ సాంప్రదాయంలో ఎక్కడా లేని విధంగా ఈ రాష్ట్ర శాసన సభలో జరుగుతున్న విషయాలు మీ దృష్టికి తెస్తున్నాను. ప్రతిపక్ష నాయకులు లేచి నిలబడి మాట్లాడుతుంటే పూర్తి కాకుండానే, ఏ మంత్రి లేచినా, వారికి మైక్ ఇచ్చి, నా మైక్‌ను ఆపే సాంప్రదాయం తప్పని మీకు మనవి చేస్తున్నాను. కొన్ని సాంప్రదాయాలు పార్లమెంటరీ ప్రాక్టీసెస్‌లో ఉంటాయి.

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

లోక్‌సభను, రాజ్యసభను చూసయినా నేర్చుకోవాలి. దయచేసి అటువంటి సాంప్రదాయాలను తెలుసుకుని, నేర్చుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. మేము మాట్లాడేటప్పుడు, మా మాటలు పూర్తి కాకుండానే, రూలింగ్ పార్టీకి సంబంధించిన వారు, మంత్రులు లేచినప్పుడు, వారికి మైక్ ఇచ్చి, మా మైక్‌లు కట్ చెయ్యడం ఇది చాలా తప్పు.

(తెలుగుదేశం పార్టీ నుండి అంతరాయం)

అంత ఓపిక లేకపోతే ఎట్లా? ఓపిక ఉండాలి. మేడమ్, మీరు ఈ సభకు తల్లి వంటివారు. తల్లికి ఓపిక ఉండాలి. మీరు వారి వైపున చాలా ఓపికతో చూస్తున్నారు. మా వైపున కోపంతో చూస్తున్నారు. సమానంగా అందరి వైపున చూసే అవసరం ఎంతైనా ఉందని దయచేసి, సవినయంగా మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

నిన్న అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చిన దానిపైన వేరే కార్యక్రమాలను చేపట్టకుండా, కేవలం మొన్న జరిగిన ఫైరింగ్‌కు సంబంధించి చర్చించాము అనేది మరొకసారి గుర్తు చేస్తూ, నిన్న ఆ విషయానికి ఎంత ప్రాధాన్యత ఉందో, ఈ రోజున కూడా అంతే ప్రాధాన్యత ఉందనే విషయాన్ని దయచేసి, తమరు గమనంలో పెట్టుకోవాలని కోరుతున్నాను. నిన్న క్వశ్చన్ అవర్ ఎట్లా సస్పెండ్ చేశారో, ఈ రోజున కూడా సస్పెండ్ చేసి, చర్చ కంటిన్యూ చెయ్యమని అడుగుతునాము. 12 గంటల లోగా ముఖ్యమంత్రిగారు దానిపై సమాధానం ఇస్తారని ప్రభుత్వం నుంచి చెబుతున్నారు. సంతోషం . ఇవ్వమనే చెప్పండి ఆ లోగా ఆ చర్చకు సంబంధించి, వారి వైపున గల వారు కానీ మా వైపున గల వారు కానీ మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి

ఉ. 8-50

నిన్న ఏ విధంగా క్వశ్చన్ అవర్‌ను సస్పెండ్ చేశారో అదే విధంగా ఇవాళ కూడా క్వశ్చన్ అవర్‌ను సస్పెండ్ చేసి మొన్న జరిగిన వరదల గురించి, అతి ప్రాధాన్యతను సంతరించుకున్న సమస్య కాబట్టి ముఖ్యంగా చర్చించవలసిన అవసరం ఎంతయినా వున్నదని సవినయంగా మనవిచేస్తున్నాను.

SRI P.ASHOK GAJAPATHI RAJU: Madam Speaker, I am on a point of order. I will come to the rule and I will quote Kaul and Shakdhar also. Madam, I draw your attention to page 393 of Kaul and Shakdhar. "In very exceptional cases the question hour may be dispensed with for making available more time to other business or to take up some other urgent business only if the House unanimously agrees."

Madam, I draw your attention to rule 38 also. "Unless the Speaker otherwise directs, the first hour of every sitting shall be available for the asking and answering of questions."

Madam Speaker, this is very very clear. But unfortunately, some members are also raising other issues like issues which have a refletion on the character and impartiality of the Speaker in discharge of her duties. This is a clear case of breach of privilege. It is a contempt of this august House. It demonstrates that the concerned members at whatever level they are, do not live in parliamentary democracy. This is what I want to submit. Madam, the Government of the day is responsible to this House and through this House to the people of the State.

అధ్యక్షా, తమరి ద్వారా గౌరవ సభ దృష్టికి ఒక ముఖ్యమైన విషయం తీసుకురావడానికి నేను ప్రయత్నిస్తున్నాను. హౌస్ ప్రారంభించినప్పటి నుంచీ ప్రతి రోజు క్వశ్చన్ అవర్‌కు అడ్డు తగులుతూ వస్తున్నారు.అసలు బడ్జెట్ మీద, డిమాండ్స్ మీద చర్చ వుండరాదు, బిల్స్ వుండకూడదని, వారుచెప్పినదే శా స నం అని , వారు శాసించేదే జరిగి తీరాలని , గౌరవ సభ్యులందరి హక్కులను పూర్తిగా అప్రజాస్వామికంగా హరించడం తప్ప ఇక వేరే లేదని తమ ద్వారా గౌరవ సభకు మనవిచేస్తున్నాను. నా అప్పీల్ ఒకటే. Please behave like parliamentarians and please make democracy vibrant.

శ్రీ కె.ఆర్. సురేష్‌రెడ్డి:- పాయింట్ అఫ్ ఆర్డర్ మేడమ్.

మేడమ్ స్పీకర్:- మీ పాయింట్ అఫ్ ఆర్డరు ఏమిటి?

SRI K.R.SURESH REDDY: Madam Speaker, under rule 38 unless the Speaker otherwise directs, the question hour will continue. We request you to direct the Government, because Government also agreed that they would give reply at 12.00 noon. The Leader of the Opposition appealed that the importance of the subject warrants suspension of the question hour because lot of incidents occurred yesterday and day-before-yesterday. Keeping these two issues in view we request you to suspend the question hour. Madam, as far as respect for the Chair is concerned, we would like to set the record straight. We have got highest respect for the Chair. The Leader of Oppoition is again and again reiterating that we have got highest respect for the Chair.

## నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు

మేడమ్ స్పీకర్:- ఒక అర్థ గంటలో క్వశ్చన్ అవర్ అయిపోతుంది తరువాత చర్చ ప్రారంభిద్దాము. క్వశ్చిన్ నెం 1018, మినిష్టర్ ఫర్ స్కూల్ ఎడ్యుకేషన్.

### ప్రాధమిక స్థాయి నుండి వృత్తివిద్యా కోర్సులను ప్రవేశపెట్టుట

ప్రశ్న నెం. 31(1018.)

శ్రీ కె. లక్ష్మణ్ (ముషీరాబాద్)గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(ఎ) పాఠశాలల్లో ఒకటవ తరగతి నుండి వృత్తి విద్యా కోర్సును ప్రవేశపెట్టాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదా?

(బి) ఈ విషయంలో ఎన్.సి.ఇ.ఆర్.టి. ఏవైనా సూచనలను చేసిందా?

(సి) చేసినట్లయితే, వాటి వివరాలేమిటి?

**పాఠశాల విద్యాశాఖ మంత్రి (శ్రీ కడియం శ్రీహరి)**

(ఎ) లేదండి.

(బి) లేదండి.

(సి) ఈ ప్రశ్నకు తావు లేదు.

(ఈ తరుణంలో గౌరవ సభ్యులు నోముల నరసింహయ్య, అసదుద్దీన్ ఓవైసీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన చెందిన సభ్యుల నుండి తీవ్ర అంతరాయం)

శ్రీ కె. లక్ష్మణ్ :- అధ్యక్షా, రాష్ట్రములో ప్రాథమిక విద్య నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం అక్షరాస్యతను పెంపొందించడానికి ఐదు సంవత్సరాలలో 95 శాతానికి చేరుకుంటామని ప్రభుత్వం చెబుతున్నది. దానికి అనుగుణంగా చదువుకుందామనే కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. అయితే ఈ రాష్ట్రంలో బాల కార్మికుల సంఖ్య దాదాపు 17 లక్షల వరకు వుందని, రాష్ట్ర జనాభాలో 2. 5 శాతం బాల కార్మికుల వ్యవస్థ కొనసాగుతున్నది. అదే విధంగా ప్రాథమిక స్థాయిలో 60 శాతం పైగా డ్రాపౌట్స్ వున్న విషయం వాస్తవమేనా? అదే రకంగా చదువుకుందామనే కార్యక్రమం తీసుకున్నారు గదా, మరి 5 నుంచి 14 సంవత్సరాల వయస్సు వుండి చదువుకు దూరంగా వున్న విద్యార్థుల సంఖ్య ఎంత వున్నదో చెప్పవలసినదిగా కోరుతున్నాను. ఈ రోజు పేద ప్రజలు బడుగు, బలహీన వర్గాల వారు, దళితులు, మైనారిటీలు, చదువుకు దూరంగా వుండడానికి ఆర్థికంగా సామాజికమైన అసమానతలే కారణమని అందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా వృత్తి విద్యా కోర్సులను ప్రాథమిక స్థాయి నుంచి ప్రవేశపెట్టినట్లయితే సమస్య పరిష్కారం అవుతుందనే విషయం వాస్తవమైనప్పటికి ఎందుకు దానికి అనుగుణంగా చర్యలు తీసుకోవడం లేదని నేను మంత్రిగారిని తమ ద్వారా ప్రశ్నిస్తున్నాను.

(కాంగ్రెస్ తీవ్ర అంతరాయం సభ్యులు పోడియం దగ్గరకు వచ్చారు)

**సభా కార్యక్రమము** (కొనసాగింపు)

మేడమ్ స్పీకర్:- ఏమిటండీ పోడియం దగ్గరకు వస్తారు. ఎందుకు ఇలా వస్తున్నారు.ఇది తప్పు మీకు ఇంకో అలవాటు లేదా? ఇంకో పని లేదా?ఎప్పుడూ పోడియం దగ్గరకు రావడమేనా పని. అర్ధ గంటలో క్వశ్చన్ అవర్ అయిపోతుంది. మీకు క్వశ్చన్ అవర్ అక్కరలేదు, ఏదీ అక్కర లేదు. పోడియం దగ్గరకు రావాలి, అల్లరి చేయాలి ఇదేనా మీ పద్ధతి? మెయిన్ అపోజిషన్‌లో వుండి ఈ విధంగా చేస్తారా? మీకు సీరియస్‌నెస్ లేదా? ఎందుకు పోడియం దగ్గరకు వస్తున్నారు?మీరు దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చుంటే అర్ధగంటలో క్వశ్చన్ అవర్‌ను పూర్తి చేసుకుని చర్చకు అనుమతి ఇస్తాను. పోడియం దగ్గరకు రావడం మీకు అలవాటయిపోయింది.స్పీకర్ చైయిర్‌నే అవమాన పరుస్తున్నారు. దయచేసి మీ స్థానాలకు వెళ్లి కూర్చోండి. మీకు క్వశ్చన్ అవర్ అక్కరలేదా? ప్రొసీడింగ్స్ అక్కర లేదా? మీకు ఏ ఇష్యూ పైన కూడా సీరియస్‌నెస్ లేదు. కావాలని గొడవపెట్టుకుంటున్నారు. మీరు కూర్చోండి. మీరు వెళ్లి కూర్చోండి. దయచేసి వెళ్లి కూర్చోండి. మీకు సీరియస్‌నెస్ లేదు.

ఉ 9.00

రోజూ పోడియం దగ్గరకు వచ్చి, స్పీకర్‌ను త్రెట్ చేసే దానికి వస్తున్నారు. భయపెట్టే దానికి వస్తున్నారు. లేకపోతే ఎందుకు వస్తున్నారు? ప్రతి రోజూ పోడియం దగ్గరకు రావడం గలాట చేయటం అలవాటు అయిపోయింది మీకు .

(అంతరాయం)

ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్. అరగంటలో క్వశ్చన్‌అవర్ అయిపోతుంది. తరువాత డిస్‌కషన్‌లో పార్టిసిపేట్ చేయండి, మీకు మాట్లాడేందుకు అవకాశం ఇస్తాను.

(ఈ దశలో వీ వాంట్ జస్టిస్ అంటూ కాంగ్రెస్ సభ్యుల నుండి నినాదాలు)

నో ...నో ... ప్లీజ్ కూర్చోండి..సభలో మీరు ఒక్కరే లేరు . ఇతర శాసనసభ్యులు కూడ ఉన్నారు. అరగంటలో అయిపోతుంది కూర్చోండి....

మీకు ఏమీ అక్కర్లేదు. క్వశ్చన్ అవర్ అక్కర్లేదు, అసెంబ్లీ ప్రొసీడింగ్స్ అక్కర్లేదు. అరగంటలో క్వశ్చన్ అవర్ అయిపోతుంది. తరువాత డిస్కషన్‌కు అలౌ చేస్తాను. గవర్నమెంట్ కూడ రిప్లయ్ ఇస్తుంది.

(ఈ దశలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు, మరియు శ్రీ అసదుద్దీన్ ఓవైసీ లు నిలబడి అంతరాయం కల్గించసాగారు)

ఐ డోంట్ అలౌ ఎనీబడీ. మీకు సీరియస్‌నెస్ అసలే లేదు . ....

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి వీ వాంట్ జస్టిస్ అంటూ పలుమార్లు నినాదాలు)

మీరు దయచేసి కూర్చోండి. మీకు ఇంటరెస్టు ఉంటే,క్వశ్చన్ అవర్ అయిన తరువాత డిస్కషన్‌లో పార్టిసిపేట్ చేసేందుకు ప్రయత్నించి ఉండేవాళ్లు.

శ్రీ వై.రామకృష్ణుడు: అధ్యక్షా, సురేష్‌రెడ్డిగారు, రూల్ 38ను కోట్ చేశారు .నేను కూడ దానినే రిఫర్ చేస్తున్నాను. ఈ రూల్ ప్రకారం, Unless the Speaker otherwise directs, the first hour of every sitting shall be for the asking and answering of questions. ఇదీ రూల్ పొజీషన్. స్పీకర్‌గారు అజెండాను డిసైడ్ చేస్తారు. అందుకే మీరు ఈ రోజు క్వశ్చన్ అవర్‌ను తప్పనిసరిగా తీసుకోవాలనే ఉద్దేశ్యంతో ఎజెండాలో క్వశ్చన్స్‌ను ఇన్‌క్లూడ్ చేశారు. కాబట్టి రూల్ ప్రకారం క్వశ్చన్ అవర్ జరిగాకే, మిగతా బిజినెస్ తీసుకోవాలి. కాని ఈ విధంగా ప్రతిరోజు మనకు క్వశ్చన్ అవర్ అక్కర్లేదు, మేము చెప్పిందే వినాలి, మేము చెప్పినట్లుగానే హౌజ్ నడవాలని అనడం మంచిది కాదు . ఇప్పటికే 15 రోజులయింది. ఈరోజు 16వ రోజు.. రెండు రోజులు తప్ప, ఇప్పటివరకు క్వశ్చన్ అవర్‌ని కానివ్వలేదు, 304 కానివ్వలేదు, 74 లేదు. బహుశా కాంగ్రెస్ నాయకుల ప్రవర్తన చూస్తూ ఉంటే, హౌజ్ యొక్క రూల్స్‌ను మరచిపోయే పరిస్థితి వస్తుంది. 304 అంటే జ్ఞాపకం ఉండదు, 74 అంటే జ్ఞాపకం ఉండదు, క్వశ్చన్ అవర్ అంటే ఏమిటో కూడ జ్ఞాపకం లేకుండా వచ్చే పరిస్థితి కల్గిస్తున్నారు. ఈ విధంగా రోజూ హౌజ్‌ను స్టాల్ చేయడం మంచిది కాదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యం మీద గాని, సమస్యల మీద గాని ఏ మాత్రం వారి లీడర్‌కు గాని, వారి సభ్యులకు గాని నమ్మకం ఉంటే క్వశ్చన్ అవర్ కానిచ్చి, తరువాత డిస్కషన్‌లో పార్టిసిపేట్ చేయవలసందిగా కోరుతున్నాను .

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి అంతరాయం కొనసాగింపు)

మేడమ్ స్పీకర్: ఇంకా 20 నిమిషాలు ఉంది . క్వశ్చన్ అవర్ అయిపోతుంది. దాని తరువాత అలౌ చేస్తాను...

(అంతరాయం)

రోజూ పోడియం దగ్గరకు రావడం తప్ప మరో పని లేదా? మీరు సభా సాంప్రదాయాలను మరచిపోతున్నారు. మీరు ఇంటికి వెళ్లి రూల్స్ చదువుకోండి. మీరు అర్థం చేసుకోవడం లేదు. అర్థం చేసుకునే పరిస్థితిలో లేరు. ఐ యామ్ సారీ ఫర్ ఇట్. మీకు రోజు ఇది అలవాటు అయిపోయింది. మీరు కూర్చోండి. హోనవర్ డిస్కషన్‌కు అలౌ చేస్తాను. రిప్లయ్ కూడ గవర్నమెంట్ ఇస్తుంది . చాల మంది సభ్యులు ప్రశ్నలు అడుగుతారు. దయచేసి వారికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయం)

ఉ.9.10

మేడమ్ స్పీకర్: దయచేసి కూర్చోండి. మీరు సభా సాంప్రదాయాల్ని నేర్చుకోండి. మీ సీనియర్స్ దగ్గర నుండి నేర్చుకోండి. పోడియం దగ్గరకు రావడం ఒక్కటే కార్యక్రమం కాదు.

(అంతరాయం)

మీకు అవకాశం ఇవ్వలేదా? మీరు నిన్న చర్చలో పాల్గొన్నారు కదా.. నేను మీకు అవకాశం ఇస్తాను. మీకు ఇష్టం వచ్చింది మాట్లాడండి, మీరు ఏమి చెప్పదలచుకున్నారో చెప్పండి. పోడియం దగ్గరకు వచ్చే అలవాటు మానుకోండి. మీరు మీ సీట్లోకి వెళ్లండి. ...మీ సీట్ల దగ్గర నుండి చెప్పాలి.

(అంతరాయం)

మీరు ఏ విధంగా బిహేవ్ చేస్తున్నారో ప్రజలు చూస్తున్నారు.

(ఈ దశలో కాంగ్రెస్ సభ్యులు ,శాసనసభ్యుల మీద అక్రమ కేసులు పెట్టారని, గుమ్మడి నర్సయ్య మీద హత్యా కేసు బనాయించారని, దాని మీద జ్యుడీషియల్ ఎంక్వయిరీ వేయాలని డిమండ్ చేయసాగారు)

మేడమ్ స్పీకర్: దయచేసి వెళ్లి కూర్చోండి..

(వి వాంట్ జ్యుడీషయల్ ఎంక్వయిరీ, హైకోర్టు సిట్టింగ్ జడ్జిచేత ఎంక్వయిరీ చేయించాలంటూ కాంగ్రెస్ పార్టీకి చెందిన గౌరవ సభ్యులు డిమాండ్ చేయసాగారు)

డా.ఆర్ .రవీంద్రనాథ్‌రెడ్డి (అలంపూర్): అధ్యక్షా .. నేను చెప్పేది ఏమిటంటే....

(వి వాంట్ జస్టిస్ , వి వాంట్ జస్టిస్ అంటూ కాంగ్రెస్ సభ్యులు నినాదాలిచ్చారు)

Yes, we too want justice. ప్రజలకు కూడ జస్టిస్ కావాలి. వరదబాధితులకు జస్టిస్ కావాలి . 15 రోజులపాటు అసెంబ్లీ జరిగితే, ఇందులో రెండు రోజులు తప్ప మిగతా రోజుల్లో క్వశ్చన్‌అవర్ జరగలేదు బయట పెన్షనర్స్ ఆందోళన చేస్తున్నారు.. వారికి పెన్షన్స్ అందడం లేదు, అలాగే, ఇంజనీర్స్‌గా సెలక్టు అయినా వాళ్లకు అపాయింట్‌మెంట్ ఇంతవరకు ఇవ్వలేదంటూ ఆందోళన చేస్తున్నారు, ప్రొటెస్టు చేస్తున్నారు. అదే విధంగా ఈనాడు అగ్రికల్చరల్ ప్రొడ్యూస్‌ను రవాణా చేసుకోలేక, గిట్టుబాటు ధర లభించక ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా ఈనాడు బడ్జెట్ సమావేశాల సందర్భంగా వివిధ డిపార్టుమెంట్లను రెవ్యూ చేసుకోలేకపోతున్నాం ...

(కాంగెస్ సభ్యులు ఇటు వి వాంట్ జస్టిస్ అంటుంటే, అటు తెలుగుదేశం పార్టీకి చెందిన గౌరవ సభ్యులు వి వాంట్ క్వశ్చన్ అవర్ అంటూ, క్వశ్చన్స్‌కు సంబంధించిన పేపర్స్‌ను చూపిస్తూ డిమాండ్ చేయసాగారు)

అధక్షా, క్వశ్చన్ అవర్ జరగకపోతే, మంత్రులు హ్యాపీగా ఉంటారు. ప్రభుత్వ యంత్రాంగాన్ని పనిచేయనీయండి...

(ప్రభుత్వ హత్యలపై న్యాయ విచారణ జరగాలి , ముఖ్యమంత్రి హత్యలపై న్యాయ విచారణ జరగాలి, ముఖ్యమంత్రి హత్యా రాజకీయాలు నశించాలంటూ కాంగ్రెస్‌కు చెందిన సభ్యులు నినాదాలిచ్చారు)

మేడమ్ స్పీకర్: క్వశ్చన్ అవర్ కానివ్వండి. రోజా ఈ విధంగా పోడియం దగ్గరకు వచ్చే అలవాటు మానుకోండి...

(అంతరాయం)

శ్రీ టి.సీతారామ్: అధ్యక్షా, అజెండా ప్రకారం మనం శాసనసభను నిర్వర్తించుకోవలసిన కనీస బాధ్యత ఈ రోజు సభలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలకు ఉంది . ప్రధానంగా ప్రతిపక్షపార్టీకి ఉంది. ఎంతకాలం ఈ విధంగా ఇతర సభ్యుల కాలాన్ని హరించివేయాలనుకొంటున్నారు? బయట ప్రపంచం చూస్తున్నది. ఎవరేమి చేస్తున్నారో చాల స్పష్టంగా టి.వి.ల ద్వారా ప్రజలు చూస్తున్నారు. అట్లాగే ఈనాడు ప్రభుత్వం తను అజెండాను ఖచ్చితంగా నిర్వర్తించాలనుకొన్నప్పుడు అవసరమయితే కఠినమైన చర్యలు అయినా తీసుకొని, ప్రభుత్వ కార్యక్రమాల్ని గాని, శాసనసభ కార్యక్రమాల్ని కాని చేపట్టండి. అందుకుగాను మీరు తీసుకొనేటటువంటి నిర్ణయానికి ప్రతి ఒక్కరం కట్టుబడి ఉంటాం

ఉ.9.20

తప్పనిసరిగా ఇందులో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడూ మీ నిర్ణయానికి కట్టుబడి ఉంటామని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

( అంతరాయం)

డా. కె. లక్ష్మణ్ ః- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 50 శాతం పైగా నిరక్షరాస్యులుగా చెలామణి అవుతున్న మాట వాస్తవమేనా? ముఖ్యంగా మహబూబునగరులో కేవలం 30 శాతం మాత్రమే అక్షరాస్యులుగా కొనసాగుతున్నారు, మరియు పేద ప్రజలు ఆర్థికంగా, సామాజికంగా అసమానతలకు గురవుతున్నారు. వారినందరినీ '' చదువుకుందాం'' పథకం క్రింద బడికి పంపించాలనే దృక్పథంతో, ఆ కార్యక్రమంలో భాగస్వాములను చేయాలంటే, వృత్తి విద్యా కోర్సులు ప్రవేశపెట్టడానికి ప్రాథమిక స్థాయిలో ఇబ్బంది ఉందా తెలియజేయండి.

(అంతరాయం)

అదే విధంగా ఈ రోజు ప్రాధమిక విద్యా కోర్సులలో 5 నుంచి 14 సంవత్సరాల వారు విద్యకు దూరంగా ఉండే వారి సంఖ్య ఎంత? అలాగే బాల కార్మికులు దాదాపు 17 లక్షల మంది రాష్ట్రంలో చెలామణి అవుతున్న మాట వాస్తవమా? దీనిని నిర్మూలించడానికి ప్రభుత్వం వృత్తివిద్యా కోర్సులు పెట్టే విధంగా చర్యలు తీసుకుంటారా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ ః- మీకు క్వశ్చనవరు అక్కర లేదు. ఎందుకు పోడియం వద్దకు వస్తారు? ప్లీజ్ కూర్చోండి. మీరు కూర్చుంటే హౌసు ఆర్డరులోకి వస్తుంది. మీరు సహకరించడం లేదు.

(అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు బాల కార్మికుల గురించి అడిగేరు. అలాగే 5 నుంచి 14 సంవత్సరాల పిల్లల గురించి అడిగేరు. ఈ రెండూ ప్రధాన ప్రశ్నకు సంబంధించినవి కావు. గౌరవ సభ్యులు సెపరేట్‌గా క్వశ్చను వేస్తే సమాధానం చెబుతాను.

(అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- 9.30 గంటల వరకూ క్వశ్చనవరు ఉంటుంది. దీనికి సహకరించండి. రోజు పోడియం వద్దకు రావడమేనా, వేరే కార్యక్రమాలు లేవా? పోడియం వద్దకు రావడం స్పీకరును చెక్ చేయడం, అదొక్కటే పనిగా పెట్టుకున్నారు మీరు. I do not want to yield.

(అంతరాయం )

డా. కె. లక్ష్మణ్ :- అధ్యక్షా, బాల కార్మిక వ్యవస్థ రాష్ట్రంలో కొనసాగుతోంది, దీనిని నిర్మూలించడానికి వృత్తి విద్యా కోర్సులు ప్రవేశపెట్టడానికి ప్రభుత్వానికి ఉన్న ఇబ్బందులేమిటి? గౌరవ మంత్రి గారు చెబితే బాగుంటుంది. దాదాపు 17 లక్షల మంది బాల కార్మికులు కొనసాగుతున్నారు. పొట్టకూటి కోసమే వారు బలవంతంగా పని చేస్తున్నారు తప్ప మరేం కాదు. వృత్తివిద్యా కోర్సులు పెడితే ప్రభుత్వం వారనుకున్న అక్షరాస్యత సాధించడానికి అవకాశం ఉంటుంది. ఇందులో ప్రభుత్వానికి ఇబ్బంది ఏదైనా ఉందా చెప్పాలని కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ కె. శ్రీ హరి :- అధ్యక్షా, ప్రొఫెషనల్ కోర్సులను ప్రాథమిక స్థాయిలో ప్రవేశపెట్టే ఉద్దేశం ప్రభుత్వానికి లేదు. అయితే వొకేషనల్ కోర్సులను మాత్రం 1984-85 నుంచి 8వ తరగతిలో ప్రవేశపెట్టడం జరిగింది. 8,9,10 తరగతులకు సంబంధించి వొకేషనల్ కోర్సులను ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది.

(వి వాంట్ జస్టిస్ అంటూ పోడియం వద్ద నున్న సభ్యులు నినాదాలు చేశారు.)

( అంతరాయం)

ప్రధానంగా గార్మెంట్ మేకింగ్, హౌస్‌రీమేకింగ్, రేడియో మరియు ట్రాన్సిస్టర్, టివి మేకింగ్, ప్రింటింగ్, బుక్ బైండింగ్, హౌస్ వైరింగ్, ఫిషి కల్చర్ , ఫస్టు ఎయిడ్, కార్పెంట్రీ, కంప్యూటర్ టెక్నిక్, ప్లంబింగ్, సెక్రటేరియల్ ప్రాక్టిస్, రిఫ్రిజిరేటర్, ఏర్ కండిషనింగ్ వంటి 15 ట్రేడ్సును 345 పాఠశాలల్లో ప్రారంభించడం జరిగింది. జిల్లాకు 15 పాఠశాలల చొప్పున 8,9,10 తరగతులకు ఈ వొకేషనల్ కోర్సులను ఇంట్రడ్యూస్ చేయడం జరిగింది. వారడిగిన బాల కార్మిక వ్యవస్థను రద్దు చేసే ఆలోచన ప్రస్తుతం లేదు. కాని దానిని ప్రోత్సహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. బాల కార్మికులను పాఠశాలల్లోకి తీసుకోవాలని ఆలోచన చేస్తున్నాము. ఆ విధంగా ''చదువుకుందాం '' కార్యక్రమంలో బాల కార్మికులను గుర్తించడం జరిగింది.

( అంతరాయం)

మేడమ్ స్పీకర్ :- మీ స్థానాలలోకి వెళ్లి కూర్చోండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి (తాడిపత్రి):- అధ్యక్షా, పాయింటాఫ్ ఆర్డర్. ఈ హౌసు ఆర్డరులో ఉన్నపుడు మంత్రి గారు సమాధానం ఇవ్వాలి. First, bring the House into order. Then only you can transact the business. ఏ రకంగా హౌసుని నడుపుతున్నారు? హౌసు ఆర్డరులో లేనపుడు మంత్రి గారు చెప్పింది రికార్డుల్లోకి ఎలా పోతుంది? No, this is not correct. దయచేసి, హౌసును ఆర్డరులో పెట్టి, మీరు సమాధానం చెప్పిస్తే బాగుంటుంది.

మేడమ్ స్పీకర్ :- మీ సభ్యులు కూర్చోరు. పోడియం వద్దకు వస్తారు.

(అంతరాయం)

SRI J.C. DIWAKAR REDDY : Madam, how can we hear the Minister's answer if the House is like this. First, bring the House into order. హౌసు ఇట్లా ఉంటే మినిస్టర్సుతో సమాధానం చెప్పించడం ఏం పద్ధతి?

శ్రీ పై. రామకృష్ణుడు :- అధ్యక్షా, హౌసును ఆర్డరులో పెట్టమని దివాకరరెడ్డి గారు అడిగేరు. అసలు హౌసును డిజార్డరులో పెట్టింది ఎవరు? దివాకరరెడ్డి గారు తెలుసుకోవాలి. ఒక గంటకు పైగా హౌసును వారే డిజార్డరులో పెట్టారు. అధ్యక్షా, మీరు అప్పీల్ చేశారు, నేను చేశాను, సభ్యులు కూడ అప్పీల్ చేశారు. చేసినప్పటికీ వారు వినడం లేదు. ఇప్పుడు వారు హౌసును ఆర్డరులో పెట్టి, సమాధానం చెప్పించమనడం కరెక్టు కాదు. రోజూ ఏదో ఒక వంక మీద పోడియం వద్దకు రావడం, హౌసు జరగకుండా చేయడం మంచిది కాదు. వాళ్ల మెంబర్లు పోడియం వద్ద ఉండగానే దివాకరరెడ్డి గారు మైకులో మాట్లాడుతున్నారు. కనీసం వారి మెంబర్సును కూర్చోబెట్టి, వారు చెప్పదలచుకున్నది చెబితే బాగుంటుంది. హౌసును వారే డిజార్డరులొ పెట్టి, వారు పాయింటాఫ్ ఆర్డరు లేవదీయడం సరి కాదు. ఎంతమంది అప్పీల్ చేసినప్పటికీ వారు పట్టించుకోవడం లేదు. సమయం వృథా చేస్తున్నారు. ముఖ్యంగా, I, therefore, appeal to the Deputy Leader of the Congress Legislature Party to ask their Members to resume their seats and allow the business to be transacted as per the schedule.

(అంతరాయం)

డా. కె. లక్ష్మణ్ :- అధ్యక్షా, ఈరోజు 1వ తరగతి నుంచి 6వ తరగతి వరకూ 60 శాతం డ్రాప్ అవుట్స్ ఉన్నది వాస్తవమా కాదా? దానిని వృత్తి విద్యా కోర్సుల ద్వారా నిర్మూలించడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి :- అధ్యక్షా, మంత్రి గారు నా పేరు ప్రస్తావించారు, దయచేసి మైకు ఇవ్వండి.

మేడమ్ స్పీకర్ :-ప్లీజ్. ఎజెండాలో ఐటెమ్సు మీకు అక్కరలేదు. డిస్కషన్ ఎలవ్ చేస్తానంటే కూడా మీరు ఒప్పుకోవడం లేదు. క్వశ్చనవరు 9.30కి అయిపోతుంది. మీకు క్వశ్చనవరు అక్కరు లేదు. కూర్చోండి.

SRI J.C. DIWAKAR REDDY : Madam, I am on a Point of Order.

SRI G. BUTCHIAH CHOWDHARY (Rajahmandry): I am also on a Point of Order.

మేడమ్ స్పీకర్ ః– దయచేసి కూర్చోండి.  Now, it is 9-30 AM and the Question Hour is over.

Remaining questions are deemed to have been answered. (అనుబంధం – 1)

ఉ 9.30

( కాంగ్రెస్ సభ్యులు తమస్థానాలకు వెళ్లి కూర్చున్నారు )

(తెలుగుదేశం సభ్యులు తమ అభ్యంతరం తెలుపుతూ తమస్థానాలలో లేచి నిలబడ్డారు )

**శ్రీ ఎస్ . ఇంద్రసేనా రెడ్డి ః** మేడమ్ స్పీకర్, మేము మొదటినుండి చెబుతున్నాము . క్వశ్చన్ అవర్ సభ్యులకు సంబంధించిన హక్కు . వీటిని కాపాడాల్సిన బాధ్యత మీమీద వుంది . మా హక్కులను కాపాడాల్సిన వారు మీరు ఒక్కరే . హరించడానికి ప్రయత్నం చేసేవాళ్లు చాలామంది వున్నారు మేడమ్, మేము ఈ రోజు ప్రొద్దున కశ్చన్ అవర్ తీసుకోవాలని చెప్పాము . కానీ క్వశ్చన్ అవర్ జరగకుండా మా సభ్యులు అడ్డుపడుతున్నారు.. పోడియం వద్దకు వచ్చారు నా రిక్వెస్ట్ ఏమిటంటే, పోడియం దగ్గరకు వచ్చినా, సభలో ప్రొసిడింగ్స్ జరగకుండా చేసినా, ఇక ఎప్పుడూ మనం ఈ సభను సక్రమంగా నిర్వహించలేము . నా విన్నపం, అభిప్రాయం, ఏమిటంటే, మనం ఎథిక్స్ కమిటీ మీద ప్రమాణం చేశాము . ప్రొసీడింగ్స్ సక్రమంగా కండక్ట్ చేస్తామని అనుకొన్నాము . తమరు ఎ థిక్స్ కమిటీని మరల సమావేశపరచి ఈ రకంగా ప్రవర్తించే వారిమీద ఎటువంటి చర్యలు తీసుకోవాలనేది అందులో ఉందో లేదో పరిశీలించండి . హౌస్‌ను ప్రాపర్‌గా కండక్ట్ చేయడానికి , మా హక్కులను కాపాడడానికి తమరు నిర్ణయం తీసుకోవాలి . పదే పదే అబ్జక్షన్ చేస్తుంటే, వచ్చిన 16 రోజులలో ఎన్నిరోజులు అబ్‌స్ట్రక్షన్ చేశారో తెలుసు . మేము మాట్లాడుదామని లేస్తే మీకు అడ్డంగా మీరు కనిపించకుండా నిలబడతారు . ఇది మంచిది కాదు . నేను మరొకసారి రిక్వెస్ట్ చేస్తున్నాను ఈ హౌస్‌ను సజావుగా నడపడానికి నిర్ణయం తీసుకోండి . అవసరం అయితే ఎథిక్స్ కమిటీని పిలిచి, అవసరమైన మార్పులు చేయవలసి ఉంటే చేయండి కానీ మాహక్కులను హరించేవిధంగా . . . . ఎన్నో విషయాలు లేవనెత్తుదామని అనుకొన్నాము . ప్రశ్నలు పోతున్నాయి . కాల్ ఎటెన్షన్ పోతున్నది . 304 పోతున్నది జీరో అవర్ పోతున్నది . వీటిన్నింటికంటే ముఖ్యంగా మిగతా ఇస్యూలు ఏవయితే డిస్కస్ చేయాలని అనుకొన్నామో, వాటిని డిస్కస్ చేయనీయకుండా, ప్రతిసారి ఈ రకంగా కాలయాపన చేయడం హౌస్‌ను డిస్ట్రబ్ చేయడం, మీరు మా హక్కులను రక్షించకపోవడం, అదేవిధంగా క్వశ్చన్‌అవర్ రాకపోవడం దురదృష్టకరం . కావాలంటే ఇప్పుడయినా హౌస్ అభిప్రాయం తెలుసుకొని ఒక నిర్ణయానికి రావాలి . మరొకసారి నా విన్నపం ఏమిటంటే, ఇప్పుడయినా ఎథిక్స్ కమిటీని పిలిపించాలని కోరుతున్నాను .

**MADAM SPEAKER:** I will look into the matter. Please resume your seats. మీరు మాట్లాడుతారు, మళ్లీ వారు మాట్లాడుతారు, అసలు డిస్కషన్‌కు వెళ్లే పరిస్థితి వుండదు . దయచేసి కూర్చోండి .

## సంతాప ప్రతిపాదన :

### మాజీ శాసన సభ్యుని మృతి పట్ల

ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభా సభ్యులు శ్రీ మీర్జా షుకూర్ బేగ్‌గారి మృతిపట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ , శోకార్తులైన వారి కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.

శ్రీ మీర్జా షుకూర్ బేగ్‌గారు 1952 –57 సంవత్సరాలలో హసన్‌పర్తి నియోజక వర్గమునకు, 1957 . 62 సంవత్సరాలలో వరంగల్ నియోజక వర్గమునకు శాసనసభా సభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు . వీరు లాయరు మరియు రంగస్థల నటుడు .. వీరు 35 సార్లు హజ్ యాత్ర చేశారు . వీరు కవిగా కొన్ని హాస్యభరితమైన రచనలు చేశారు .

వీరు 2000 ల ఆగస్టు 22 వ తేదీన మరణించారు . వీరి వయస్సు 93 సంవత్సరములు .
వీరి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిముషముల పాటు మౌనం పాటిద్దాము .

( సభ రెండు నిముషముల పాటు మౌనం పాటించింది )

<u>ప్రభుత్వ బిల్లులు</u>

**2000, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ (మూడవ సవరణ) బిల్లు**

**SRI P.SRINIVAS REDDY{Deputising the Chief Minister}:** I beg to move :

" That leave be granted to introduce the Andhra Pradesh Pranchayat Raj (Third Amendment) Bill, 2000. "

**MAMDAM SPEAKER**: Motion moved. The question is :

" That leave be granted to introduce the Andhra Pradesh Pranchayat Raj (Third Amendment) Bill, 2000. "

(PAUSE )

The motion was adopted and the Bill was introduced.

**నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు (అనుబంధము – 2)**

**సభా కార్యక్రమము** (కొనసాగింపు)

**MADAM SPEAKER:** Now, Mr.Nagender will start the discussion. సభ్యులు చాలామంది మాట్లాడేవారు ఉన్నారు . కాబట్టి నాగేందర్‌గారు 15 నిముషాలలో మాట్లాడడం పూర్తిచేయాలని కోరుతున్నాను .

( INTERRUPTIONS FROM TREASURY BENCHES**)**

**MADAM SPEAKER:** I will give opportunity to you also.

**SRI P.ASHOK GAJAPATHI RAJU:** I want to make a submission to you. I would like to draw your attention to page 816 of Kaul and Shakdhar where it was stated that " as far as time is concerned it is divided between the party in power and opposition in proportionate to their strength in the House. The time taken by the Ministers is counted within the time allocated to the party in power. " తమరు కేటాయించిన సమయంలో వారిపార్టీ సభ్యులు ఎంతమంది మాట్లాడుతారో వారి విప్స్ తమరి చీఫ్ విప్‌కు అందచేయవలసి ఉంటుంది ఒక నిష్పత్తి ప్రకారం ఆయా పార్టీలకు సమయం కేటాయించడం అవుతుంది కొంతమంది ఎక్కువ మాట్లాడవచ్చు . కొంతమంది తక్కువ మాట్లాడుతారు టైం మాత్రం బ్యాలెన్స్ చేసుకుంటూ వస్తారు అధ్యక్షా .

ఉ.9.40

ఇది మన హౌజ్ అసెంబుల్ అయినప్పటినుంచి సక్రమంగా జరగడం లేదని తమరికి, తమ ద్వారా గౌరవ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. దయచేసి తమరు 'టైమ్ ఆఫ్ ది హౌజ్' ఎలా జరిగిందనే విషయాన్ని బయట పెట్టండి. బయట పెట్టేసి మెంబర్స్‌ను కంట్రోల్ చేస్తే తద్వారా అందరికీ అవకాశాలు వుంటాయి, ప్రజాస్వామ్యాన్ని వైబ్రెంట్ చేయడానికి అవకాశం వుంటుందని తమరి ద్వారా నేను గౌరవ సభకు, సభ్యులందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను.

**(అంతరాయం)**

**SRI D.SRINIVAS(Nizamabad):** Madam Speaker, point of clarification.

**మేడమ్ స్పీకర్ :** నేను మీ సభ్యునికే మాట్లాడడానికి అవకాశం ఇస్తున్నాను. నాగేందర్‌గారూ మాట్లాడండి.

**శ్రీ డి.శ్రీనివాస్ :** ఒక హాఫ్ మినిట్ అవకాశం ఇవ్వండి. I will give a suggestion. నేను ఒక మంచి మాట చెబుతాను..

(తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

**MADAM SPEAKER:** Please resume your seats.

**శ్రీ డి. నాగేందర్** (ఆసిఫ్‌నగర్) : మేడమ్, నాకు మైకు ఇవ్వండి.

**మేడమ్ స్పీకర్ :** మీకు మైకు ఇచ్చాను, మీరు లేచి నించోకపోతే ఎట్లా? మీకు 15 నిమిషాలు టైమ్.

**శ్రీ డి. నాగేందర్ :** మేడమ్ స్పీకర్, మా శీనన్న గారు చెప్పదలచుకున్నది ఏమిటంటే, అశోక్ గజపతి రాజుగారు 'కౌల్ అండ్ షక్దర్' గురించి రోజూ చెబుతున్నారు ..........

## లఘు చర్చ

## హైదరాబాదు నగరంలో ఆగస్టు 28వ తేదీన జరిగిన పోలీసు కాల్పులకు దారి తీసిన పరిస్థితుల గురించి

(కొనసాగింపు)

**మేడమ్ స్పీకర్ :** మీకు పావు గంట టైమ్ ఇచ్చాను. మీరు స్పీచ్ ఇస్తారో, మీకు నచ్చింది మాట్లాడతారో మీ ఇష్టం . That is your will.

శ్రీ **డి.నాగేందర్ :** అధ్యక్షా, మొన్న జరిగిన కాల్పుల సబ్జక్ట్‌కు వెళ్లే ముందు ఒక విషయం స్పష్టం చేస్తాను. ఈ జంట నగరాలలో కాని, రాష్ట్రంలో వచ్చిన ఫ్లడ్స్ విషయంలో కాని, ముఖ్యమంత్రిగారు చాలా సందర్భాలలో చెప్పడం జరిగింది. ప్రత్యేకంగా ఫ్లడ్స్ వచ్చిన రెండవ రోజు ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్ నేను చదివాను. పార్టీలకు అతీతంగా, ప్రతి పార్టీవారూ కూడా పనిచేయవలసిన బాధ్యత వుందని చెప్పారు. అధ్యక్షా, అదే సందర్భంంలో ముఖ్యమంత్రిగారు 'మెట్' డిపార్ట్‌మెంట్‌ను తప్పు పట్టడం జరిగింది. వారు సరియైన సమయంలో సమాచారం ఇవ్వలేదని చెప్పడం జరిగింది. మళ్లీ 'మెట్' డిపార్ట్‌మెంట్ వారు ముఖ్యమంత్రిగారి సమాధానానికి కౌంటర్ 'డెక్కన క్రానికల్,' సన్‌డే, 27 ఆగస్టు లో ఇవ్వడం జరిగింది.

(తెలుగు దేశం సభ్యుల నుంచి నవ్వులు )

అయ్యా, వేరే పేపర్‌లో కూడా వచ్చింది, అది కూడా చదువుతాను. " The Indian Meteorological Department on Saturday dismissed the charges levelled by the Chief Minister Sri Chandrababu Naidu as baseless and said that all weather bulletins including alert for heavy rains had been communicated to the State Government well on time. " ముఖ్యమంత్రిగారి స్టేట్‌మెంట్ బేస్‌లెస్ అని చెప్పారు. " We put out a heavy rainfall warning on 18th August which was valid for the next forty eight hours. We updated this the next day and said that there would be a heavy rainfall in Guntur, Nellore, Prakasam, Warangal, Khammam, East Godavari, West Godavari, Nalgonda Visakhapatnam etc. అని అందులో చెబుతూ ఇంకొకటి కూడా ప్రత్యేకంగా మెన్షన్ చేయడం జరిగింది. " Not only this but we put out a specific forecast for Hyderabad, in addition to the projection of heavy rainfall forecast in the State on the night of 23rd August... "

(శ్రీ ఎం .వి. కృష్ణారావు అధ్యక్ష స్థానంలో వున్నారు)

శ్రీ పి. అశోక్ గజపతిరాజు : నాగేందర్ గారూ ఏమి చదువుతున్నారు?

**శ్రీ డి.నాగేందర్ :** డెక్కన్ క్రానికల్, 27 ఆగస్ట్, పేజ్ నెం .5. Any more information do you want Mr.Ashok Gajapathi Raju Garu? అయితే ఈ ప్రభుత్వ యంత్రాంగం సరియైన సమయంలో రిలీఫ్ మెజర్స్ తీసుకోలేదు, ఈ ప్రభుత్వం రిలీఫ్ మెజర్స్ తీసుకోవడం విషయంలో పూర్తిగా విఫలం అయిందని వివిధ సందర్భాలలో ప్రతి ఒక్కరూ కూడా చెప్పడం జరిగింది. కాని దురదృష్ట వశాత్తు నిన్న కూడా ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ, రంగారెడ్డి జిల్లాలో, దేవేందర్ గౌడ్ గారి కాన్స్టిట్యుయెన్సీలో వున్న 'ఫాక్స్ చెరువు' గురించి చెప్పారు. ఇదే పేజిలో వారు చెప్పారు. ........

**(శ్రీ కె. విద్యాధర రావు నుంచి అంతరాయం)**

విద్యాధర రావు, నవ్వకు. నీకు హార్ట్ ఎటాక్ వుంది. ముఖ్యమంత్రిగారు చెప్పారు, మా వారు చాలా చురుగ్గా పాల్గొని ఈ వరదలను నివారించడానికి కృషి చేసారని. ఇండియన్ ఆర్మీ వారు సుమారు 200 మంది సైనికులు 1500 బాగ్స్ శాండ్ కాని, సిమెంట్ కాని ..................

**శ్రీ వై.రామకృష్ణుడు :** అధ్యక్షా, రాజశేఖర రెడ్డిగారు క్లారిఫై చేయాలి. గౌరవ సభ్యులు వరద గురించి మాట్లాడుతున్నారా లేకపోతే నిన్న స్టార్ట్ చేసిన సబ్జెక్ట్ వయొలెన్స్ మీద మాట్లాడుతున్నారా?

**శ్రీ డి.నాగేందర్ :** మీరు ఇక్కడ వుండేటపుడు చాలా బాగుండేవారు. అక్కడకు వెళ్లిన తరువాత మారిపోయారు. నేను మాట్లాడే ముందే చెప్పాను, లాఠీ ఛార్జ్, ఫైరింగ్ సబ్జక్ట్‌కు వెళ్లేముందు ఫ్లడ్స్ విషయం గురించి కూడా చెప్పవలసిన గురుతర బాధ్యత నా మీద వుంది. అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కూడా చెబుతున్నారు. మేము అడిగేది పెంచిన విద్యుత్ ఛార్జీల గురించి, మొన్న జరిగిన లాఠీ ఛార్జ్ గురించి. కాని ముఖ్యంమంత్రి గారు కేవలం ఫ్లడ్స్ గురించి చెబుతున్నారు. కాబట్టి చెప్పవలసిన బాధ్యత మామీద కూడా వుంది. ముఖ్యమంత్రిగారు ఏరియల్ సర్వే చేస్తున్నారు పాపం ...........

(తెలుగు దేశం సభ్యుల నుంచి అంతరాయం )

పాపమే నాయనా. ఎ.ఐ.సి.సి. ప్రతినిధి మోతీలాల్ వోరా గారు వచ్చారు, ఫ్లడ్స్ వచ్చిన ఏరియాలలో తిరగలేదని ముఖ్యమంత్రిగారు చెప్పారు. కాని మోతీలాల్ వోరా గారు ఎందుకు వచ్చారో వారికి తెలియదు. మోతీలాల్ వోరా గారు, ఇక్కడ ప్రతిపక్ష నాయకుడు వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఆమరణ నిరాహార దీక్షలో వుంటే, ఈ ప్రభుత్వం మొండి వైఖరితో వుంది, కాబట్టి దీనిని మీరు విత్‌డ్రా చేసుకుంటే బాగుంటుందనే ఆలోచనతో వారికి సలహా ఇవ్వడానికి వచ్చారు. అప్పుడు నేను కూడా అక్కడే వున్నాను. మీరు ఎలాగూ వచ్చారు కాబట్టి ............

**ఛైర్మన్ :** నాగేందర్ గారూ .......

**శ్రీ డి.నాగేందర్ :** నేను మాట్లాడక ముందే నాగేందర్ గారూ అంటే ఎట్లా? సార్, మీకు నాకంటే ఎక్కువ బాధ వుందా? నేను ఇప్పుడే యశోదా హాస్పిటల్‌లో 'స్కానింగ్' చేయించుకుని వచ్చాను. తల నొప్పి వస్తోంది. అయినా కూడా నేను ..........

(తెలుగు దేశం పార్టీ సభ్యుల నుంచి నవ్వులు)

ఈ బాడీ గాడ్ గిఫ్ట్ అయ్యా. ఇది ఐరన్ బాడీ. ఇది మీ పోలీసులకు వణికేది కాదు.

**ఛైర్మన్ :** నాగేందర్ గారూ, నేను ఒక్క విషయం అడుగుతాను. మోతీలాల్ వోరా గారు వచ్చారు మొన్న. ఆయన సైక్లోన్ వచ్చిందని అన్నారు. వరద వచ్చిందని అనుకుంటున్నారా, సైక్లోన్ వచ్చిందని అనుకుంటున్నారా?

**శ్రీ డి.నాగేందర్ :** సర్, వరదలు వచ్చాయనే కదా మేము చెప్పాము. ఆయన వచ్చిన విషయం గురించి నేను చెబుతాను, వినండి. ఎందుకంటే, ముఖ్యమంత్రిగారు ............

(తెలుగుదేశం పార్టీ సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం)

**CHAIRMAN**: No running commentary, please.

**శ్రీ డి.నాగేందర్ :** టి.డి.ఎల్.పి. లో ట్రైనింగ్ రోజూ ఇదే జరుగుతోంది. ఇక్కడ నుంచి ప్రతిపక్ష నాయకుడు లేస్తే, అక్కడ నుంచి అరవాలి. ఇంతకంటే చేసేది ఏమీ లేదు. ఈ 4 సంవత్సరాలూ అరచి అరచి మీ గొంతు పోతుంది. చివరకు ఒక సామెత వుంది, ఆ రకంగా అవుతుంది మీ పరిస్థితి.

(శ్రీ వై.రామకృష్ణుడు లేచి నిలుచున్నారు)

ఈయన ఫైనాన్స్ మినిస్టర్ కాగానే ఇలా మారిపోయారేమిటి సర్?

**శ్రీ వై.రామకృష్ణుడు :** నాగేందర్ గారు ఏమి మాట్లాడినా మాకు అభ్యంతరం లేదు. ఇంతకు ముందే ఇన్‌ఫాం చేసాను, 12 గంటలకు రిప్లయ్ ఇవ్వబోతున్నాము. గవర్నమెంట్ రిప్లయ్ ఇవ్వడానికి సిద్ధంగా వుంది. అందుచేత మాట్లాడే సభ్యులకు టైమ్ ఫిక్స్ చేయండి. ఆ టైమ్‌లో వారు ఏమి మాట్లాడినా మాకు అభ్యంతరం లేదు.
ఉ. 9.50

శ్రీ డి. నాగేందర్ :– నేను రిక్వెస్ట్ చేసేది ఏమంటే Let them not disturb. This is the habit of their members. Let them behave properly. మా పి.సి.సి.అధ్యక్షునితోనూ, మా మాజీ పి.సి.సి. అధ్యక్షులు శ్రీ హనుమంతరావు గారితోనూ కలిసి మోతీలాల్ వోరా గారు జంటనగరాలలోని వరద పరిస్థితిని కూడా సమీక్షించారు. నేను స్వయంగా వెళ్లి కృష్ణయాదవ్ గారి నియోజకవర్గమైన హిమాయత్ నగర్ లోనూ, ముషీరాబాద్ నియోజకవర్గంలోనూ ఆహార పొట్లాలను పంచాను. నాకు 103 డిగ్రీల జ్వరము ఉన్నప్పటికీ రిలీఫ్ మెజర్స్‌లో పాల్గొనడం జరిగింది. అధికార యంత్రాంగం రిలీఫ్ మెజర్స్ సరిగా అందించడం లేదని కంప్లయింట్ చేయడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి నేను వెళ్లగా, అక్కడ కలెక్టర్ వైర్‌లెస్ మెసేజస్ తీసుకొంటూ ఉన్నారు. శ్రీ బన్‌వర్‌లాల్ గారు కలెక్టరుగా ఉన్న సమయంలో ఆయన రేయింబవళ్లు హైదరాబాద్ సిటీలో తిరిగి పరిస్థితులను సమీక్షించి చర్యలు తీసుకొనేవారు. నేను ప్రస్తుతమున్న కలెక్టర్‌తో మీరూ సహాయక చర్యలకు రావాల్సినదిగా కోరాను. ఆయన పరిస్థితిని మానీటర్ చేయడం జరుగుతొందని చెప్పారు. ముఖ్యమంత్రిగారూ, మంత్రులు, అధికారులు అంతా పరిస్థితిని మానీటర్ చేస్తుంటే ఫీల్డ్ వర్క్ చేసేవారెవరని ప్రశ్నిస్తున్నాను. వీరేమిచేసినా చెల్లుతుందని అనుకొంటున్నారు. ప్రజలు పరిస్థితులను గమనిస్తున్నారని తెలియజేస్తున్నాను. మా పార్టీ తరఫున బాధ్యతగా, ఉడతాభక్తిగా మేమెంత చేయాలో అంతా చేశాము. ప్రజలు దయనీయమైన పరిస్థితుల్లో ఉన్నారు. ప్రజల యొక్క పరిస్థితులను తెలుగుదేశం ప్రభుత్వం

***ప్రజావేదికగా*** మార్చుకోవడం దురదృష్టకరమని తెలియజేస్తున్నాను. ప్రజల దయనీయమైన పరిస్థితిని వీరు రాజకీయ ప్రయోజనాలకు ***నిచ్చెనగా*** వేసుకొంటున్నారు. నా హెల్త్ సరిగా లేకపోయినప్పటికీ, నేను జంటనగరాలు తిరిగి అనేక చర్యలు చేపట్టాను. అలాగే నా ఆరోగ్యం కుదుట పడ్డాక రాష్ట్రం మొత్తం తిరిగి సహాయక చర్యలు చేపడతాను. మా కాంగ్రేస్ పార్టీ కార్పోరేటర్ శశి సహాయక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని పది మంది అమాయక ప్రజల ప్రాణాలు కాపాడారా ? లేదా ? మంత్రి దేవేందర్ గౌడ్ గారు చెప్పాలి. అలాగే కె.ఎం. ప్రతాప్, యువజన కాంగ్రేస్ నాయకుడు వోవర్ నైట్ పనిచేశాడా ? లేదా ? చెప్పండి. ఇటువంటి సమస్యలు ఉత్పన్నమైనప్పుడు గురుతరమైన బాధ్యతతో ప్రభుత్వం చూడాల్సిన అవసరం ఉంది. మేము ఇక్కడ చిన్న చిన్న వ్యాఖ్యలు చేస్తే మంత్రులు శ్రీ కడియం శ్రీహరిగారు, తమ్మినేని సీతారాం గారు లేచేసి ఇటు వస్తారు. మేము చిన్నప్పటి నుండీ ఇటువంటి పరిస్థితులను సభలో చూడలేదు. మా పెదనాన్న గారు డెప్యూటీ మేయర్‌గా, మేయర్‌గా, పనిచేశారు. మేము హైదరాబాద్‌లో పుట్టిపెరిగిన వాళ్లము.

(అంతరాయం )

సీతారాం గారు మీరు బిస్లరీ వాటర్ త్రాగుతారు. ప్రజల రోగాల గురించి, బాధల గురించి మీకేమీతెలియవు. ప్రతి విషయాన్ని రాజకీయం చేస్తున్నారని మాపై ఆరోపిస్తూ, మేము మాట్లాడిన మాటలకు వక్రభాష్యాలు చెపుతున్నారు. రాష్ట్రానికి అధిపతి అయిన గౌరవ ముఖ్యమంత్రిగారు, బాధ్యతాయుతమైన ముఖ్యమంత్రిగా ఉండి ***" నేను తలచుకొంటే మీరంతా బయటకు వెళ్లలేరని "*** శాసనసభ్యులతో చెప్పారు. It is shame on his part.

(అంతరాయం)

ఎన్. జనార్ధనరెడ్డిగారు మీరు కూర్చోండి. గౌరవ ముఖ్యమంత్రిగారు ఈ విధంగా సభ్యులను త్రెటెన్ చేసే విధంగా మాట్లాడితే ఎంతవరకు సమంజసం. నేను చెప్పిన మాటలో తప్పు ఉంటే మీరు రికార్డ్స్ పరిశీలించండి. ఏ పనిష్మెంట్ కైనా సిద్ధంగా ఉన్నాను. ముఖ్యమంత్రి గారు ఇక్కడ ఉన్న ప్రజాప్రతినిధులను బయటకు పోనివ్వనన్నారంటే వీరు ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్నారా ? లేక కూనీ చేస్తున్నారా ? చెప్పండి.

(అంతరాయం )

ఛైర్మన్ :– ఇంగ్లీ్

మేము మాట్లా డితే టైమ్ ఫిక్స్ చేస్తారు. వారు మాట్లాడితే టైమ్ ఫిక్స్ చేయరు. నా ఆరోగ్యం బాగా లేకపోయినప్పటికీ, only because of this subject ఇక్కడకి రావడం జరిగింది. మీరు మాట్లాడడానికి అలా చేయకపోతే if you don't allow me what is this? హిందూ పేపర్‌లో ఎడిటోరియల్‌ని చూడండి. It says, 'But this does not justify opening fire on the crowd in the manner in which the Andhra Pradesh Police did. The bloody climax to the Opposition-led 'Chalo Assembly' ......

(అంతరాయం)

పోలీసులు కొట్టిన దెబ్బలకు నా కళ్లు కూడా కనపించడం లేదు. ఏమి చేయాలి ? ఆ విధంగా దొబ్బలు కొట్టారు. 'It is something of a disgrace that the response of the Indian Police is often marked by inexcusable excess and unthinking haste.' హిందూ పేపర్‌లో ఇంకేమేమి చెప్పారంటే they can go through this Paper. ఎటువంటి ప్రొవొకేషన్ లేకపోయినా పోలీసు వారు లాఠీ ఛార్జ్, ఫైరింగ్ లు చేశారని వ్రాయడం జరిగింది. నేను పీస్‌ఫుల్ గా ప్రొసెషన్‌ని గాంధీ

భవన్ నుండి బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వరకు తెస్తుంటే అక్కడ ఉన్న హైదరాబాద్ సిటీ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ తివారి గారు లాఠీ ఛార్జీ చేస్తున్నారు. నేను అతని చెయ్యి పట్టుకొని బాధ్యతాయుతమైన అధికారిగా ఉండి మీరు లాఠీ ఛార్జీ చేయడం మంచిది కాదని చెప్పాను. ప్రజల నుండి ఎటువంటి ప్రొవొకేషన్ లేకపోయినా ఎందుకు లాఠీఛార్జీ చేస్తున్నారని అడిగాను. అక్కడకి డి.సి.పి. ఠాఖూర్ గారు వచ్చారు. ఆయన సర్దిచెపుతానని చెప్పి జాయింట్ కమీషనర్ గార్కి సర్ది చెప్పారు. కొంత సేపైనాక వాటర్ కెనాన్స్ ఉపయోగించి లాఠీఛార్జీ జరుపగా సరిత అనే అమ్మాయికి బుల్లెట్ దెబ్బలు తగలడం జరిగింది. ప్రజల నుండి ఎటువంటి ప్రొవొకేషన్ లేకపోయినా లాఠీ చార్జీ చేశారు. హోం శాఖ మంత్రి గార్కి కూడా అన్ని విషయాలు తెలుసు. ఆ రోజు శాసనసభకి వచ్చిన సభ్యులు ఎన్నెన్ని వీధులు తిరిగి ఈ సభకి వచ్చారో మీ అంతరాత్మలపై చేతులు వేసుకొని చెప్పండి . ఎన్నో బ్యారీకేడ్స్ కట్టారు. 5 లేయర్స్ పెట్టారు. ప్రజలు ఒక్క లేయర్ అయినా క్రాస్ చేశారా ? అసలు లాఠీచార్జీ చేయడానికి కారణమేమని ప్రశ్నిస్తున్నాను.

ఉ.10.00

Without any reason .......

(అంతరాయం)

హోం మంత్రిగారు అంటే నాకు చాలా గౌరవం. వారు నన్ను అల్లుడు, అల్లుడు అంటారు. ఇప్పుడు కాదు, నా చిన్నప్పటి నుంచి వారి కుటుంబంతో నాకు సంబంధం వుంది. హోం మంత్రి గారూ మీరే చెప్పండి? అక్కడ ఎన్ని బ్యారికేడ్స్ పెట్టించారు? ఓల్డ్ ఎం.ఎల్.ఏ . క్వార్టర్స్ నుంచి అసెంబ్లీకి రావడానికి ఎన్ని లేయర్స్ పెట్టించారో చెప్పండి. మీరు డైరెక్టుగా రాగలిగారా? టి.డి.పి. సభ్యులను చెప్పమనండి. బషీర్‌బాగ్ నుంచి మీరు డైరెక్టుగా రాగలిగారా? నేను ఫ్యాక్ట్స్ మాట్లాడుతున్నాను. అసెంబ్లీకి రావడానికి 5 లేయర్స్ మీరు ఏర్పాటు చేయడం జరిగింది. ఒకటి కాదు ఐదు ఏర్పాటు చేశారు. There is a procedure. ఎప్పుడయితే, అలాంటి ర్యాలీస్, మాబ్ వస్తుందని తెలుసో, అంటే ఈ 'ఛలో అసెంబ్లీ' ప్రోగ్రాం పెట్టామని తెలుసో, అప్పటినుంచే ముఖ్యమంత్రిగారు ఒక వంద సార్లయినా , ఇదంతా మేము ప్రొవోక్ చేస్తున్నామనీ, ఇందులో యాంటీ సోషల్ ఎలిమెంట్స్ వస్తారనీ, లేకపోతే తీవ్రవాదులు వస్తారనీ చెప్పడం జరిగింది. అలా వారు చెప్పీ చెప్పీ, దానిని ఎస్టాబ్లిష్ చేసి , పరోక్షంగా ముఖ్యమంత్రిగారు పోలీసులకు ఒక ఇండికేషన్ ఇచ్చారు. అదేమంటే వచ్చిన వాళ్లను వచ్చినట్లుగా బాదమని చెప్పారు.

(శ్రీమతి కె. పుష్పలీల నుంచి అంతరాయం)

అమ్మా, నిన్న మొన్న మంత్రి అయ్యావు. నీవు ముఖ్యమంత్రి గారిని తిట్టిన సమాచారం కటింగ్స్ నా వద్ద వున్నాయి. మాకు నీవు ఒక సోదరి, అక్క, చెల్లెలు లాంటి దానివి కనుక ఊరుకుంటున్నాము. నా వద్ద ఆ పేపర్ కటింగ్స్ వున్నాయి. పెట్టమంటే పెడతాను. దయచేసి వినండి. నేను చెప్పేదేమంటే, వ్యక్తిగతంగా నేను ఎవరి గురించి క్రిటిసైజ్ చేయడానికి ఇక్కడికి రాలేదు.

(అంతరాయం)

జంటనగరాల నుంచి గానీ, ఇతర జిల్లాల నుంచి గానీ ప్రజలు 'ఛలో అసెంబ్లీ ' కి వచ్చారు. ఇందులో బలైన వారి కుటుంబాల గురించి మానవతా దృక్పథంతో ఆలోచించవలసిన బాధ్యత ప్రతి శాసన సభ్యునికీ వుంది. మనం పెట్టుకున్న ప్రొసీజరు ప్రకారం జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీసును నేను అడిగాను. డి.సి.పి ఠాకూరుగారిని నేను అడిగాను. మేము ఎక్కడయినా బ్యారికేడ్స్‌ను క్రాస్ అయ్యామా? లేదు కదా, మరి ఎందుకు కొడుతున్నారని అడిగాను. నేను వాటర్ క్యానన్స్‌తో నీరు కొడుతున్న

చోటుకు పోవడం జరిగింది. అక్క నన్ను కూడా కొట్టారు. అక్కడే మా కార్యకర్త రాజు కూడా వున్నాడు. అతనికి రబ్బర్ బుల్లెట్ తగిలింది. అంతేకాదు ఆ నీటిలో మొత్తం కెమికెల్స్ వున్నాయి. మేము ఈ దేశంలో వుండే హక్కు కలిగి లేమా? ఈ రాష్ట్రంలో వుండ కూడదా? Are they not citizens of this country? It is very unfortunate. దురదృష్టకరమైన సంఘటన మొన్న జరిగింది. ముఖ్యమంత్రిగారు రౌడీ షీటర్‌ను చంపడం జరిగింది అంటున్నారు.

(అంతరాయం)

అయ్యా దయాకర రెడ్డిగారూ రౌడీ షీటర్ గురించి మాట్లాడుతున్నారా? నేను చెప్పేదేమంటే, రౌడీ షీటరును చంపాము అంటున్నారు. నేను నిన్న హాస్పటల్‌లో చికిత్స పొందుతున్న వారి వద్దకు వెళ్లడం జరిగింది. అందులో మీరు ఒక్కరిని రౌడీ షీటరుగా గుర్తించండి. నాకు మీరు ఏ పనిష్మెంట్ యిస్తే దానిని నేను తప్పకుండా భరిస్తాను. నేను చెప్పేదేమంటే ఈ లాంటి సంఘటనలు , సందర్భాలు వచ్చినపుడు, ప్రభుత్వం చాలా సానుకూలంగా, ఓపికగా, ప్రజల ఆవేదనను అర్థం చేసుకునే విధంగా వుండాలి. ప్రజలు తమ ఆవేదనను ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలన్న ఉద్దేశ్యంతో , 'ఛలో అసెంబ్లీ ' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నారు. అలాంటప్పుడు ప్రభుత్వం, చాలా టాక్ట్‌ఫుల్‌గా, ఈ ఇష్యూను ట్యాకిల్ చేయవలసి వుంది. అలా కాకుండా, పోలీసు కమీషనరు చేసిన లాఠీ చార్జీని సమర్థిస్తున్నారంటే, ఇది మీకే వర్తించే ప్రమాదం వుందనీ, మీరు త్రవ్వుకున్న గోతిలో మీరే పడే ప్రమాదం వుందనీ తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

సార్, వాళ్లను కూర్చోమనండి. నాది ఒక చిన్న రిక్వెస్టండీ, నేను పోలీసులతో దెబ్బలు తిన్నంత సేపైనా నాకు మాట్లాడటానికి టైము యివ్వాలండీ. మీకు కూడా మా మీద సింపతీ లేదా? వాళ్లకంటే లేదనుకోండి. వాళ్లు పక్షపాత ధోరణి వహిస్తున్నారు.

ఛైర్మన్‌:– మీరు 15 నిమిషాలు మాట్లాడారు.

శ్రీ డి. నాగేందర్‌:–అందులో అశోక గజపతి గారు 5 నిమిషాలు, గౌడు గారు 5 నిమిషాలు మాట్లాడటం జరిగింది. మొన్న జరిగిన సంఘటన గురించి నేను చెపుతున్నాను. మీరు ఏదైతే చెపుతున్నారో అది ఎలా వుందంటే, చెప్పిందే చెప్పరా... అని అదేదో వుంది చూడండి. అదే పాడిందే పాటరా పాచి పళ్లదాసుడాలా , బ్యారికేడ్స్ ఒక్కటి కూడా మేము క్రాస్ చేయలేదు. వారు మాత్రం మేము అలజడి సృష్టించామంటున్నారు. నేను హోం మంత్రిగారిని అడుగుతున్నాను, ఎందుకంటే ముఖ్యమంత్రిగారు హౌస్‌లో లేరు ,కాబట్టి వీరిని అడుగుతున్నాను. మేము ఒక్క చోట కూడా బ్యారికేడ్‌ను క్రాస్ చేయలేదు. బాధ్యత గల శాసన సభ్యునిగా చెప్పే బాధ్యత మాకుంది . ఏమి నిర్ణయం తీసుకుంటారో అది మీ ఇష్టం . ఏదో ఈరోజు మేము అధికారంలో వున్నాము కాబట్టి మా ఇష్టం వచ్చినట్లు, పోలీసు అధికారులు చేసే ప్రతిదానినీ సమర్థిస్తామంటేనూ, అలా సమర్థించుకుంటూ పోతేనూ మీకే ఇబ్బందులు కలుగుతాయి. ఈనాడు, పదే పదే, హోం మంత్రిగారు, ముఖ్యమంత్రి గారు ఒక మాట చెపుతున్నారు. 'ఆయుధాలు వదలండి, జన జీవన స్రవంతిలో కలవండి ' అని చెపుతున్నారు. మరి ఆయుధాలు మీరే పట్టుకుంటారా? అంటే మీరు ఏ జీవన స్రవంతిలో కలవాలో చెప్పండి. మీరు ఆయుధాలు పట్టుకుని, వారిని వదలమని చెపుతున్నారా? మీరు చెప్పేది ఒకటి, చేసేదొకటిగా వుంది. ఇది , ఈ రెండు నాల్కల ధోరణి మీకు ప్రమాదకరమని తెలియజేస్తున్నాను. నేను హోం మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ జరిగిన సంఘటనల వల్ల ముఖ్యమంత్రిగారిని రాజీనామా చేయమనో, హోం మంత్రిగారిని రాజీనామా చేయమనో అడగను. ఎందుకంటే వారి మొండి వైఖరి ఈ రాష్ట్ర ప్రజలకు, అందరికీ తెలుసు. ఎవరికి తెలియదని? నేను చాలా క్యాటగారికల్‌గా చెపుతున్నాను. మిత్రుడు అసదుద్దీన్ ఒవైసీ చాలా విషయాలు

చెప్పారు. ఆయనకు మాట్లాడేందుకు అవకాశం వుంది. మాకు గొంతు పడిపోయింది. మాకు అవకాశం లేదు. జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీసుపై జ్యుడీషియల్ ఎంక్వయిరీ పెట్టి, సిటింగ్ జడ్జి ద్వారా..★★*

(అంతరాయం)

SRI P. ASHOK GAJAPATHI RAJU: Point of Order. He is casting aspersions on a person who hails from judiciary.

CHAIRMAN: I have expunged.

SRI P. ASHOK GAJAPATHI RAJU: The Chair has not only to expunge but ......

(INTERRUPTIONS)

శ్రీ డి. నాగేందర్ః– ప్రతి దానికి వారు ఇలాగే అబ్జెక్ట్ చేస్తున్నారు. నాకు జాయింట్ కమీషనర్ ఆఫ్ పోలీసుతో కొంచెం వాగ్వివాదం జరిగింది. నేను ఒక విషయం చెపుతున్నాను. వారితో వాగ్వివాదం జరిగిన తరువాత కూడా మళ్లీ ఆయన ప్రజలను కొట్టడానికి పోయారు. నాతోబాటు మా యువజన కాంగ్రెసు అధ్యక్షుడు సుధాకర రెడ్డి కూడా వున్నాడు. అతనికి రబ్బర్ బుల్లెట్ తగిలింది. వినోద్ రెడ్డి, అఖిల భారత కాంగ్రెసు పార్టీ, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు, అతనిని గొడ్డును కొట్టినట్లు కొట్టారు. బాలరాజు యువజన కాంగ్రెసు నాయకుడు.

ఉ.10.10

నా నియోజకవర్గంలో సరిత అనే అమ్మాయిని, గన్ని అనే అబ్బాయిని చితకబాదారు. దొరికన వారిని దొరికినట్లుగా కొట్టడం జరిగింది. ఎం.ఎల్.ఎ. హాస్టల్‌కు పోలీస్ వాళ్లు వచ్చేముందు స్పీకర్‌గారి పర్మిషన్ తీసుకొన్నారా అని డి .సి.పి . అనురాధను అడిగాను. నేను ఎం.ఎల్.ఎ. హాస్టల్‌లో ఒక ఫ్రెండ్ రూమ్‌లో రెస్టు తీసుకొంటున్నాను. ఆశ్చర్యకరమైన విషయం ఏమంటే క్రింద ఎటాక్ జరుగుతుంటే నేను పరిగెత్తుకుంటూ వచ్చి ఇది ఏమి పద్దతి అని డిసిపి గారిని మరియు ఎ.సి.పి. నరసింహరావుగారిని ప్రశ్నించి వారిని బయటకు తీసుకువచ్చిన తరువాత నా రెండు వెహికల్సు డ్యామేజ్ చేశారు. పోర్టికో క్రింద ఉన్న లీడర్ ఆఫ్ ది అపోజిషన్ వెహికల్ అని తెలిసిన తరువాత కూడా దానిని డ్యామేజ్ చేశారు. మేము తప్పులు చేశాము, మమ్మల్ని కొట్టారు అనుకుందాం కాని వెహికల్సు ఏమిచేశాయి ? ఎం.ఎల్.ఎ. హాస్టల్‌లోనే రక్షణ లేకపోతే ఇంకా ఎక్కడ ఉంది మాకు రక్షణ? ఒకవేళ మీరు పంపిస్తే చెప్పండి మాకు ఏమీ అభ్యంతరం లేదు. మీరు చెప్పే విషయాలు చెప్పారు, మేము చేసేది చేస్తామని నిన్న హోం మంత్రిగారు చెప్పారు. ఏమి చేసినా మాకు బాధలేదు. ఈ కక్ష సాధింపు చర్యలు మంచి పద్దతి కాదు, అవలంబించవద్దని నేను చెబుతున్నాను. ఎవరి పార్టీ ఇంటరెస్టు వాళ్లకే ఉంటుంది. రాష్ట్రంలో ప్రజలంతా విద్యుత్ ఛార్జీల విషయంలో బాధ పడుతున్నారు. మేము అడిగిన డిమాండ్సు అన్నీ మీరు రిజక్టు చేశారు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ ఎక్కడ క్రెడిట్ తీసుకుంటుందోనని.

మొన్న వచ్చిన వరదలవల్ల ప్రజలు భారీ ఎత్తున నష్టపోయారు, కనుక మానవతా దృక్పదంతో ఇప్పుడైనా విద్యుత్ చార్జీలు తగ్గించమని చెబుతున్నాము. అందులో ఏమి తప్పుందని అడుగుతున్నాము. ప్రభుత్వం ఫాల్సు ప్రెస్టేజికి పోతే మీకే ప్రమాదం అని చెబుతున్నాను. చనిపోయిన వారికి 5 లక్షల రూపాయలు, గాయపడి వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న

* Expunged as ordered by the Chair

వారికి 50 వేల రూపాయలు ఇప్పించండి. శ్రీ గుమ్మడి నరసయ్యగారు, తోటి శాసన సభ్యులు, రివాల్వర్ గుంజకుండానే 307 కేసు పెట్టారు ఇది సమంజసమా చెప్పండి. ఈ రోజు అధికారం వుందని చెప్పి ప్రతి శాసన సభ్యుడిని ఈ విధంగా చేస్తున్నారు. ఇంకా ఎంత కాలం మీరు అధికారంలో ఉంటారు? అధికారం దుర్వినియోగం చేయడం మంచి పద్ధతి కాదు, సాటి శాసనసభ్యుడి మీద ఇలాంటి కేసులు పెట్టడం దురదృష్టకరం అని చెబుతున్నాను. సురవరం సుధాకరరెడ్డి, ఎక్స్-ఎం.పి. వారి మీద పెట్టిన కేసులు విత్‌డ్రా చేసుకోండి. ఒక సర్దార్‌జీ ఫైర్ చేస్తుంటే అతని గన్‌ను 3 సార్లు పట్టుకొన్నాను, కాని అతను ఫైర్ చేస్తూపోయాడు. ఇదా పద్ధతి? చెప్పండి. నన్ను దెబ్బలు కొడితే బాధ కలుగలేదు . కాని ఇంటికి పోయిన తరువాత పోలీసులు రాక్షసులా అని మా పాప అడిగితే నేను ఏమి చెప్పాలో అర్థంకాక నాకు బాధ కల్గినా ఊరుకొన్నాను. నా స్నేహితుడు అసదుద్దీన్ కరకట్టుగా చెప్పారు. నేను పోలీసు వాళ్లు ఇంత మూర్ఖత్వంగా ప్రవర్తిస్తారని అనుకోను, తెలుగుసేన వాళ్లే ఇంత మూర్ఖత్వానికి పాల్పడ్డారని మేము ఆలోచిస్తున్నాము.

జంటనగరాలలో రిలీఫ్ మెజర్స్ సరిగా జరగడం లేదు. మాదగ్గర నాంపల్లిలో లక్ష్మీదాస్‌బాడా అనే ఏరియా పూర్తిగా పడిపోయింది. అప్పుడు నాంపల్లిలో ఉన్న మసీదులో అందరూ తలదాచుకొన్నారు. హిందూ, ముస్లిమ్ మరియు ఏ కమ్యూనిటీ అనేది చూడకుండా ఆ మసీదులో ఉన్న ముల్లా ఆశ్రయం కల్పించినందుకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. మరుసటి రోజు వాళ్లందరిని నాంపల్లి సరాయికి తీసుకొని వెళ్లాము. నాంపల్లి సరాయిలో ఉన్న ఇన్‌చార్జ్ ఆఫీసర్ చెల్లప్పగారిని షెల్టర్ ఇవ్వమని చెబితే నిర్దాక్షణ్యంగా బయటకు తోసివేశారు. రిలీఫ్ మెజర్స్ క్రింద రైస్ డిస్ట్రిబ్యూట్ చేసుకొంటామని అంటే బయట దుకాణం ఎత్తివేయండని నోడల్ ఆఫీసర్ చెప్పారు. ప్రజల ప్రాణాలు పోతున్నాయి, ప్రభుత్వం వారు రక్షణ ఇవ్వకపోతే ఎట్లా అంటే ప్రజల ప్రాణాలు పోయినా, ఎవరి ప్రాణాలుపోయినా తనకు సంబంధంలేదన్నారు. ఇలాంటి సమస్యలు ఉత్పన్నమైనప్పుడు ప్రొటోకాల్ పాటించవద్దని ముఖ్యమంత్రిగారు చెప్పారు. నాంపల్లి సరాయిలో ఇర్రెస్పాన్సుబుల్ ఇన్‌చార్జ్ ఆఫీసరు మీద యాక్షన్ తీసుకోమని చెబుతున్నాను. ఫాల్సుప్రెస్టేజ్‌కి పోకుండా సిటింగ్ హైకోర్టు జడ్జీ చేత ఎంక్వైరీ చేయించండి , కాంపెన్‌సేషన్ ఇవ్వండని ఈ సందర్భంగా డిమాండు చేస్తున్నాను.

SRI P. ASHOKGAJAPATHI RAJU: Mr. Chairman, Sir, through you I wanted to bring to the notice of this august House that according to Article 211 of Constitution of India Restriction on discussion in the legislature of a state No discussion shall take place in the Legislature of a state with respect to the conduct of any Judge of the Supreme Court or of a High Court in the discharge of his duties. Similarily, the Article 212 - Courts not to inquire into the proceedings of the Legislature: (i) the validity of any proceedings in the legislature of a state shall not be called inquestion on the ground of any alleged irregularity or procedure (ii) no officer or member of the legislature of a state in whom the powers are vested by or under this Constitution for regulating procedure or the conduct of business, or for maintaining order in the Legislature shall be suject to the jurisdiction of any court in respect of the exercise by him of those powers. The Constitution of India is extremely clear about all these things. Casting aspersions on the judiciary in this august House is totally incorrect and uncalled for. We are the people who have to honour and respect the Constitution of India. This is my point of appeal to this august House. Let us be within our limitations and discharge our duties accordingly.

ఉ.10.20

శ్రీ డి. నాగేందర్: సర్, చిన్న క్లారిఫికేషన్.

ఛైర్మన్: ప్లీజ్, కూర్చోండి.

శ్రీ దాడి వీరభద్రరావు (పిఠాపురం): అధ్యక్షా, ఈ శాసనసభలో జాతీయజెండాక్రింద జాతిపిత మహాత్మాగాంధీ ఫోటోలో ఈ రెండు రోజులనుండి తేజస్సు కనపడుతోంది. ఎప్పుడూ మహాత్మాగాంధీని తలవనివారు ఇటీవల పదేపదే తనగురించే తలచుకుంటుండేసరికి సంతోషపడిపోతున్నారు. నా ఎడమ ప్రక్క ఉన్న సభ్యులు అందరూ నా గురించే మాట్లాడుతున్నారు, నా అడుగుజాడల్లోనే అడుగులు వేసుకుంటూ నడుస్తున్నామని చెబుతున్నందుకు సంతోషంగా ఉందన్నట్లుగా ఆ ఫోటోలో తేజస్సు కనపడుతోంది. అధ్యక్షా, నిజానికి ''గాంధీగారి అడుగుజాడల్లో నడవటం'' అంటే భవిష్యత్తులో భావి భారతపౌరులందరూ చరిత్రకు నిర్వచనం తెలుసుకోవటంలో కన్ఫ్యూజ్ అవుతారేమో! గాంధీగారి ఆశయాలు, ఆదర్శాలు ఏమిటో అన్నదాంట్లోకి వెళ్లకుండా మాట్లాడుతున్నాను. ''గాంధీగారి అడుగుజాడల్లో మేము నడుస్తాము'' అంటున్న పెద్దల తాలూకూ అడుగుజాడలు చూస్తున్నవారు గాంధీగారి అడుగుజాడలు కూడా అపార్థంచేసుకునే పరిస్థితి వస్తుంది. అధ్యక్షా గంధీగారు ''సహాయ నిరాకరణోద్యమం'' చేపట్టారు. సభాపతిని శాసనసభను కూడా నడపనీయకుండా, సహాయం చేయకుండా చేయడమే సహాయ నిరాకరణోద్యమమా? గాంధీగారు చూపిన అడుగుజాడల్లో నడుస్తూ ఈరకంగా అలవాటుచేసుకున్నారా? '' ''చెడు వినకు, చెడు కనకు, చెడు మాట్లాడకు'' అంటే ఇక్కడ శాసనసభలో మేము చెప్పిందే వినాలి, చూడాలి, మేమే మాట్లాడాలి, అందుకే శాసనసభను ఏర్పాటుచేయటం జరిగింది, అట్లాకాకపోతే ఈ శాసనసభలో వినము, కనము, మాట్లాడము అంటూ చెవులూ, కళ్లూ, నోరు మూసుకునే పద్ధతిలో ఉంటే నిజంగా నా అడుగుజాడల్లో వీరు నడుస్తున్నారా అనే అనుమానం ఆయనకే కలిగే పరిస్థితి వచ్చింది. వయొలెన్స్ ఉండకూడదని, ''ఆమరణ నిరాహారదీక్ష'' పేరుతో ప్రశాంత వాతావరణంలోనే సమస్యలకు కూడా పరిష్కారం సాధించుకోవాలని ప్రజలకు సూచించారు మహాత్మాగాంధీ. కాని వయొలెన్స్‌తో కూడిన ''ఈ నిరాహారదీక్ష'' ఆయన అడుగుజాడల్లోకి ఎంతవరకు వస్తుందన్నది ఆలోచనచేయాలి. ఎక్కడ గొడవపెడదాము, ఎక్కడ సమస్యలను రేకెత్తుదాము, మేమే మాట్లాడాలి, మీరు మాట్లాడటానికి వీలులేదు, బడ్జెట్ జరగటానికి వీలులేదు, మేము చెప్పిందే వినాలి, మీరు చెప్పింది వినటానికి వీలులేదు.......... (అంతరాయం)

శ్రీ ఎ స్. విజయరామారాజు(నాగూరు): అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్.

ఛైర్మన్: మీరు కూర్చోండి.

శ్రీ దాడి వీరభద్రరావు: పూర్తయిన తరువాత క్లారిఫికేషన్స్ అడగవచ్చు. అసెంబ్లీని నడవనీయకుండా చూడాలి, ఏదైనా గొడవపెట్టాలి అనే పద్ధతిలో ప్రవర్తిస్తున్నారు. శాసనసభ చరిత్రలోనే ఎన్నడూ జరగనివిధంగా 15 రోజులు క్వశ్చన్ అవర్‌లేకుండా సభ జరగడం ఈసారి చూస్తున్నాము. ఆనాడు మహాత్మాగాంధీగారు ''క్విట్ ఇండియా'' అనే ఉద్యమం చేపడితే, ఏదో ఒక వంకపెట్టి అసెంబ్లీలో గొడవ తీసుకువచ్చి ''క్విట్ అసెంబ్లీ'' అనే ఉద్యమం ఈరోజు కాంగ్రెస్‌వారు చేస్తున్నారు. స్వాతంత్రోద్యమంలో ''జలియన్‌వాలాబాగ్ సంఘటన'' ఎంత పాప్యులారిటీ సంపాదించిందో అంత పాప్యులారిటీని సంపాదించటం కోసం నిన్న బాబూ జగ్‌జీవన్‌రామ్ విగ్రహంవద్ద జరిగిన సంఘటనను ఆ సంఘటనతో సమానంగా చిత్రీకరించిన మిత్రులను చూసి ఆయన ఎంత ఆనందిస్తారో అర్థమవుతుంది. ''ఛలో అసెంబ్లీ'', 'అసెంబ్లీ ముట్టడి''వంటి కార్యక్రమాలను చేపడుతున్న వీరందరినీ చూసి

మహాత్మాగాంధీ తండ్రిని మించిన తనయులని, గురువును మించిన శిష్యులని, గాంధీని మించిన గాంధేయులని, మహనీయుని మించిన మహనీయులని పొంగిపోతారా? భారతదేశ స్వాతంత్రోద్యమం కోసం మహాత్మాగాంధీ పోరాడారు, రాష్ట్రావతరణ కోసం పొట్టి శ్రీరాములు పాటుపడ్డారు. ఈనాడు ఈ అసెంబ్లీలో జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే రాష్ట్రావతరణ కోసం నిరాహారదీక్ష చేస్తూ ప్రాణాలు త్యాగంచేసిన పొట్టి శ్రీరాములుని మహాత్మాగాంధీ సజీవంగా లేచివచ్చి అభినందించాల్సిన సమయం ఆసన్నమైందనిపిస్తోంది. నిజాం పాలనలో మ్రగ్గుతున్న హైదరాబాద్ విముక్తికోసం పాటుపడ్డ సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు కూడా మహాత్మాగాంధీ ఒక దండవేసి కృతజ్ఞతలు తెలపవలసిన సమయం ఆసన్నమైందనిపిస్తోంది. ఈ సమయంలో మహాత్మాగాంధీగారు బ్రతికి ఉంటే లేక జీవం మరలావచ్చి ఆయన బ్రతికివస్తే తాను ఎన్నో త్యాగాలకు ఓర్చి తెచ్చిన స్వాతంత్ర్య భారతంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఎట్లా ఉందో ఒక్కసారి పరికిస్తే ఇటువంటి ప్రజాస్వామ్యం కోసమా తాను అన్ని త్యాగాలకు సిద్ధపడి స్వాతంత్ర్యం సంపాదించిందని ఆయన ఆశ్చర్యపోయే పరిస్థితులు ఉన్నాయి. స్వాతంత్ర్యం దేని కోసం?

శ్రీ డి. నాగేందర్: అధ్యక్షా, .....................

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు: భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు కృషిచేశారు. స్వాతంత్ర్యం దేని కోసం? ఆనాడు మనల్ని మనం పరిపాలించుకోలేని పరిస్థితులనుండి బయటపడటానికి, మన పరిపాలనను మనమే చేసుకోవాలని, మనం మనకొరకు పార్లమెంట్‌ను, అసెంబ్లీలను ఏర్పాటుచేసుకోవాలని, మనమే శాసనాలను తయారుచేసుకోవాలని ఆనాడు పోరాటం చేయటం జరిగింది. స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగబద్ధంగా మనం పార్లమెంట్‌ను, అసెంబ్లీలను ఏర్పాటుచేసుకోవటం జరిగింది. కాని ఈనాటి పరిస్థితులను చూస్తే పార్లమెంట్‌ను, ముఖ్యంగా అసెంబ్లీని మనం ఏవైతే రాజ్యాంగబద్ధమైన కార్యకలాపాలు నిర్వహించుకోవాలని ఏర్పాటుచేసుకున్నామో ఆ కార్యకలాపాలు ఎంతవరకు చేయగలుగుతున్నామో ఒక్కసారి గమనించాలి. ఈ శాసనసభలో ఎటువంటి విషయాలనైనా చర్చించవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎటువంటి సంఘటనగురించి మనం మాట్లాడుతున్నామో ఒక్కసారి ఆలోచించాలి. ఇటువంటి పరిస్థితులు ఉత్పన్నమైతే శాసనసభ తాలూకా ఐడెంటిటీ కోల్పోయే ప్రమాదం ఉంది. వారు ఏదో ఒక వంకపెట్టి శాసనసభను స్తంభింపచేసే పరిస్థితులు వస్తున్నాయి. శాసనసభను మనం స్తంభిపచేసే పరిస్థితిలో కాకుండా శాసనసభలో నిర్వహించవలసిన కార్యక్రమాలనుగాని, మాట్లాడవలసిన విషయాలగురించిగాని గుర్తించి ఆవిధంగాచేయాలి. ఆవేవి గుర్తించకుండా కేవలం శాసనసభ బయటకు వెళ్లి ఉద్యమాలు చేద్దాము అనటం సరికాదు. శాసనసభను విడిచిపెట్టి బయట రాజకీయం చేద్దామనే పరిస్థితి చూస్తుంటే మనం ఎక్కడికి పోతున్నామో అర్థమవుతుంది. ప్రపంచంలో పార్లమెంటరీ వ్యవస్థ అతి పవిత్రమైనది. భారత రాజ్యాంగ వ్యవస్థలో ప్రతి స్థానం ఒక విలువైన స్థానమే. ఈ శాసనసభలో కూర్చున్నామంటే అది మనందరి అదృష్టమే.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి (కమలాపురం): అధ్యక్షా, Point of Order under rule 283. ఈ షార్ట్ డిస్కషన్ పోలీస్ ఫైరింగ్ మీద అనుకుంటాను, శాసనసభ్యులు సభా సాంప్రదాయాల మీద ఎక్కువగా మాట్లాడుతున్నారు. మీరు కంట్రోల్ చేయవలసిన అవసరం ఉంది.

SRI P. ASHOKGAJAPATHI RAJU: Mr. Chairman, Sir, the Hon'ble Member has quoted the Rule 283 i.e. the Speaker after having called the attention of the House to the conduct of a member who persists in irrelevance or in tedious repetition either of his own arguments or of the arguements

used by other members in debate, may direct him to discontinue his speech. Sir, the rule is very very clear. You have been observing the member's speech, where is the repetition.

ఉ.10.30

Sir, he has misused the right of the Point of Order.

SRI D. NAGENDER: Sir, Point of Order.

CHAIRMAN: Mr.Nagender, plese resume your seat. Do not worry about it. He has not said anything specific against you. No clarification.Please resume your seat.

శ్రీ దాడి వీరభద్రరావు:- అధ్యక్షా, ఈరోజు రాష్ట్రంలో పరిస్థితి ఏవిధంగా ఉందో, ఏమి జరుగుతున్నదో అందరికీ తెలుస్తోంది. నేను రెలెవెంట్‌గానే మాట్లాడుతున్నాను. అసెంబ్లీలో కూర్చోకుండా, బాయ్‌కాట్ చేయాలనే పద్ధతిలో వారున్నారు. రాజధానిలో..

(కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ డి .నాగేందర్:- అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్, మాకు ఒక న్యాయం, వారికి ఒక న్యాయమా? మాకు అవకాశం ఇవ్వండి.

CHAIRMAN: Nagender, please resume your seat.

శ్రీ దాడి వీరభద్రరావు:- అధ్యక్షా, సత్యాగ్రహం చేయడమన్నది ఒక సుప్రీం స్యాక్రిఫైస్. మీరే కాదు, మేము సత్యాగ్రహాలు చేయడం జరిగింది. ఆనాడు ఎన్.టి.రామారావుగారు తెలుగు తల్లి విగ్రహం వద్ద సత్యాగ్రహం నిర్వహించినపుడు రాష్ట్ర ప్రజానీకమంతా అక్కడికి రావడం జరిగింది. ఆ సత్యాగ్రహాన్ని బలపరచడం కోసం, ఇతరత్రా డిమాండ్లను నెరవేర్చుకోవడం కోసం మేము అశాంతిని ప్రేరేపించడం జరగలేదు. అదేవిధంగా ఈ శాసనసభలో జరిగిన విషయాల గురించి చెప్పాలంటే, ఆనాడు మేమంతా కూడా బయట ఫూట్‌పాత్ మీద నిరాహార దీక్షలు చేయడం జరిగింది. తర్వాత ప్రభుత్వం వారు మమ్ములను అక్కడి నుంచి తొలగించడం జరిగింది. మేము ఏనాడు కూడా శాసనసభలో, ఎం .ఎల్ .ఏ .క్వార్టర్స్‌లో నిరాహార దీక్షలు నిర్వహించడం జరగలేదు. ఈనాడు మొట్టమొదటి సారిగా కాంగ్రెస్ పార్టీ వాళ్లు శాసనసభలో, ఎం .ఎల్.ఏ క్వార్టర్స్‌లో నిరాహార దీక్షలు నిర్వహించారు.

90 రోజుల నుంచి ఉద్యమాలు చేస్తున్నామని చెబుతున్నారు. ఉద్యమాలు చేయడమన్నది మంచిదే . ఒక మంచి పని కోసం ఉద్యమాలు చేసే సమయంలో ఆ ఉద్యమం ఏవిధంగా బయటకు పోతున్నదో, ఏరకంగా చేతులు దాటి పోతున్నదో ఆలోచించి, ఆవిధంగా చేజారి పోకుండా చూడవలసిన బాధ్యత నాయకుల మీద వుందని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. 90 రోజుల నుంచి జనజీవనం స్తంభింపచేసి, జిల్లాల్లో కలెక్టర్ ఆఫీసుల ముందు ధర్నాలు చేస్తూ, అధికారులు పనులు చేసుకోవడానికి అవకాశం లేకుండా చేస్తూ, అనేక రకాలుగా అహింసను ప్రోత్సహించే కార్యక్రమాలు చేయడం జరిగింది. ఉద్యమం నాయకుల

నుంచి చేజారిపోవడం, అధికార యంత్రాంగాన్ని సరిగా పనిచేయనీయక పోవడం, హింస చోటు చేసుకోవడం వంటివి జరిగాయి, ఇదేనా గాంధేయ మార్గం? అని ప్రశ్నిస్తున్నాను.

విద్యుత్ ఛార్జీలు తప్పని పరిస్థితుల్లో పెంచడం జరిగిందని గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయాన్ని మీదృష్టికి తీసుకవస్తున్నాను. స్లాబ్స్ విషయంలో కూడా ప్రస్తుతం వున్న నాలుగు స్లాబ్‌లను ఆరు స్లాబ్‌లు చేయడానికి ప్రయత్నించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అంతేగాకుండా సభ్యుల కోరిక మేరకు ఈ విషయంపై ఒక హౌస్ కమిటీని వేయడానికి ముఖ్యమంత్రిగారు అంగీకరించారు. హౌస్ కమిటి ఆయా ప్రాంతాలను విజిట్ చేసి సూచనలు, సిఫారసులు చేస్తూ ఒక టైమ్‌బౌండ్‌లో నివేదికను సమర్పించిన తర్వాత, వాటిని రెగ్యులేటరీ కమిషన్‌కు తెలియజేయడం జరుగుతుందని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చిన విషయాన్ని ఈసందర్భంగా జ్ఞాపకం చేస్తున్నాను. ఎంతసేపూ రోల్ బ్యాక్ కావాలని, విత్‌డ్రా కావాలని ఒకేఒక మాటను కాంగ్రెస్ వాళ్లు చెప్పడం చాలా విచిత్రంగా వుంది. అంతేగాకుండా, విద్యుత్ ఛార్జీలు చెల్లించనక్కర్లేదని, రాజ్యాంగాన్ని, చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించనవసరం లేదనే పద్ధతిలో వీరు ప్రజలకు చెబుతున్నారు. ''ఎకనామిక్ టైమ్స్'' లో ఈ విషయంపై ఎడిటోరియల్‌లో ఈవిధంగా వ్రాయడం జరిగింది.

'The ongoing agitation against power tariff hike in Andhra Pradesh has taken a dangerous step. The State's main opposition parties, the Congress and the Left Parties have asked people not to pay their electricity bills as a mark of protest against the tariff hike. This is an extraordinarily ill advised step.' అని చాలా స్పష్టంగా చెప్పారు. It has further commented that 'All that the Congress can do is try to come to power in 2004. It can, if it is wish enough then provide free power to farmers or anybody else that it wants. It can even refund all the power bills paid by the consumers if it so desires. But, it cannot call on the people to break the law of the day.' ఈరోజు కాంగ్రెస్ వాళ్లు లా అండ్ ఆర్డర్‌ను బ్రేక్ చేయడం గాని, చట్టాన్ని, న్యాయాన్ని వ్యతిరేకిస్తూ పిలుపునివ్వడం చాలా విచిత్రమైన విషయం . ''హిందూ'' లో కూడా ఈవిషయాన్ని ఖండిస్తూ ఎడిటోరియల్ వ్రాయడం జరిగింది. 'The Congress which runs the State Governments must realise that it cannot stretch this agitation too far when an independent State Electricity Regulatory Commission has been set up and its tariff committee has fixed tariff rates after the public sitting. It is wrong to persist with those silent protests.' ఇవన్నీ వారికి తెలియని విషయాలు కావు, వారికి అన్నీ తెలుసు. కాని ఈరోజు రాష్ట్రంలో వున్న మంచి పరిపాలనను చూసి, చంద్రబాబు నాయుడు గారికి రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతున్న ఇమేజ్‌ను చూసి ఈర్ష్య, అసూయ, ద్వేషాలతో రగిలి పోతున్నారు. సముద్రంలో కొట్టుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ ఒక చిన్న కొమ్మలాంటి ఈ విద్యుత్ ఛార్జీలను పట్టుకుని, తెలుగుదేశం ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేయాలనే దురుద్దేశ్యంతో ఉద్యమాలు చేస్తూ, రాష్ట్రంలో అన్‌రెస్ట్‌ను క్రియేట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. జాతీయ పార్టీగా వున్న కాంగ్రెస్ పార్టీ ఈరోజు ప్రాంతీయ పార్టీ స్థాయికి చాలా చోట్ల వచ్చిందనే విషయాన్ని మీదృష్టికి తీసుకొస్తున్నాను. కొన్నాళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి ఎం .ఐ.ఎం . పార్టీకన్నా తక్కువ నెంబర్ వచ్చే పరిస్థితి వుంది. ఈరోజు చంద్రబాబునాయుడు గారి గురించి, తెలుగు దేశం ప్రభుత్వ పాలసీల గురించి అమెరికా అధ్యక్షులు బిల్‌క్లింటన్, వాజ్‌పాయి, అన్నాహజారే, న్యూయార్క్ టైమ్స్, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఫైనాన్షియల్ అడ్వయిజర్ జైరాంరమేష్ తదితరులు పొగుడుతుంటే, కాంగ్రెస్ వాళ్లు మాత్రం రాష్ట్రంలో అన్‌రెస్ట్ క్రియేట్ చేస్తూ, శాంతియుత వాతావరణం లేకుండా చేస్తున్నారు.

ఆనాడు జరిగిన వంగవీటి రంగా హత్య సందర్భంగా కాంగ్రెస్‌వాళ్లు రాష్ట్రమంతటా అరాచకాన్ని సృష్టించిన విషయాన్ని మరొకసారి రాష్ట్ర ప్రజల దృష్టికి తీసుకొస్తున్నాను. రాజీవ్‌గాంధీ హత్య జరిగినపుడు కూడా రాష్ట్రంలో అన్‌రెస్ట్‌ను క్రియేట్ చేసి కొన్ని వేల కోట్ల విలువ చేసే ప్రభుత్వ ఆస్తులు, ప్రైవేటు ఆస్తులను ధ్వంసం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. అంతేగాకుండా, కాంగ్రెస్ వాళ్లు తమ పాలనలో ముఖ్యమంత్రులను మార్చడానికి అలవాటుపడిన వాళ్లు కాబట్టి చెన్నారెడ్డిగారిని ముఖ్యమంత్రి పదవి నుంచి దించడానికి అరాచకాన్ని సృష్టించి సుమారు 400 మందిని ఊచకోత కోసిన విషయాన్ని మీదృష్టికి

తీసుకవస్తున్నాను. ఇటీవల పి.సి.సి. ప్రెసిడెంట్‌గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. మనమంతా కలిసి వుందాం, ఎం .ఎల్.ఏ .లంతా కలిసిరండి, ఈ ముఖ్యమంత్రిని దించేద్దామని అన్నారు. ఆయన ఆవిధంగా అన్నారు కాబట్టి వీరంతా ఆశ పడుతున్నట్లుంది. మన ప్రెసిడెంట్‌గారు చెబుతున్నారు కాబట్టి ఈ సీటు ఖాళీ అవుతుందని అనుకుంటున్నారు. మీరు అనుకున్న విషయం కాంగ్రెస్ పార్టీలో సాధ్యమవుతుందేమో గాని అది మాపార్టీలో సాధ్యం కాదు. ఇక్కడ వున్నది తెలుగుదేశం ప్రభుత్వం, మా నాయకుడు ఒక్కరే, వేరే ఇతర నాయకులెవ్వరూ లేరు. మీరు అనుకున్న విషయం కలలో కూడా ఊహించే పరిస్థితి లేదని మనవి చేస్తున్నాను. అధికార దాహంతో, ఉద్యమాల పేరుతో ప్రజలను భయభ్రాంతులను చేయడం చాలా అన్యాయం . మీరు ఈవిధంగా చేసే ఉద్యమాలను ప్రజలు తప్పుపట్టే పరిస్థితి వచ్చింది. ఈ ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలను చేస్తున్నప్పటికీ, మీరు ఈవిధంగా ఆందోళనకు దిగి, చాలా నిర్ధాక్షిణ్యంగా ''ఛలో అసెంబ్లీ'' కి పిలుపు నివ్వడం జరిగింది. ఈరోజు కాంగ్రెస్ పార్టీ కేడర్‌గాని, ఫాలోయర్స్ గాని పెరిగే పరిస్థితి లేదు. ఏదో ఒక గోడ చాటున ఉండాలనే ఉద్దేశ్యంతో కమ్యూనిస్ట్ పార్టీ మీద ఆధారపడి వున్నారు. మొన్న ''ఛలో అసెంబ్లీ'' కార్యక్రమానికి కమ్యూనిస్ట్ పార్టీ వాళ్లు 15వేల మందిని తీసుకొస్తే, కాంగ్రెస్ వాళ్లు 3వేల మందిని తీసుకొచ్చారు, ఇది సిగ్గు చేటైన విషయమని తెలియజేస్తున్నాను.

ఉ.10.40

ప్రయారిటీస్ మార్చుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఛలో అసెంబ్లీ పిలుపు, అసెంబ్లీ ముట్టడి అన్నారు. ఇవన్నీ దేనికని ప్రశ్నిస్తున్నాను. బషీర్‌భాగ్ వరకు వచ్చారు. అక్కడ మీటింగు పెడతామని అన్నారు. తరువాత బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మీటింగ్ పెడతామని పర్మిషన్ తీసుకున్నారు. మూడు గ్రూపులుగా రావడం జరిగింది. అక్కడ స్టేజి కూడా ఏర్పాటు చేయలేదు. ఒక్క మైకు ఏర్పాటు చేయలేదు. అసెంబ్లీ మీద దండయాత్ర చేయాలనే ఉద్దేశ్యముతో, అక్కడి వరకు వచ్చి ఒక్కసారిగా డైవర్ట్ అయి, అసెంబ్లీ వైపు వచ్చారు. నిషేధాజ్ఞలు ఉల్లంఘించి ఇవన్నీ ఏ ఉద్దేశ్యముతో చేస్తామన్నారు? కాంగ్రెసు వారు సరైన సమాధానం చెప్పాలి. అసెంబ్లీ జరుగుతున్నప్పుడు, రెండు వందల మంది శాసనసభ్యులు, మంత్రి వర్గం ఇక్కడ ఉన్న పరిస్థితులలో ఏమి చేయాలని ఈ ముట్టడి అని అడుగుతున్నాను. రాష్ట్ర ప్రజల చేత రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన శాసనసభ్యులు ఉన్నారు. అంతవరకు వచ్చిన వారు ఆగిపోకుండా, అసెంబ్లీకి వెళతామని, ఏదో చేస్తాము, ఏమి చేస్తామో చెప్పమని అన్నారు. ఇది చాలా దురదృష్టకరమైన విషయం . ఆ విధంగా వారు నిషేధాజ్ఞలు ఉల్లంఘించడం జరిగింది. అటువంటి పరిస్థితులలో, అసెంబ్లీని రక్షించాలని, బాధ్యతతో, గౌరవ శాసనసభ్యులు ఇక్కడ ఉన్నారనే అభిప్రాయంతో పోలీసు వారు ప్రొటెక్షన్ ఇవ్వడం జరిగింది. అక్కడ వారు ఏ విధమైన నిషేధాజ్ఞలు ఒబే చేయలేదు. ఆ విధంగా వారు ఉల్లంఘించడం జరిగింది.

(అంతరాయం)

అసెంబ్లీ ఛలో అన్నప్పుడు కనీసం కొంతమంది ప్రతినిధులు అయినా ఇక్కడకు వచ్చి స్పీకర్‌గారి దగ్గర కాని, ముఖ్యమంత్రిగారి దగ్గర కాని, ఓరల్‌గా కాని, వ్రాతపూర్వకంగా కాని అనుమతి తీసుకున్నారా అని ప్రశ్నిస్తున్నాను. అటువంటి అనుమతి ఏమి తీసుకోలేదని మా దృష్టికి రావడం జరిగింది. కనీసం కొంతమంది రిప్రజెంటేటివ్స్ స్పీకర్‌గారికి కాని, ముఖ్యమంత్రిగారికి కాని తెలియపరిచి ఒక మెమో ఇవ్వడానికి ప్రయత్నం చేశారా? వారి ప్రణాళికలో అటువంటిది లేదని చాలా స్పష్టంగా కనపడుతుంది. నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన పరిస్థితులను టి.వి.లో చూశాము, పేపర్‌లో చూశాము. కానిస్టేబుల్స్‌ను కొట్టే పరిస్థితి ఏర్పడింది. లీగల్‌గా ప్రొటెక్ట్ చేసే పోలీసు వ్యవస్థకే రక్షణ లేని పరిస్థితి ఏర్పడింది. కార్యకర్తలు జెండాలు, రాళ్లు పట్టుకొని పోలీసులను కొట్టే పరిస్థితి ఉంది. పోలీసు వారు గుర్రాల చాటున, జీపుల చాటున దాక్కోవటం ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో హర్షించదగిందా? వారు ఎవరితో చేతులు కలిపి ఈ ఉద్యమాన్ని నడిపారు? వారు తీవ్ర వాదులతో చేతులు కలిపి ఇలా చేయటం చాలా దురదృష్టకరం . రాజీవ్‌గాంధీని, ఇందిరా గాంధీని పొట్టన పెట్టుకున్న వారితో చేతులు కలిపి, అరాచకాన్ని సృష్టించాలని ప్రయత్నించటం చాలా దురదృష్టకరమైన విషయం . ఈ విధంగా వ్యవస్థను నడవకుండా చేయాలని చూస్తున్నారు. తొమ్మండుగురు లెఫ్ట్ పార్టీల వారు అఫీషియల్‌గా కలిస్తే మాకు అభ్యంతరం లేదు. వారు సెపరేట్‌గా వచ్చి అనుమతి తీసుకుంటున్నారు. అందరూ మీటింగ్ పెట్టేది

బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్దనే, ఛలో అసెంబ్లీ హైదరాబాదులోనే, కాని విడివిడిగా అనుమతిని కోరారు. కలిసి ఉద్యమాలు చేస్తున్నారు. కలిసి యుద్ధ వాతావరణాన్ని సృష్టిస్తున్నారు. కురుక్షేత్ర రణ రంగంగా చేయడం జరిగింది. కాని అఫీషియల్‌గా ఒకే ధరఖాస్తు పెట్టిన సంఘటనలు లేవు. ఈ సీక్రెసీ గురించి కూడ చెప్పవలసిన అవసరం ఉంది. అంతేకాకుండా హింసను ప్రేరేపిస్తున్నారు. అదే వారి లక్ష్యమా? అని అడుగుతున్నాను. మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశంలో దివాకర్ రెడ్డిగారు మాట్లాడుతూ రాజయ్యగారు కోమాలోకి వెళ్లారని, వారి పరిస్థితి ఘోరంగా ఉందని , రాజశేఖర్ రెడ్డిగారు కూడా కోమాలోకి వెళ్లడం జరిగిందని చెప్పడం జరిగింది. వారు ఈ విధంగా సభను మిస్‌లీడ్ చేయడం జరిగింది. అంతేకాకుండా ప్రజలలోకి వెళ్లి రాజయ్యగారు చనిపోయారని క్వోట్ చేశారు. ఆ విధంగా ప్రజలలో అరాచకాన్ని సృష్టించి, యుద్ధ వాతావరణాన్ని సృష్టించే ప్రేరకులుగా మారుతున్న విషయం మీ దృష్టికి తెస్తున్నాను. వారి ప్రాణాల గురించి, కోమాలోకి వెళ్లారనే ఉద్దేశ్య ముతో ఉన్నారే కాని, వరదలలో ఎంతో మంది కొట్టుకు పోతుంటే కూడా వారి ప్రాణాల గురించి పట్టించుకోలేదు. ఈ ఉద్యమంలో ప్రాణాలు పోతాయని తెలిసి కూడా, వారి ప్రాణాల గురించి పట్టించుకోలేదు. శాసనసభ్యుల ప్రాణాలే ముఖ్యమా? సాధారణ ప్రజల ప్రాణాలు ముఖ్యం కాదా?అని కాంగ్రెసు సభ్యులను అడుగుతున్నాను. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకున్న వ్యవస్థలో రక్షణ కల్పించవలసిన మీరే వారిని రెచ్చగొట్టి , ఆర్మ్డ్ రిజర్వ్‌డ్ పోలీసు వారి రైఫిల్‌ను లాక్కున్నారు. బెటాలియన్ కమాండెంట్ కె. హరీష్ గుప్తా పర్స్ లాక్కుని, ఆయన కారును ధ్వంసం చేశారు, పోలీసు వాహనాలను తగులపెట్టారు. చివరికి పెట్రోల్ బంక్‌ని తగుల పెట్టటానికి ప్రయత్నం చేస్తే, అనివార్యమైన పరిస్థితులలో ఫైర్ ఓపెన్ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. వారు ఆ విధంగా చేయకపోతే, మనందరికీ రక్షణ లేటువంటి పరిస్థితి ఏర్పడి ఉండేది. ఈ రోజు ఇక్కడ మనం కూర్చునే పరిస్థితి ఉండేది కాదు. 58 మంది పోలీసులకు గాయాలయ్యాయి. అలాగే 54 మంది ప్రజలకు గాయాలు తగలడం జరిగింది. ఇది చాలా విచారించవలసిన విషయం . అంతే కాకుండా, వారు నిరాహార దీక్ష చేస్తున్నప్పుడు, మేము ఎట్టి పరిస్థితులలోను ఆపేది లేదని అన్నవారు, మా ప్రాణాలు పోయినా ఆపమని అన్నవారు, ఈ రక్త దాహం తీరిన తరువాత నిరాహార దీక్షను విరమించారు. దీనిని ఒక సినిమా క్లైయిమాక్సులాగా పెట్టుకొని, కొన్ని ప్రాణాలు పోగొట్టాలనే, ప్రీ ప్లాన్‌గా చేయడం జరిగింది. ఈ సంఘటనను ప్రజలు ఎన్నటికీ మరచిపోరని తెలియచేస్తున్నాను. తొమ్మిది పోలీసు వాహనాలను, 50 ఆర్‌టిసి బస్సులను, ఒక వైర్‌లెస్ సెట్‌ను ధ్వంసం చేయడం జరిగింది. అలాగే ఓల్డ్ ఎమ్ఎల్ఏ క్వార్టర్సు ఎదురుగా ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను లూటీ చేయ డానికి కూడా ప్రయత్నం చేశారు.
ఉ.10.50.

నిన్న జరిగిన బంధులో కుడా 227 బస్సులను తగలపెట్టారు . 24 ప్రైవేటు వాహనాలను ధ్వంసం చేశారు . ప్రజాజీవనాన్ని స్థంభింపచేసేస్థితిలో ఇది ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎంతవరకు సబబుగా వుందని నేను ప్రశ్నిస్తున్నాను . ఎపిసిసి అధ్యక్షురాలు ఏవిధమైన చర్య తీసుకున్నారని అడుగుచున్నాను . దీనికి సమాధానం ఇచ్చే పరిస్థితిలో లేరు . ఎపిసిసి అధ్యక్షురాలు సమాధానం చెప్పాల్సిన అవసరం వుంది .

(ఇంటరప్షన్స్)

డా. పి . శంకరరావు :- అధ్యక్షా, మాకు మైకు ఇవ్వండి? .....

శ్రీ నోముల నర్సయ్య :- పాయింటు ఆఫ్ క్లారిఫికేషన్ ....

ఛైర్మన్ :- కూర్చోండి సార్ – నొ క్లారిఫికేషన్ .......

డా. పి . శంకరరావు :- క్లారిఫికేషన్ లేదా అధ్యక్షా .........

శ్రీ ఎస్ . విజయరామరాజు :- స్టేట్ బ్యాంకును లూటి చేసి పోతారు అంటె ఏమిటి అధ్యక్షా ఇది? అర్థం వుందా ఆయన మాట్లాడడానికి? 350 మంది పోలీసులు ఏమి చేస్తున్నారు .

శ్రీ డి . నాగేందర్ :- పాయింటు ఆఫ్ క్లారిఫికేషన్ ......

ఛైర్మన్ :- ఆయన కంక్లూడు చేసిన తరువాత ఇస్తాను ....

శ్రీ డి . వీరభద్ర రావు :- అధ్యక్షా, ఈ రాష్ట్రంలో జరిగిన అరాచకం గురించి , ఇక్కడ జరిగిన ఉద్యమం గురించి, వారి తాలూకు జాతీయ స్థాయిలో ఉన్నవారు ఏవిధంగా రియాక్టు అయ్యారు, వారు ఏ విధంగా దీని మీద స్పంధించారు అనేది తెలుసుకోవాల్సిన అవసరం వుంది . ఇటువంటి పరిస్థితుల్లో మాకు తెలిసినటువంటి ఒక ప్రెస్‌నోటు రిలీజ్ చేశారు . సోనియాగాంధిగారి పేరుతో అది రిలీజ్ అయింది .

I am deeply grieved to learn about the brutal killing of innocent people including Congress workers in police firing on activists exerising their democratic right to protest against the steep and sudden rise in power tariff in Andhra Pradesh. I extend my heartfelt condolences to the bereaved families.

There have also been uncounted number of injured in the police firing. It is essential that they be given all required medical assistance. The rapid recovery and rehabilitation of the injured is our deep concern.

The large number of deaths and even large number of injuries shows how deplorable and uncalled for has been the police firing. It reflects the panic that has gripped the state administration and the Chief Minister's inabiity to convincingly explain his actions.

We are proud of the determined and relentless struggle launched by the Andhra Pradesh Congress Committee which mobilised the party from the highest echelons of the State leadership to the grassroot workers. I extend my appreciation to all of them--

అనేటటువంటి ప్రెస్ నోటు ఇవ్వడం జరిగింది . జాతీయ స్థాయిలో ఉన్నవారు – మీకు అది ఫర్‌గానే వుంటుంది – కాదు అనడం లేదు . అది కూడా వినలేని పరిస్థితుల్లో వున్నారు . మీరు ఏమి చేసినా సమర్థించే నాయకులున్నారు . అది చదివాము . ఇక్కడ వున్న విషయం ఏమిటంటె, ఏ ఎక్స్‌ట్రిమిస్టు్స, ఏ రాడికల్సు అయితే, ఏ టెరరిస్టు్స అయితే, వారి ద్వారా పార్టీయొక్క, ఇందిరాగాంధి, రాజీవ్‌గాంధి లాంటి వారి ప్రాణాలు పోగొట్టుకున్నా రో అటువంటి టెర్రరిస్టులతో, ఎక్సుట్రిమిస్టు్స తో రాష్ట్రంలో అరాచకం సృష్టించినా, మీ పార్టీ అధ్యక్షులు వంత పాడి, షహబాస్ – అది బ్రహ్మాండంగా చేశారు అనడం, ఇది చాలా సిగ్గు చేటు అని తెలియచేస్తున్నాను . అంతేకాదు, –– నిన్న గాంధి – గాంధి – గాంధి అని మాట్లాడారు . ఆ మహాత్మాగాంధిగారు ఈనాడు బ్రతికి వుంటె, ఆనాడు విదేశాలను పారద్రోలిన పార్టీ – ఈరోజు విదేశీయుల నాయకత్వంలో దేశం నాశనం కాకూడదనే నినాదం ఆయన ఇచ్చే వుండేవారు అధ్యక్షా, లెనిన్ చెప్పారు –––

"Politics begin where the masses are, not where there are thousands, but where there are millions. That is where serious politics begin".

అధ్యక్షా, మీరు 3000 మందితో, 4000 మందితో కమ్యూనిస్టుల ఆసరాతో, చేసే ఉధ్యమం అది మాస్ ఉధ్యమం కాదు . మేము ఎట్టి పరిస్థితుల్లోనూ ఇది మాస్ ఉధ్యమం అనుకోవడం లేదు . రౌడీలతో, గూండాలతో చేసిన ఉధ్యమం తప్ప, ఇది ప్రజా ఉధ్యమం కాదని నేను తెలియచేస్తున్నాను . ఎన్.టి. రామారావుగారిని రామ్‌లాల్ గారి సహాయంతో గద్దె దంపిన పరిస్థితి వుంది .

ఉ.11.00

దానికి వ్యతిరేకంగా జరిగేది ప్రజా వ్యతిరేకం . అంతేకానీ ఆస్థులను తగలబెట్టడం, రౌడీలను, గూండాలను తెచ్చి, ధ్వంసం చెయ్యడం ప్రజా ఉద్యమమా? ఆ రకంగా అనుకుంటే చాలా తప్పు.

(ఇంటరప్షన్స్)

ఎం .బి.బి.ఎస్ చదివేది ఎందుకు? ప్రజల ప్రాణాలను కాపాడడానికి. ప్రాణాలు తియ్యడానికి కాదు. ప్రాణాలు తియ్యడానికి డాక్టర్లు అవసరం లేదు. ఇక్కడ గల ప్రతిపక్షనాయకులు వారు డాక్టరయి ఉండి కూడా ప్రజలను రక్షించలేని పరిస్థితిలో ఉన్న పెద్దలు. అటువంటి వారు ఒకసారి మంత్రిగా ప్రమాణస్వీకారం

చేస్తే వారి తాలూకు పేషీలో కాల్పులతో ప్రారంభమయింది అధికార యోగం . రాయలసీమలో ఫ్యాక్షనిజం బాగా ఉన్న విషయం తెలిసిందే. అటువంటి ఫ్యాక్షన్ పాలిటిక్స్ , రాయలసీమ రక్తపాతాన్ని రాష్ట్రానికి అందించడానికి ఉంచరాదని మనవి చేస్తున్నాను. రక్తపాతంతో, ప్రజల ప్రాణాలు తీసే పరిస్థితి ఉండరాదు. ప్రజలను కాపాడాలని మనవి చేస్తున్నాను. ఈ వ్యవస్థను కాపాడవలసిన అవసరం ఉంది. శాసన సభ వ్యవస్థను, పార్లమెంటరీ వ్యవస్థను కాపాడడమే కాకుండా, కాంగ్రెస్ పార్టీ వారి కంబంధ హస్తాల నుండి ప్రజాస్వామ్యాన్ని రక్షించాల్సిన అవసరం ఉందని చెబుతూ, సెలవు తీసుకుంటున్నాను.

(కాంగ్రెస్ పార్టీ నుండి తీవ్ర అభ్యంతరాలు)

శ్రీ డి. నాగేందర్ః అధ్యక్షా, తమరిని అడుగుతున్నాను. వారికి ఒక న్యాయం, మాకొక న్యాయమా?

ఛైర్మన్ః అటువంటిదేమీ లేదు. వారికి కూడా సమయం ఇవ్వాలి కదా?

శ్రీ డి. నాగేందర్ః నాకు 15 నిమిషాలే ఇచ్చారు.

ఛైర్మన్ః అరగంట మాట్లాడారు.

(ఇంటరప్షన్స్)

శ్రీ డి. నాగేందర్ః ఆయన ఎన్ని విషయాలు మాట్లాడారు. మా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గాయపడ్డారు. ఎక్కడెక్కడినుంచో ఆయన చెప్పడం మొదలు పెట్టారు. ఆయన ఆవేదన మాకు తెలియదు కానీ మేము చాలా కేటగారికల్‌గా అడిగాము. రాష్ట్ర ప్రజలు పడుతున్న ఇబ్బందులను మానవతా దృక్పధంతో ఆలోచించాలని కోరుతున్నాను. వారు ఏదయితే చెబుతున్నారో దానికి ఒక సామెత చెబుతాను.

شری ڈی ناگیندر۔

دیکھا ہے جاگی ہوئی قوموں کے دلاور
حق چھین لیا کرتے ہیں مانگا نہیں کرتے

آندھرا پردیش کے عوام پاور کو مانگنے نہیں بلکہ چھین لینا شروع کردینگے۔

ప్రజలు వారి హక్కుల కోసం అవసరమయితే ప్రభుత్వాన్ని నిలదీసి అడుగుతారు. రాష్ట్ర ప్రజలు ఈ రోజున వస్తున్న ఇబ్బందులకు ఉద్యమ రూపంలో వస్తామన్నారు. ప్రభుత్వ ఇంటెలిజెన్స్ ఫెయిల్ అయింది. వారి అధికారం టోటల్‌గా ఫెయిల్ అయిందని చెబుతున్నాను. రౌడీ షీటర్స్ అని అన్నారు. వారి అధికారం టోటల్‌గా ఫెయిల్ అయిందని అంటున్నాను. వారిది ప్రజా వ్యతిరేక అధికారం . సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు.

ఛైర్మన్: ప్లీజ్ కూర్చోండి. చర్చ కానివ్వండి. ప్రకాశరెడ్డిగారూ మాట్లాడండి.

శ్రీ ఆర్. ప్రకాశరెడ్డి (నర్సంపేట్): అధ్యక్షా, 28వ తేదీన కాంగ్రెస్ పార్టీ వారు, వామపక్షాల వారు జగ్‌జీవన్‌రాం విగ్రహం వద్ద మీటింగ్ పెట్టుకుంటామని అన్నప్పుడు, ప్రజాస్వామ్యం మీద విశ్వాసంతో, ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటారనే ఉద్దేశంతో వారికి అవకాశం కల్పించడం జరిగింది. అయితే వారు ఆ అవకాశాన్ని దుర్వినియోగం చేసుకున్నారు. మనకు తెలిసిందే. టీ.వి ద్వారా అశేష ప్రజానీకం కూడా దానిని చూసిన విషయం తెలిసిందే.

అధ్యక్షా, 28న జరిగిన సంఘటనకు ముందు వారి యొక్క చర్యలు, వారి కార్యక్రమ గురించి ఇక్కడ తిరిగి మననం చేసుకోవాలి. 1999 అక్టోబరులో ప్రజలు ఎంతో నమ్మకంతో, విశ్వాసంతో, ముఖ్యమంత్రిగారి మీద నమ్మకంతో, అత్యంత మెజారిటీతో తెలుగుదేశం పార్టీకి అధికారాన్ని ఇచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎలక్షన్స్‌కి ముందు ప్రజల వద్దకు ఒక మ్యానిఫెస్టోతో పోవడం, రాష్ట్రాన్ని 5 సంవత్సరాలలో ఎట్లా అభివృద్ధి చేస్తామనే ఆలోచనతో పోతే దానికి అనుగుణంగా ప్రజలు అవకాశాన్ని ఇస్తారు. చాలా స్పష్టంగా ఆ రోజునే చెప్పాము. ప్రజల జీవన ప్రమాణాలు, గ్రామీణ ప్రాంతాలకు మౌళిక సదుపాయాలు, విద్యుచ్ఛక్తి సక్రమంగా ప్రజలకు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటామని స్పష్టంగా చెప్పాము. దానికి అనుగుణంగానే ప్రజలకు కరెంటు ఇవ్వాలి, వ్యవసాయదారులకు పంటలు సక్రమంగా పండించుకోడానికి కరెంటు సక్రమంగా ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. ప్రజాస్వామ్యంలో అధికారంలో గల పార్టీ ఒక నిర్ణయం తీసుకున్నప్పుడు, దాని యొక్క ఫలితాలు ప్రజలకు అందినప్పుడే వారు అర్థం చేసుకుంటారని, దానికి గాను కొన్ని విషయాలు మీ దృష్టికి తెస్తున్నాను. ఇటువంటి పరిస్థితులు రాకముందే, తీసుకున్న చర్యల యొక్క ఫలితాలు అందక ముందరే, పెరిగిన విద్యుచ్ఛక్తి ఛార్జీలను అవకాశంగా తీసుకుని, వారి స్వార్థం కోసం, రాజకీయ లబ్ది కోసం ప్రతిపక్షాల వారు గత 90 రోజులుగా ఏ విధంగా చేశారో చెప్పాలి. ప్రజాస్వామ్యం మీద గౌరవం ఉంది, రాష్ట్ర అభివృద్ధి మీద గౌరవం ఉందని వారి నాయకులు చెబుతున్నారు. మరి వారి ప్రవర్తన గత 90 రోజులుగా చూసినట్లయితే ఏ విధంగా ప్రజలకు నష్టం వచ్చే విధంగా, ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టే విధంగా ఉందో ఆలోచించాలి.

ఉ 11.10

అదే కాకుండా మరి ఈ రోజు ప్రజాసామ్యంలో ప్రభుత్వం ఏదైన తప్పు చేసినపుడు, దాని గురించి ప్రజలవద్దకు పోయి, ప్రజలకు వివరించి, ప్రజల యొక్క మన్ననలు పొంది, వారి యొక్క సమస్యలు ఏవైన ఉంటే, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చే పద్ధతులు అనేకం ఉన్నాయి. అటువంటి పని ఎక్కడైనా చేశారా? అలా చేయకుండా, అరాచకంతోనూ, గుండాయిజంతోనూ, రౌడీయిజంతోనూ అడ్డుకోవడం వంటి సంఘటనల్ని మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను.

ఈ రోజు ప్రభుత్వం జన్మభూమి కార్యక్రమాన్ని తీసుకుంది . జన్మభూమి కార్యక్రమం యొక్క ఉద్దేశ్యం ఏమిటి? ప్రజల్లో చైతన్యం తీసుకొని రావాలని, ప్రజల్లో అవగాహన పెంపొందించి, రాష్ట్రాభివృద్ధికి వారి యొక్క సహకారాన్ని పొందాలనే ఆలోచనతో తీసుకుంటే, అలాంటి జన్మభూమి కార్యక్రమంలో కూడ వీళ్లు అడ్డుపడి, మంత్రులు పోయినా, ముఖ్యమంత్రి పోయినా, అధికారులు పోయినా, వారిని అడ్డుకోవడం, వారిని గ్రామాలకు రాకుండా చేయడం అందరూ, కాదు, కొందరు వ్యక్తులు మాత్రమే , వారు ప్రజలు కూడ కాదు, కొందరు గుండాలకు సంబంధించిన వ్యక్తులు, కొన్ని పార్టీలకు సంబంధించిన రౌడీ మూకలు అడ్డుకోవడం జరిగింది అని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకునివస్తున్నాను. అంతేకాకుండా, ఈ రోజు మనం మహిళా జన్మభూమి కార్యక్రమం తీసుకున్నాం . మహిళలకు సంబంధించిన సమస్యల్ని చర్చించడానికి, మహిళల్లో వారి హక్కుల, అభివృద్ధి గురించి అవగాహన పెంపొందించడానికి తీసుకున్న కార్యక్రమాన్ని కూడ కావాలని చెప్పి అడ్డుకున్న సంఘటనలు కోకొల్లలు. ఇటువంటి వాటిని కాంగ్రెస్, వామపక్ష కార్యకర్తలు మాత్రమే చేయడం జరిగిందని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకొనివస్తున్నాను.

అంతేకాకుండా, అసెంబ్లీలో వారి యొక్క ప్రవర్తన చూసినపుడు పవర్ ఛార్జీల గురించి చర్చించడానికి ప్రభుత్వమే స్యూమోటోగా డిస్‌కషన్‌కు అలౌ చేస్తే, అటువైపు ప్రతిపక్షనాయకులు మాట్లా డిన తరువాత, ఇటు అధికార పక్ష సభ్యులు మాట్లాడుతుండగా వాళ్లను మాట్లాడనీయకుండా, అధికార పక్షం యొక్క మెసేజ్ ప్రజల్లోకి పోకుండా ఈ అసెంబ్లీలో అడ్డు పడిన సంఘటనల్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. అంతేకాకుండా మనం శాసనసభ్యుల ప్రవర్తనా నియామావళి ఒకటి ఏర్పరచుకన్నాం . ఏర్పరచుకొన్నాక, దాంట్లో చాల స్పష్టంగా ఏ సభ్యుడు అయినా ఎలాంటి నిరశన తెలియచేయాలనుకున్నా, వారి, వారి టేబుల్స్ దగ్గరే నుండి నిలబడి నిరశన తెలపాలని చెప్పడం జరిగింది . అలా కాకుండా ప్రతి రోజు ప్రతిపక్ష సభ్యులు పోడియం దగ్గరకు వచ్చి శాసనసభా సమావేశాల్ని అడ్డుకుంటున్న సంఘటనల్ని మీ దృష్టికి తీసుకునివస్తున్నాను.

అంకతేకాకుండా, వారి ఆమరణ నిరాహార దీక్ష విషయాన్ని చూసినపుడు, ఇక్కడ నుండి పోయి, న్యూ ఎం .ఎల్.ఏ .క్వార్టర్సు దగ్గర దీక్షకు కూర్చోవడం జరిగింది. అక్కడ నుండి వారు ఇచ్చిన స్టేట్‌మెంట్లు కాని, స్పీచ్‌లు గాని ప్రజల్ని రెచ్చగొట్టే విధంగా ఉన్నాయో తప్ప, ప్రజల్లో అవగాహనను పెంపొందించే విధంగా ఎక్కడా మాట్లాడలేదని ఈ సందర్భంగా మీ దృష్టికి తీసుకునివస్తున్నాను.

అంతేకాకుండా, 'ఛలో అసెంబ్లీ' అని వాళ్లు మాట్లాడారు. కాని వాస్తవానికి వారు చెప్పింది అసెంబ్లీని ముట్టడించాలని చాల స్పష్టంగా చెప్పడం జరిగింది. అసెంబ్లీ ముట్టడి అంటే ఏమిటి అని నేను మీ ద్వారా అడుగుతున్నాను. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఈనాడు మనం అసెంబ్లీని ఒక పవిత్రమైన స్థలంగా భావిస్తుంటాం . ఇక్కడ నుండి ప్రజల వాణిని వినిపించడానికి శాసనసభ్యులు కల్పించుకున్న ఈ హక్కును కూడ అడ్డుకునే విధంగా అసెంబ్లీని ముట్టడించాలని ప్రయత్నించారు. ఆ పేరుతో ఇక్కడకు తీసుకొని వచ్చిన పబ్లిక్ ఎటువంటి పబ్లికో ఒకసారి ఆలోచించుకోవలసిన అవసరం ఉంది. ఈ రోజున క్యాసెట్స్ చూస్తే చాల స్పష్టంగా కన్పిస్తున్నది. మిలిటెంట్స్, ఎక్స్‌ట్రీమిస్ట్స్ యాక్టివిటీస్‌తో సంబంధం ఉన్న వ్యక్తుల్నే ఎక్కువుగా మొబిలైజ్ చేసినట్లుగా కనపడుతున్నది. వచ్చిన పబ్లిక్‌లో సి.పి.ఐ.., సిపిఎం ఇతర వామపక్షాలకు చెందిన వాళ్లు 10,15 వేల మంది ఉంటే, కాంగ్రెస్‌కు చెందిన వాళ్లు మూడు, నాలుగు వేలకు మించి ఉండరు. అంతకు మించి లేరు . అయినా కూడ వారిని కంట్రోలు చేయలేని పరిస్థితిలో ఈ నాయకత్వం ఉందంటే, దానినిబట్టే పరిస్థితి అర్థం అవుతున్నది. వీడియో క్యాసెట్ చూస్తున్నప్పుడు చాల స్పష్టంగా

కనపడుతున్నది-- ముఖ్యమంత్రిగారు కూ డ శాసనసభ్యులందరికీ క్యాసెట్స్ చూపించి, న్యాయం మీరే చెప్పండి అని చాల స్పష్టంగా చెప్పడం కూడ జరిగింది. క్యాసెట్ చూసినపుడు, వామపక్ష పార్టీకి చెందిన బి.వి.రాఘవులు, మరికొంత మంది ముందు ఉండి, ఏ విధంగా ప్రొసెషన్ తీసుకొనివచ్చారో తెలుస్తుంది. హుస్సేన్‌సాగర్ నుండి ఫ్లై ఓవర్ ద్వారా రావాలి. ఫ్లై ఓవర్ ఎక్కడ ఎండ్ అవుతుంది అంటే బాబు జగజ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఎండ్ అవుతుంది. కాని వాళ్లు అక్కడ నుండి పోకుండా, టోటల్ ప్రొసెషన్ రైట్ టర్న్ తీసుకోవడం జరిగింది. ఇక్కడే వాళ్ల యొక్క ఇంటెన్షెన్ మనకు స్పష్టంగా అర్థం అవుతుంది. వారు ఏ ఆలోచనతో ఇక్కడకు రావడం జరిగిందో మనకు అర్థం అవుతుంది . రైట్ టర్న్ తీసుకొని బషీర్‌బాగ్ వద్దకు వచ్చేసరికి అక్కడ ఉన్న బారికేడ్లను దాటి ముందుకు పోవడానికి ప్రయత్నించడం జరిగిందని చాల స్పష్టంగా మనకు అర్థం అవుతుంది. ఆ సందర్భంగా పోలీసు వాళ్లు వాటర్ కానన్ ఉపయోగించడం జరిగింది . దానిని కూడ వాళ్లు దాటుకొని ఇంకా ముందుకు పోయే ప్రయత్నం చేశారు. అక్కడ ఉన్న ముళ్ల కంచెను కూడ విరగగొట్టడానికి ముందుకు పోయి ప్రయత్నించారు. బి.వి.రాఘవులు, ఆయన భార్య, కూతురు ,అదే విధంగా న్యూ డెమక్రసీ పార్టీకి చెందిన వ్యక్తులు, అట్లాగే జనశక్తి వంటి ఇతర ఎక్స్‌ట్రీమిస్ట్ గ్రూప్‌లకు చెందిన వ్యక్తులు కూడ ఈ ప్రొసెషన్‌లో ఉన్నట్లు స్పష్టంగా కనిపించడం జరిగింది. అయితే ఈనాడు కాంగ్రెస్ వాళ్లు మాట్లాడుతూ, న్యూ డెమక్రసీకి చెందినవాళ్లు ఎక్స్‌ట్రీమిస్ట్ గ్రూప్‌కు చెందిన వాళ్లు ఎవరున్నారని ప్రశ్నిస్తున్నారు. నేను ఒకటే అడుగుతున్నాను, ఆంధ్ర ,రాయలసీమ ప్రాంతానికి చెందిన వాళ్లకు తెలియదేమో కాని, తెలంగాణా ప్రాంతానికి చెందిన వారందరికీ తెలుసు ఈ న్యూ డెమక్రసీ , జనశక్తి, ప్రజా ప్రతిఘటన సంఘాల యొక్క యాక్టివిటీస్ ఏ విధంగా ఉంటాయో, వారు ఏ విధమైన ప్రజాస్వామ్యాన్ని నడిపిస్తున్నారో. నా నియోజకవర్గంలో ఇదే న్యూ డెమక్రసీకి సంబంధించిన నాయకులు రెండు దళాల్ని మేయిన్‌టెయిన్ చేస్తున్నారు . దళాలను మేయిన్‌టేయిన్ చేయడమే కాకుండా, వారి దగ్గర వెపన్స్ పెట్టుకుని, ప్రజల్ని భయపెట్టి, హత్యలు కూడ చేసున్నారు. వాళ్ల మీద ఎన్నో కేసులున్నాయి. ఆ వివరాలన్నీ కూడ పోలీసు రికార్డ్సుల్లో ఉన్నాయి. అదే విధంగా జనశక్తి గ్రూప్ కూడ అండర్ గ్రౌండ్ ఆర్గనైజ్ చేయడం, అమాయక ప్రజల్ని ప్రొవకేట్ చేసి, రాజకీయా హత్యలే కాదు, ప్రభుత్వ ఆస్థుల్ని కూడ ధ్వంసం చేసిన సంఘటనలు చాల ఉన్నాయి. ఎవరయితే గ్రూపులు మేయిన్‌టేయిన్ చేసి, ఆర్గనైజ్ చేస్తున్నారో , అండర్‌గ్రౌండ్ యాక్టివిటీస్‌కు పాల్పడుతున్నారో వాళ్లకు ప్రజాస్వామ్యం మీద ఏ పాటి గౌరవం ఉందో తెలిసే ఈ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారా అని ఈ సందర్భంగా మీ ద్వారా అడుగుతున్నాను.అలాంటి వ్యక్తులు ఈనాడు ఇక్కడకు వచ్చి టోటల్‌గా డిస్ట్రబెన్స్ చేసి, వయలెన్స్ క్రియేట్ చేసి, ఏ విధంగా అరాచకం సృష్టించారో మనం ఒకసారి చూస్తే అర్థం అవుతుంది. సాధారణంగా ధర్నాలు, కాని మరో యాజిటేషన్ గాని జరిగితే పోలీసులు ముందడుగులో ఉంటారు. అలాంటిది మొన్న జరిగిన సంఘటనలో పోలీసుల్నే రాళ్లతో రువ్వడం జరిగింది . ఆందోళన పూర్తయ్యాక చూస్తే, ఒక లారీ లోడ్ రాళ్లు అక్కడ కనిపించాయి. ధర్నాకు వచ్చేటప్పుడు సాధారణంగా ఫ్లాగ్స్‌ను చిన్న చిన్న కర్రలకు చుట్టుకొనివస్తారు. కాని వాళ్లు మంచి దృఢమైన కర్రలకు ఫ్లాగ్స్ చుట్టుకుని వచ్చి, తరువాత వాటిని తీసేసి, ఆ కర్రలతోనే పోలీసుల్ని బాదిన సంఘటనను మీ దృష్టికి తీసుకునివస్తున్నాను. వీళ్లు ముందుగా ఇందిరాపార్క్ వద్దకు చేరుకోగానే అక్కడే స్టోన్స్‌ను పిక్ అప్ చేసి, కావాలని వాటిని తీసుకుని వచ్చి వయలెన్స్ క్రియేట్ చేయాలని, ప్రభుత్వాన్ని ఇబ్బందులో పెట్టాలని, పోలీసుల్ని ప్రొవకేట్ చేసి, తద్వారా ఫైరింగ్ జరిగేటట్లు చూసి, తరువాత ఇద్దరు, ముగ్గురు ప్రాణాలుపోతే, దాని నుండి రాజకీయ లబ్ది పొందాలని,ప్రభుత్వం ఈ విధంగా ఫైరింగ్ చేసిందని ప్రజలను తప్పుదారి పట్టించి, ప్రజల యొక్క మద్ధతు పొందడానికి ప్రయత్నం చేయడం జరిగింది. ఆ రోజున తేజ టి.వి. చాల స్పష్టంగా లైవ్ టెలికాస్ట్ చేసింది . దానిని చూసిన ప్రతి వ్యక్తి సిగ్గుతో తలదించుకున్నాడు . ముక్కు మీద వేలు వేసుకున్నారు. ప్రజాస్వామ్యంలో ఉన్నాం, మేము ప్రజలకు ఉపయోగపడే నాయకులం అని చెప్పే వాళ్లు ఈ విధంగా ప్రవర్తించడం న్యాయమేనా అని ఈనాడు ప్రజలు చర్చించుకుంటున్నారు.

అంతేకాకుండా, మొన్న జరిగిన సంఘటనలను ఒకసారి జాగ్రత్తగా పరిశీలిస్తే, మహిళా పోలీసులు అనే విచక్షణ కూడ లేకుండా, కర్రలతో, రాళ్లతో వాళ్ల వెంటబడి కొట్టడం నేను స్పష్టంగా వీడియో క్యాసెట్ చూస్తున్నప్పుడు చూడటం జరిగింది. విధి లేని పరిస్థితుల్లో బస్ వెనక్కిపోయి రక్షణ తీసుకొందామని మహిళా కానిస్టేబుల్స్ గాని, ఇతర పోలీసులు కాని వెనక్కి వెళ్లితే,

అక్కడకు కూడ పోయి కొట్టిన సంఘటనల్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. అంతేకాకుండా, బషీర్‌బాగ్ వద్ద ఉన్న పెంట్రోలు బంక్ వద్ద ఒక జీప్ ఉంటే దానిని కూడ తగలబెట్టడమే కాకుండా, దానిని అడ్డుకున్న పోలీసుల మీద సహితం రాళ్లను రువ్వడం జరిగింది.

ఈరోజున అనేక పార్టీలుండవచ్చు. అయితే ఆ పార్టీల యొక్క కార్యక్రమాలు ఆయా పార్టీలకు చెందిన నాయకుల యొక్క ఆలోచన విధానాన్ని బట్టే ఉంటాయి. నేను గత శాసనసభలో కూడ ఉన్నాను. అప్పుడు జనార్దనరెడ్డిగారు అపొజిషన్ లీడర్‌గా ఉన్నారు. ఆయన ఎప్పుడు మాట్లాడినా, 'నీ సత్తా ఏమిటి?' 'నీకు దమ్ము ఉందా?' అంటూ గల్లాలు ఎగేరేస్తూ, చేతులు పైకి లాక్కొని మాట్లాడేవారు . ఆ రోజున మేము చాల బాధ పడేవాళ్లం . ఇటువంటి లీడర్ ఉన్న సభలో మనం కూడ ఉన్నామే అని చాల బాధపడేవాళ్లం . ఎప్పుడయితే రాజశేఖర్‌రెడ్డిగారు అపోజిషన్ లీడర్‌గా మొదటి సమావేశం జరిగినపుడు, వారి యొక్క స్పీచ్ విన్న రోజున వాస్తవంగా ఒక శాసనసభ్యుడిగా నేను చాల సంతోషించాను. చాల పద్ధతిగా, మర్యాదపూర్వకంగా, విషయాల్ని, సమస్యల్ని ప్రభుత్వ దృష్టికి తీసుకుని వచ్చిన విధానం చూసి, రాబోయే అయిదు సంవత్సరాల్లో కాడ ఈ సభ హుందాతనంగా, ఒక గౌరవప్రదమైన పద్ధతిలో ప్రతిపక్షం వ్యవహరిస్తూ, సహకరించడం జరుగుతుంది, ప్రభుత్వానికి మంచి సూచనలు చేస్తారు అని అనుకున్నాం . కాని తరువాత వారి యొక్క ఆలోచన గాని, వారి యొక్క శాసనసభ్యుల యొక్క ప్రవర్తన గాని చూస్తూ ఉంటే, ఈ రోజు నేను ఒక శాసనసభ్యుడిగా చాల బాధపడుతున్నాను అని మీ ద్వారా ఈ సభ దృష్టికి తీసుకునివస్తున్నాను.
ఉ.11.20

అంతే కాకుండా వారు ఈరోజు గాంధేయవాదం గురించి మాట్లాడుతున్నారు. గాంధీగారు ఈరోజు బ్రతికి వుంటే వీరిని చూసి ఆత్మహత్య చేసుకుని వుండే వారు. గాంధీ గారిని గురించి మాట్లాడే హక్కు వీరికి ఎక్కడిదని అడుగుతున్నాను. వై. యస్. రాజశేఖర రెడ్డి చాలా హుందాగా వుంటారు, చాలా పెద్దమనిషి అని అనుకున్నాను. నేను కూడా వారిని చూసి చాలా నేర్చుకోవాలని అనుకున్నాను. కానీ వారు ఈ విధంగా ప్రవర్తిస్తున్నారు ఏమిటి అని అడుగుతే '' నీకు వారి గురించి పూర్తిగా తెలియదు. వారు చాలా పెద్దమనిషి '' అని కొందరు చెప్పారు. ఎప్పుడు కూడా ఆయన అసమ్మతి వాది . గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నప్పుడు అనేకసార్లు ముఖ్యమంత్రులను మార్పిడి చేశారు. చెన్నారెడ్డి గారిని గద్దె దింపడం కోసం ఏవిధంగా హైదరాబాదులో మతకలహాలు సృష్టించడం జరిగిందో అందరం చూశాము. గతంలో ఈ శాసనసభలో రాజశేఖరరెడ్డి ఒకటి అడిగారు. '' ఈ శాసనసభలో నా వ్యక్తిగత విషయాలను గురించో , నా వ్యక్తిత్వం గురించో చర్చించాలనుకుంటే , కావాలనుకుంటే టైమ్ కేటాయించండి '' అన్నారు. కానీ అంతగొప్పతనం ఏమీ లేదు. మనం చర్చించాలనుకుంటే రెండు సందర్భాల్లో చర్చిస్తాము. బుద్ధితక్కువ వాడైనప్పటికీ మంచివాడు అని పైకి పోయినప్పుడు అంటాము. భగవంతుని దయవల్ల అటువంటి పరిస్థితి రావద్దని కోరుతున్నాను. వారి చరిత్రను మనం చూసినప్పుడు, చెన్నారెడ్డి గారిని దించడానికి, అదేవిధంగా జనార్దనరెడ్డి గారిని దించడానికి ఎప్పుడు కూడా వారు అసమ్మతివాదిగా వుంటూ వచ్చారు. తమ పార్టీ ముఖ్యమంత్రులను యిబ్బంది పెట్టిన సందర్భాలు పత్రికల్లో చూశాము. చరిత్రలో కూడా చూసిన విషయం తమ దృష్టికి తీసుకువస్తున్నాను.అదే పద్ధతులను ఈరోజు యిక్కడ ఉపయోగిస్తున్నారు. ఈ ప్రభుత్వాన్ని యిబ్బందిపెడుతున్నారు రాజశేఖరరెడ్డి .

డా. వై. యస్. రాజశేఖర రెడ్డి : అధ్యక్షా,ఇంతకుముందు కూడా యిదే హౌస్‌లో ఒకసారి కాదు, రెండు సార్లు నేను క్లారిఫై చేయడం జరిగింది . చెన్నారెడ్డిగారు నన్ను అసమ్మతివాది అని అన్నట్లుగా గౌరవసభ్యులు చెబితే నాకు అభ్యంతరం లేదు. మా పార్టీలో ఏవయినా తప్పులు వుంటే, ఎవరయినా తప్పు చేశారని అనిపిస్తే మా పార్టీకి నష్టం వచ్చినా కూడా నేను మాట్లాడడానికి వెనుకాడలేదు.

ఒక అధికారపార్టీ గౌరవ సభ్యుడు: ప్రధానమంత్రి పైన చెప్పులు విసిరారు

ఒక ప్రతిపక్ష గౌరవ సభ్యుడు: రామారావు పైన చెప్పులు విసిరి చివరకు చంపింది

(ఇరు పక్షాల నుండి అంతారాయం )

శ్రీ ఇ. దయాకరరావు(వరదన్నపేట): అందరికీ తెలుసు పి. వి . నరసింహారావు పైన చెప్పులు విసిరారు.

డా. వై. యస్ . రాజశేఖర రెడ్డి: చెన్నారెడ్డిగారు రెండుసార్లు ముఖ్యమంత్రిగా వున్నారు. ఒకసారి 1978లో ముఖ్యమంత్రి అయి, 1980 దాకా వున్నారు అనుకుంటాను. ఆరోజు చెన్నారెడ్డిగారికి అసమ్మతివాదిగా వున్నది నేను ఒక్కడినే కాదు, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు కూడా అసమ్మతివాదులలో ఒకరు. అధ్యక్షా, 1989లో చెన్నారెడ్డిగారు రెండవసారి ముఖ్యమంత్రి అయినారు. మరలా రెండు సంవత్సరాల తరువాత అనుకుంటాను ఆయన దిగిపోయారు. ఆయన రెండవసారి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కూడా నేను అసమ్మతివాదిగా వున్నాను. నేను డిస్ప్యూట్ చేయలేదు.

శ్రీ ఇ. దయాకరరావు: చెన్నారెడ్డిగారు అన్న మాటలు, పేపర్ స్టేట్‌మెంట్స్ మా దగ్గర వున్నాయి.

డా. వై. యస్. రాజశేఖర రెడ్డి: కానీ చెన్నారెడ్డిగారు దిగిపోవాలని హైదరాబాదులో మతకల్లోలాలు సృష్టించామనడం, వందలాదిమందిని చంపడానికి నేను కారణమని ఇంతకుముందు ఇదే హౌస్‌లో మాట్లాడితే , నేను అంతకుముందే జవాబు చెప్పాను. ఈవిధంగా నేను నలుగురిని, 40 మందిని, 400 మందిని, 4000 మందిని, ఎంతమందినయినా చంపడానికి కారణం అయ్యాననే విషయంలో ఎంక్వయిరీ చేయడం కోసం జ్యుడిషియల్ కమిటీ వేయండి . ఎంక్వయిరీ చేయించండి . అంతా మీ చేతిలో వుంది. గడచిన ఆరు సంవత్సరాలుగా మీరు ముఖ్యమంత్రిగా వున్నారు.

( అధికార పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్ )

అధికారం మీ చేతుల్లో వుంది. ఎంక్వయిరీ వేయించండి. నావల్ల ఏకొంచమైనా ఎక్కడయినా, ఎప్పుడయినా తప్పు జరిగి వుంటే నడివీధిలో నన్ను ఉరి తీయండి .లేదంటే దయచేసి నోరు మూసుకుని కూర్చోండి అని కూడా చెప్పాను. మనుషులకు అయితే ఒకసారి చెప్పాలి . మీరు ఎవరో ఆలోచన చేసుకోండి అని కూడా చెప్పాను. మరలా చెబుతున్నాను గౌరవసభ్యులకు. మనుషులకు ఒకసారి చెబుతాము, రెండుసార్లు చెబుతాము. మూడుసార్లు చెబుతాము. ఈ హౌస్‌లో చాలాసార్లు రికార్డులోకి కూడా పోయాను. నావల్ల ఏఒక్కటయినా, ఎప్పుడయినా తప్పు జరిగి వుంటే అధికారం మీ చేతిలో వుందండీ . మంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రభుత్వాలు మీవి. ఎంక్వయిరీ ఎందుకు చేసుకోలేరు అని అడుగుతున్నాను. ఆ విధంగా అధికారం ఉపయోగించుకోలేరా? మీకు అధికారం ఉపయోగించుకోవడం చేతకాదా? అంత చేతకాని దద్దమ్మలా, వాజమ్మలా దయచేసి చెప్పండి .

( అధికార పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్ )

అధ్యక్షా, అధికారం మీ చేతిలో వున్నప్పుడు ఆ రకంగా మాట్లాడడానికి వీలు లేదండీ . అధికారంలో వున్నవారు ఆ రకంగా మాట్లాడకూడదని దయచేసి గుర్తు వుంచుకోవలసిందిగా కోరుతున్నాను.

(అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

అధికార పార్టీ వారు ఈ రకంగా అవాకులు చెవాకులు మాట్లాడకూడదు. మీరు రుజువు చేయండి . ఒక స్పెషల్ యిన్వెస్టిగేషన్ ఏజన్సీని ఎపాయింట్ చేయండి . సిబి ఐ ఎంక్వయిరీ వేయించండి లేదా అమెరికన్ ఇంటెలిజెన్స్ ఏజన్సీని తెచ్చి ఎంక్వయిరీ చేయించండి . చంద్రబాబు నాయుడు గారికి అమెరికా అంటే చాలా చాలా అనురాగం, ప్రేమ. వారితో ఎంక్వయిరీ చేయించినా నాకు అభ్యంతరం లేదు. ఈ హౌస్‌లో మాటిమాటికి చెన్నారెడ్డి గారిని దింపడానికి నేను మత కల్లోలాలు సృష్టించడానికి ప్రయత్నం చేశానని దయచేసి మరొకసారి అనకండి .

(అధికార పార్టీ సభ్యుల నుండి యింటరప్షన్స్ )

చైర్మన్: దయచేసి అందరూ కూర్చోండి . సమయం వేస్ట్ చేయకండి .

డా. వై. యస్. రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, ఒకే అబద్దాన్ని వంద పర్యాయాలు మాట్లాడితే నిజం చేయవచ్చునని చేసే ఆనవాయితీ వున్న వారు వీరు. గోబెల్స్ వీరికి వఆదర్శప్రాయులు . అటువంటి గోబెల్స్ ప్రచారం చేసి అవతలి వారి పైన బురద చల్లే కార్యక్రమం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు తప్ప మరొకటి కాదు. .ఎంక్వయిరీ చేయించండి, యిన్వెస్టిగేట్ చేయించండి, కేసులు పెట్టండి . తప్పు వుంటే వురి తీయండి కానీ మాటిమాటికి అవాకులు చెవాకులు పేలకండి అని మనవి చేస్తున్నాను.

చైర్మన్: ప్లీజ్, కంక్లూడ్ .

( శ్రీ యం. నర్సింహులు నుండి యింటరప్షన్స్ )

నర్సింహులు గారూ కూర్చోండి .

ఉ.11. 30

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. రూల్ కోట్ చేసే ముందు ఒక విషయం చెప్పదలచాను. గత శాసనసభ సమావేశాలు మొదలయినప్పటి నుండి యిప్పటి వరకు శాసనసభ చట్టబద్ధంగా నడవడం లేదు.

( కాంగ్రెస్ సభ్యుల నుండి ఇంటరప్షన్స్ )

వినవయ్యా, రూల్ చెబుతాను. అంత రూల్స్ తెలియకుండా లేము. ఎథిక్స్ కమిటీ పెట్టారు . ఎథిక్స్ కమిటీ పెట్టి సభ్యులందరి చేత ప్రమాణం చేయించారు. ఎథిక్స్ కమిటీ రూల్స్ ప్రకారం శాసనసభ నడపబడుతోందా? లేక దానికి విరుద్ధంగా నడపబడుతోందా? చర్చించవలసిన అవసరం వుంది . ప్రతిపక్ష నాయకులు రాజశేఖరరెడ్డి గారు కానీయండి, కాంగ్రెస్ సభ్యులు కానీయండి, వారు మాట్లాడినప్పుడు మేము నిశ్శబ్దంగా కూర్చున్నాము. ఎన్నో గంటలు రిపిటిషన్, రిపిటిషన్, రిపిటిషన్

మాట్లాడుతూ వున్నా సహనంగా విన్నాము. ఇటువైపు అవకాశాలే రావడం లేదు. అవకాశం వచ్చి మా అభిప్రాయాలు చెప్పడానికి ముందుకు వస్తే మమ్ములను పూర్తిగా నిరోధిస్తున్నారు. అధ్యక్షా, నేను అడుగుతున్నాను.

( కాంగ్రెస్ సభ్యుల నుండి ఇంటరప్షన్స్ )

ఆరోజున చెన్నారెడ్డిగారు యిదే శాసనసభలో చెప్పారు. '' నన్ను అధికారం నుండి దింపడానికి నా వారే మతకలహాలు సృష్టించారు '' అని వారు చెప్పారు.

(అంతరాయం)

CHAIRMAN: He has raised a point of order. He is pointing about the assembly procedures. You have no right to point out. Please take your seats.

శ్రీ జి. బుచ్చయ్య చౌదరి: ఉన్న నగ్న సత్యం చెబుతూ వుంటే మా గొంతు నొక్కుతున్నారు. ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. వారు ఎన్ని అవకాశాలయినా తీసుకోవచ్చు, రికార్డులోకి పోవచ్చు. కానీ మాకు అవకాశం రాకుండా మా హక్కులను హరిస్తున్నారు. రూల్ 318 క్రింద సభను రెగ్యులేట్ చేసే అధికారం మీకు వుంది. సభను సక్రమంగా నడిపించే అధికారం మీకు వుంది. మా హక్కులను వారు కాలరాయకుండా చూడండి . సభ సజావుగా సాగకుండా చేస్తామని వారు ఏదయితే చెప్పారో, ఆ రకంగానే వారు చేస్తున్నారు. బయటవారు ఆ రకంగా చెప్పిన దానికి సిద్ధపడే యిక్కడకు వచ్చారు. తమరు రూలింగ్ యిచ్చి వారు అడ్డుపడకుండా చూడవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, చెన్నారెడ్డిగారిని పదవి నుండి దించడానికి వారి పార్టీవారే మతకల్లోలాలకు పాల్పడినట్లుగా చెన్నారెడ్డిగారే చెప్పారు. చెన్నారెడ్డిగారు స్వయంగా '' మా పార్టీవారే మత కల్లోలాలను సృష్టించారు. ఇతర ప్రాంతాల నుండి రౌడీలను, గూండాలను తెచ్చి అరాచకాన్ని సృష్టించారు '' అని చెప్పారు.

( అధికారపార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్ )

వారు దిగిపోయిన తరువాత కాంగ్రెస్ పార్టీకి చెందిన యిద్దరు ముఖ్యమంత్రులు వచ్చారు. మరొక ఇద్దరు ముఖ్యమంత్రులు పవర్‌లో వున్నా ఎంక్వయిరీ ఎందుకు వేయించలేదు? మేము అడిగిన దానికి ఎందుకు అలా అంటారు? ఆనాడు అడగకుండా మమ్ములను ప్రశ్నించవలసిన అవసరం ఏమిటి?

డా. వై . యస్ . రాజశేఖరరెడ్డి: ఈఅధ్యక్షా, దాడి వీరభద్రరావు గారు మాట్లాడుతూ, '' చెన్నారెడ్డిగారు మీ పార్టీకి చెందిన వారే. హైదరాబాదుకు కిరాయి గూండాలను, రౌడీలను తెచ్చి వారిని దించడం కోసం మత కల్లోలాలను సృష్టించడానికి కారకులయ్యారు. తరువాత యిద్దరు ముఖ్యమంత్రులు వచ్చారు. వారు ఎందుకు ఎంక్వయిరీ చేయించలేదు'' అని అన్నారు. అది నిజం కాదు కాబట్టే ఎంక్వయిరీ చేయించలేదు. అంతమాత్రం కూడా కామన్‌సెన్స్ లేని వారికి ఏమి చెప్పాలి? అది నిజం కాదు కాబట్టే వారు ఎంక్వయిరీ చేయించలేదు. తరువాత జనార్దనరెడిఎగారు, విజయభాస్కరరెడ్డిగారు ముఖ్యమంత్రులుగా వచ్చారు. ఒక వేళ అది నిజం అని మీరు అనుకుంటే మీరు ఎంక్వయిరీ చేయించండని నేను అంటున్నాను. మీరు చేసుకోండయ్యా. మీరు నిజం అనుకుంటే చేసుకోండయ్యా, మేము వద్దనం .

( అధికార పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్ )

శ్రీ యన్ . జనార్ధనరెడ్డి: అ నాడు అంత ఘాతుకానికి పాల్పడలేదా? ఆనాడు ప్రధానమంత్రి మీద చెప్పులు వేయించిన ఘనత ఈయనకే దక్కింది. ఈనాడు ఇలా చెబుతున్నారు. ఆనాడే వారి స్టేట్‌మెంట్ తప్పని ఎందుకు ఖండించలేదు? ఇప్పుడెందుకు మాట్లాడుతున్నారు? రాజశేఖరరెడ్డి గారికి ముఖ్యమంత్రి పదవి కావాలి. ముఖ్యమంత్రి కావడం కోసం ఎన్ని కార్యక్రమాలు చేపట్టడానికైనా వారు సిద్ధంగా వున్నారు.

డా. వై . యస్ . రాజశేఖరరెడ్డి: అధ్యక్షా, రామారావు గారు పదవి నుండి దిగిపోయిన తరువాత '' జామాతా దశమగ్రహం '' అనే క్యాసెట్ రిలీజ్ చేశారు. ఆ క్యాసెట్‌లో ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును '' నమ్మక ద్రోహి '' అన్నాడు. ఆ క్యాసెట్‌లో '' పచ్చి రాజకీయ వ్యభిచారి '' వీరికంటే మరొకరు లేరని అన్నారు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుండి షేమ్ షేమ్ )

( అధికార పార్టీ సభ్యుల నుండి ఇంటరప్షన్స్ )

ఐ యాం సారీ అధ్యకా. ఇంతకంటే పచ్చి రాజకీయ తార్పుడుగాడు లేడు అని కూడా అన్నారు. కావాలంటే ఎంక్వయిరీ చేయించండి.

( ఈదశలో మైక్ తీసివేయడం జరిగింది )

అధ్యక్షా, నాకు మైకు ఇవ్వండి .

చైర్మన్ : త్వరగా కంక్లూడ్ చేయండి .

డా. వై. యస్. రాజశేఖర రెడ్డి : రామారావుగారు తన అల్లుడిని పచ్చి రాజకీయ తార్పుడు గాడు అని అన్న క్యాసెట్ వేసి రుజువు చేయడం కోసం పర్మిషన్ యివ్వవలసిందిగా కోరుతున్నాను. బుచ్చయ్యచౌదరి గారు యింతకుముందు ఈ క్యాసెట్ ఎంతమందికి పంచారో చెప్పమంటే చెబుతాను. బుచ్చయ్యచౌదరి, గద్దె బాబూరావు, దాడి వీరభద్రరావు వీరంతా ఆనాడు చంద్రబాబు నాయుడిని ఏవిధంగా తిట్టారో రుజువు చేస్తాను. పేపర్ కటింగ్స్, క్యాసెట్స్ ద్వారా రుజువు చేయగలను. ఎంక్వయిరీ వేయించవలసిందిగా కోరుతున్నాను .

(ఇంటరప్షన్స్)

శ్రీ యన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, ఈ రకంగా రాజకీయ హింసను రాజకీయ పార్టీలు ఏవిధంగా ప్రోత్సహిస్తున్నాయో, దాని పర్యవసానంగా నిన్న ఏమి జరిగిందో చూశాము. నిన్న, ఈరోజు దానిపై న చర్చిస్తున్నాము. చర్చల సందర్భంగా ఎక్కడెక్కడికి పోతున్నామో మనం చూస్తున్నాము.

(ఇంటరపప్షన్స్ )

అధ్యక్షా, ఎవరిపైన అయినా ఆరోపణలు వస్తే వారు వాటిని కౌంటర్ చేసుకోవచ్చు. కానీ నన్ను అందులోకి లాగడం ఏమీ బాగా లేదు. మీరు చాలా గొప్పవారు. నేను కాదనడం లేదు. ఎన్నికలకు మునుపు ఎన్ని తిట్లు తిట్టారో పేపర్ల ద్వారా అందరూ చూశారు. ఎన్‌టి రామారావుగారు నాకు మామగారు నేను వారితో డిఫర్ అయిన విషయం ప్రపంచానికి తెలుసు. ఎవరూ చెప్పనక్కరలేదు. వారు ఒకే పార్టీలో వుంటూ ఏమి చేశారో కూడా అందరికి తెలుసు. నా రాజకీయ చరిత్ర, వారి రాజకీయ చరిత్ర ప్రజలందరికి, ప్రపంచానికంతటికి తెలుసు. దాని గురించి నేను కాదనడం లేదు. అధ్యక్షా,నన్ను గురించి చాలామంది మాట్లాడారు. నేను యింతవరకు ఎవరి గురించి వ్యక్తిగతంగా మాట్లాడలేదు. రాబోయే రోజుల్లో మాట్లాడను కూడా . ఈ రాష్ట్రంలో, ఈ దేశంలో ఎవరెవరి చరిత్ర ఏమిటో ప్రజలకు బాగా తెలుసు. వారే నిర్ణయిస్తారని మీ ద్వారా తెలియజేస్తున్నాను. చాలా సందర్భాల్లో నిర్ణయించారు, యికముందు కూడా నిర్ణయిస్తారని మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఒక ఆనవాయితీ అయిపోయింది. అసెంబ్లీలో 294 మందిమి సభ్యులుగా వున్నాము. నేను ముఖ్యమంత్రిగా వున్నాను. మంత్రులు, ప్రతిపక్షనాయకులు వున్నారు. అందరికీ ఎవరి అధికారాలు వారికున్నాయి. ఒక సభ్యుడు లేచి 24 గంటల్లో ఎంత సమయం వుంటే అంతసమయం తనకే కావాలనుకోవడం, తానే మాట్లాడాలనుకోవడం , అవసరమయితే రౌడీయిజం, పెత్తందారీతనం చేస్తాననే విధంగా హౌస్‌లో ప్రవర్తించడం మంచిది కాదు. అధ్యక్షా, నేను ఒకటే కోరుతున్నాను. తమకు ఈ హౌస్‌లో అందరి హక్కులను పరిరక్షించవలసిన బాధ్యత వుందని తెలియజేస్తున్నాను. ఆవిధంగా మీరు చేయవలసిన అవసరం వుంది. ఒకే వ్యక్తి బెదిరించడం, సభ్యులను పోడియం దగ్గరకు పంపడం, తాను లేచి సభ్యులందరిని లేపడం, ఇదే ఆనవాయితీ అవుతే ప్రజలు టివి ద్వారా అంతా చూస్తున్నారు. మన చరిత్ర ప్రజలు రోజూ చూస్తున్నారు. గుర్తు పెట్టుకోవలసిందిగా మరొకసారి చెబుతున్నాను. ప్రజలేనిర్ణయిస్తారని తెలియజేస్తున్నాను.

ఉ. 11.40

శ్రీ ఆర్. ప్రకాష్‌రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడు గౌరవ ప్రతిపక్షనాయకులు మాట్లాడుతూ 'మనిషికో మాట, దేనికో దెబ్బ ' అన్న దానితో నేను నూటికి నూరు శాతం ఏకీభవిస్తున్నాను. గత 15 రోజులుగా మేమచెప్పేది కూడా అదే. అయ్యా, ప్రజాస్వామ్యబద్ధంగా ప్రవర్తించండని అంటే ఈ విధంగా ప్రతి రోజు పోడియం దగ్గరకు రావడం, డిస్టర్బ్ చేయడం ఇదంతా వారే అర్థం చేసుకోవాలి. వారు అన్న విషయం వారికే అన్వయిస్తుందని ఈ సందర్భంగా మనవిచేస్తున్నాను. అయితే ఒక విషయం 1994వ సంవత్సరంలో నేను శాసన సభ్యుడిగా వచ్చాను. మరల ఇది రెండవసారి. ఈ ఆరు సంవత్సరాలలో జరిగిన సంఘటనలు నేను చెప్పడం లేదు. చరిత్ర ఎప్పుడు కూడా మనం మరచిపోయిందనుకుంటే మాత్రం జరగదు. వాస్తవాలు ఇక్కడ వున్నాయి. నేను కొన్ని హెడ్డింగ్స్ మాత్రమే చదువుతాను. 'ముఖ్యమంత్రి పదవి ఇవ్వనందుకే వై.ఎస్. మద్దతుదారుల ఆగడాలు'.

(ప్రతిపక్షం నుంచి అంతరాయం)

ఛైర్మన్:- ప్రకాష్‌రెడ్డిగారు , వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి సంగతి వదలివేయండి. సబ్జక్ట్‌కురండి.

శ్రీ ఆర్. ప్రకాష్‌రెడ్డి:- నాయకుడియొక్క ఆలోచననుబట్టి కార్యకర్తలు వుంటారు. ఆర్గనైజేషన్ వుంటుందని చెప్పడానికే నేను ఉదాహరణ ఇస్తున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు(కడియం):- అధ్యక్షా, సబ్జక్ట్ కానిది వాళ్లు మాట్లాడితే, నేను కూడా అలాగే మాట్లాడుతాను.

శ్రీ ఆర్. ప్రకాష్‌రెడ్డి:- నాయకుడియొక్క ఆలోచనాసరళిని బట్టి కార్యకర్తలయొక్క మనస్తత్వం వుంటుందని చెప్పడానికి నేను ఉదాహరణ చెబుతున్నాను. అదేగాకుండా 'రోజుకో హత్య, పూటకో దొంగతనం' వై.ఎస్. రాజశేఖరరెడ్డిపై ప్రభాకరరెడ్డి ధ్వజం. 'నిమ్మతోట నరికివేశారు ' వై.ఎస్. రాజశేఖరరెడ్డిపై జె.సి. దివాకరరెడ్డి ఫిర్యాదు.

(అంతరాయం)

ఛైర్మన్:- ప్రకాష్‌రెడ్డిగారు సబ్జక్ట్ డైల్యూట్ అవుతున్నది. అనవసరంగా ఇంపార్టెన్స్ పోతున్నది.

శ్రీ ఆర్ . ప్రకాష్‌రెడ్డి:- అధ్యక్షా, వై.ఎస్. ద్రోహి, దొంగ, హంతకుడు ' అని నిప్పులు చెరిగిన దివాకరరెడ్డి. ఇవి మా మాటలు కావు. ప్రతిపక్ష నాయకుడిగా ఆయనను ఇప్పటికీ గౌరవిస్తున్నాము. గౌరవించే బాధ్యత మా మీద వున్నది. వారి ప్రక్కన కూర్చున్న, ఇప్పుడున్న శాసన సభ్యులు అన్న ముచ్చట్లే మేము చెబుతూ వుంటే మా మీద కోప్పడి మమ్ములను ఇబ్బంది పెట్టే విధంగా ప్రవర్తిస్తే ఎలా? 'పదవి లేకపోతే మతిస్థిమితం కోల్పోయిన వై.ఎస్. '.

(అంతరాయం)

మేము అనడం లేదు అధ్యక్షా. కాంగ్రెస్ నాయకులు వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారిని గౌరవిస్తారో, లేదో కానీ మేము వారిని గౌరవిస్తున్నాము. ఎందుకంటే వారు ఎన్ని తప్పులు చేసినా ఒక ప్రతిపక్ష నాయకుడిగా మేము గౌరవిస్తున్నాము. అదే గాకుండా ఇంకొకటి అధ్యక్షా, 'నెత్తుటి చేతులతో నిగ్గు తేల్చిని ' చెన్నారెడ్డిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్.

ఛైర్మన్:- మీరు పేర్లు చదివి అనవసరంగా కాంప్లికేషన్స్ క్రియేట్ చేయకండి. దీని వలన అనేకమంది మాట్లాడడానికి అవకాశం ఇవ్వమని అడుగుతున్నారు. విలువైన సమయం వృధా అవుతున్నది. దయచేసి పేర్లు చెప్పవద్దు.

శ్రీ పి. గోవర్థనరెడ్డి(మనుగోడ్):- తిట్ల పురాణం మొదలు పెట్టడం ఏమి పద్ధతి?

శ్రీ ఆర్. ప్రకాష్‌రెడ్డి:- నేను మొదలే స్పష్టంగా చెప్పాను. వీటిని మెన్షన్ చేసి వారిని కించపరచాలనే ఉద్దేశ్యం కాదు. నాయకుడియొక్క ఆలోచనా సరళితోనే కార్యకర్తలయొక్క ప్రవర్తన వుంటుందని చెప్పడానికి నేను రెండు, మూడు మెన్షన్ చేశాను తప్ప వేరే కాదు.

(అంతరాయం)

ప్రజలు మిమ్ములను కూర్చుండబెట్టారు. కూర్చున్నది సరిపోలేదా?

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్.

ఛైర్మన్:- ప్రకాష్‌రెడ్డిగారూ, ముగించండి. 12 గంటలకు ముఖ్యమంత్రిగారి రిప్లయ్ వున్నది.

డా. పి. శంకర్రావు:- ముందు ఇక్కడ మైకు ఇవ్వండి.

శ్రీ జె.సి. దివాకరరెడ్డి:- ఇప్పుడు శాసన సభలో జరుగుతున్న చర్చ ఏమిటో మాకు అర్థం గావడం లేదు. మొన్నటిరోజున హైదరాబాద్‌లో జరిగిన హింస, పోలీసుల కాల్పులపైన చర్చకు ఉదయం తమరు అనుమతించారు. తమరి ఆదేశం మేరకు చర్చ జరుగుతున్నదా, లేకపోతే ఇక్కడున్న వాళ్ల గురించో, లేకపోతే ఇక్కడ లేని వాళ్ల గురించో, వాళ్ల వ్యక్తిగత విషయాల గురించో మాట్లాడదలచుకుంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మేము కూడా ఆ చర్చను ప్రారంభిస్తాము. దివాకరరెడ్డిగారు ఏమి చెప్పారు, రాజశేఖరరెడ్డిగారు ఏమి చెప్పారు, చంద్రబాబునాయుడుగారు ఏమి చెప్పారు, బుచ్చయ్యచౌదరిగారు ఏమి చెప్పారు అన్నది చర్చించడానికి మేము కూడా సిద్ధంగా వున్నాము. మేము మాట్లాడుతాము. అందుచేత ఆ చర్చను ప్రారంభించవలసినదిగా కోరుతున్నాను.అలా కాదనుకుంటే ఈ వ్యక్తిగత విమర్శల చర్చకు తమరు సమయం ఇవ్వడం మంచిది కాదు. ఇది శాసన సభ హుందాతనానికి విరుద్ధమైనది. ఇది సరైనది కాదని మనవిచేస్తున్నాను. ఇందాక ముఖ్యమంత్రిగారు చెప్పిన దాని ప్రకారం సభను నడుపుతారా? లేకపోతే ఇక్కడున్న వాళ్లయొక్క క్యారెక్టర్స్ గురించి, వారి మంచి చెడ్డల గురించి, వారి వ్యక్తిగత విషయాల గురించి మాట్లాడుతామంటే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. మేము రెడీగా వున్నాము. ఆ చర్చను మొదలు పెట్టండి.

శ్రీ వై. రామకృష్ణుడు:- అధ్యక్షా, ఈ రోజు 12 గంటలకు రిప్లయ్ మొదలవుతుందని హౌస్ మొదలయినప్పుడే చెప్పడం జరిగింది. ప్రభుత్వం కూడా తన వర్షన్ చాల క్లియర్‌గా చెప్పాలి. చాల సమయం కావలసిన అవసరం వున్నది. అందుచేత 12 గంటలకు డిబేట్ క్లోజ్ చేయమని చెప్పాము. దానిలో ఏదయితే సబ్జక్ట్ వున్నదో దాని మీద మెంబరు మాట్లాడడానికి 10 నిమిషాల సమయం వున్నది. ఆ 10 నిమిషాలు మాట్లాడే వాళ్లను మాట్లాడించండి. 12 గంటలకు రిప్లయ్ వుంటుంది.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి:- నేను ఒక్కటే చెబుతున్నాను. మనం అద్దాల మేడలో కూర్చుని రాళ్లు వేసుకుంటే మాత్రం మన అద్దాలే పగులుతాయి తప్ప ఇంకొకరి అద్దాలు పగలవు. ఇప్పుడు శాసన సభా వ్యవహారాల మంత్రిగారుచెప్పారు. సబ్జక్ట్ మీద చర్చ చేయమని చెప్పారు. కానీ వారు మాట్లాడేది సబ్జక్టేనా? తమరు అక్కడ కూర్చుని ఎలా చేస్తే ఎలా? తిట్ల పురాణాలువల్లించే వేదిక కాదు ఇది. హుందాతనంగా నడచుకోవాలి.

(అధికారపక్షం నుంచి అంతరాయం)

ఛైర్మన్:- ప్రకాష్‌రెడ్డిగారూ, కంక్లూడ్ చేయండి. ఎలిగేషన్స్ చేయవద్దు.

శ్రీ ఆర్. ప్రకాష్‌రెడ్డి:- నేను వంద శాతం రిలేటెడ్ సబ్జక్టే మాట్లాడుతున్నాను. రాజకీయనాయకుడు ఏ పార్టీకి అయితే నాయకత్వం వహిస్తారో ఆ నాయకుడియొక్క ఆలోచనా సరళినిబట్టి కార్యకర్తలువుంటారనే దానికి ఉదాహరణ చెబుతున్నాను. గతంలో వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారి మీద నేను చెప్పిన వ్యాఖ్యలు దివాకరరెడ్డిగారు మాట్లాడుతూ ఖండిస్తారని అనుకుంటే వారు ఖండించలేదు అంటే దీనినిబట్టి అర్థం అవుతున్నది.

ఉ.11.50

CHAIRMAN: Please conclude.

శ్రీ ఆర్. ప్రకాష్ రెడ్డి ః– తమ ఆదేశాన్ని అనుసరించి కన్‌క్లూడ్ చేస్తాను. అధ్యక్షా, నిన్న యాజిటేషనులో సిపిఐఎం పార్టీ వారి పాత్ర గురించి మాట్లాడవలసిన అవసరం ఉంది. వారు మాట్లాడుతూ ప్రభుత్వం మీద చాలా అభాండాలు వేయడం జరిగింది. ఈ రోజు మరి వెస్టు బెంగాల్‌లో ఏం జరుగుతోంది?

శ్రీ ఎన్. నరసింహయ్య ః– పాయింటాఫ్ క్లారిఫికేషన్ అధ్యక్షా..

(అంతరాయం)

శ్రీ ఆర్. ప్రకాశ్‌రెడ్డి ః– ఏ విధంగా హత్యలు, దౌర్జన్యాలు చేస్తున్నారో ఆలోచించాల్సిన అవసరం ఉంది. ఇక్కడ జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్న లచ్చయ్య అనే అతనిని వాళ్ల కార్యకర్తలు హత్య చేశారా లేదా? వయొలెన్సును వాళ్లే క్రియేట్ చేయడం జరిగిందని చెప్పడానికే ఈ ఎగ్జాంపుల్‌ను సభ దృష్టికి తెస్తున్నాను. వేరే డిటెయిల్సుకు పోవడం నా ఉద్దేశం కాదు.

మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేయడానికి, రాష్ట్రం ప్రశాంతంగా ఉండటానికి పోలీసు వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నాం . గతంలో కాంగ్రెసు, తెలుగుదేశం ప్రభుత్వాలు ఉండి ఉండవచ్చు. ఏ ప్రభుత్వమైనా వాళ్ల బాధ్యత రాష్ట్రాన్ని ప్రశాంతంగా ఉంచడం . డిస్టర్‌బెన్సెస్ లేకుండా చూడటం . పోలీసులు ఏ పార్టీకి చెందిన వారూ కారు. కొన్ని సందర్భాలలో తెలుగుదేశం పార్టీ సభ్యులు కూడా పోలీసుల మీద ఎలిగేషన్సు పెట్టిన సందర్భాలు ఉన్నాయి. రాత్రింబవళ్లు నిద్రాహారాలు లేకుండా ఉంటూ, ప్రాణాలను కూడా త్యాగం చేసే పోలీసుల గురించి వారి మనోధైర్యం కోల్పోయే విధంగా మాట్లాడేరు. దీనిపై చర్చించాల్సిన అవసరం ఉంది. మేము అధికారంలోకి వస్తే వారి అంతు చూస్తామని చెప్పడం జరిగింది. ఇది ఎంతవరకూ సబబు? నిన్నటి క్యాసెట్ చూస్తే, పోలీసులు డిఫెన్సులో పడి, వాళ్లను వారే కాపాడుకోడానికి ఎంత ప్రయత్నం చేశారో తెలుస్తుంది. ఈవేళ చాలామంది శాసనసభ్యుల ప్రాణాలు కాపాడేది పోలీసు వ్యవస్థే. రాజశేఖరరెడ్డి గారిని కాని, వారి తమ్ముడిని గాని, బావమరిదిని గాని ఎవరు కాపాడుతున్నారు? అదే పోలీసు వ్యవస్థ మీ ప్రాణాలు, మా ప్రాణాలు కాపాడుతున్నారు. వారి సహకారం లేకుండా మేము ఒక్క రోజు కూడా బయటకు పోవడం లేదు. మీరు కూడా ఒక్క రోజు బయటకు పోవడం లేదు. అలాంటి సేవలు అందిస్తున్న పోలీసు వ్యవస్థను తాము అధికారం లోకి వస్తే, అంతు చూస్తామని అంటే, బాధ్యత కలిగిన ప్రతిపక్ష నాయకుని ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకుంటారు? ఇది వారి మనోధైర్యం పోగొట్టే విధంగా చేయడమే.

ఇంకో విషయం అధ్యక్షా, ఏ ప్రభుత్వమైనా కావచ్చు. ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకున్నపుడు ప్రజలందరూ సహకరించాలి. కాని ఈరోజు కాంగ్రెసు వారి స్టేట్‌మెంటు, సిపిఐఎం వారి స్టేట్‌మెంటు చూస్తే, బిల్లులు కట్టవద్దని అంటున్నారు. బిల్లులు కట్టడానికి సబ్‌స్టేషన్సు వద్దకు, బిల్ కౌంటర్సు వద్దకు పోయిన వారిని గూండాల వలె ప్రవర్తించి, వారిని బిల్సు కట్టకుండా చేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యమా? తమ ద్వారా అడుగుతున్నాను. వారు సీనియర్ నాయకులని చెబుతున్నారు, ప్రజాస్వామ్యం మీద గౌరవం ఉందని అంటున్నారు, సీనియర్ పార్లమెంటేరియన్ అంటారు, మాట్లాడితే రూల్సు బుక్ తీసి రూల్సు చదువుతారు. మరి ఇది ఏ రూలు క్రిందకు వస్తుంది? తర్వాత, ఓవైసీ గారు మాట్లాడుతూ ... ..

CHAIRMAN:I would like to make a request to you Prakash Reddy garu. మీరు మాట్లాడేటప్పుడు అనవసరంగా పేర్లు ప్రస్తావించవద్దు. Don't bring any name. It will create a problem**.** అందువల్ల చెబుతున్నాను. చిన్న ఎగ్జాంపుల్. దీని తర్వాత గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడబోతున్నారు, పది మంది స్పీకర్సు అన్నీ చెబుతారు. మరి

ఈ పది మందీ మాట్లాడటానికి ప్రయత్నిస్తున్నారా? Don't make any personal allegations whenever you speak. Within two minutes you have to conclude. We have no time.

శ్రీ ఆర్. ప్రకాష్‌రెడ్డి :– నిన్న తెలుగు సేన వాళ్లు దౌర్జన్యం చేశారని చెప్పడం జరిగింది. దానికి క్లారిఫికేషను ఇస్తున్నాను. దానిని చర్చిస్తున్నాను గాని, డీవియేట్ కావడం లేదు. ఒక శాసనసభ్యుడిగా, బాధ్యతగా మనం మాట్లాడవలసిన అవసరం ఉంది. తెలుగు సేన అని చెప్పారు. క్యాసెట్ ఉంది. అసలు తెలుగు సేనను పెట్టనే లేదని మా నాయకుడు స్పష్టంగా ప్రకటించేక కూడా ప్రతి దానికీ దీనిని అడ్డం పెట్టుకుని మాట్లాడే హక్కువారికుందా? తెలుగుసేనకు చెందిన ఒక్క వ్యక్తిని చూపిస్తే నేను రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఏదో చదువు రాని వ్యక్తి చెప్పాడంటే అర్థం ఉంటుంది, కాని హైలీ ఎడ్యుకేటెడ్ పర్సన్సు మాట్లాడటం, సభను తప్పుదారి పట్టించడమే అవుతుంది. శాసనసభ్యులుగా ఉన్నతమైన ఆశయాలతో ఉండవలసిన మనమే సభను తప్పు దారి పట్టిస్తున్నాము. అధ్యక్షా, ఆ రోజు మీరు కూడా ఉన్నారు, ప్రొసెషను జరుగుతున్న రోజున, రాజయ్య గారు కోమాలోకి పోయారని, రాజశేఖరరెడ్డి గారు కోమాలోకి పోయారని చెప్పడం జరిగింది. సభలో చెప్పారు, పబ్లిక్‌లో చెప్పారు. మనం ఏ దారిలో పోతున్నాం? బాధ్యత గల వ్యక్తులు ఇలా చేయవచ్చా అని ప్రశ్నిస్తున్నాను. నేను , లేని విషయాలను మెన్షన్ చేయడం లేదు, డిస్కస్ చేయటం లేదు. ఇప్పటి వరకూ జరిగిన విషయాలను పరిశీలించినపుడు, చాలా స్పష్టంగా తెలుస్తుంది, దీనిని ఒక రాజకీయం చేయాలని. రేపు ఎలక్షన్సు లేవు, ప్రజల కోసమే చేస్తున్నామని అన్నారు. ప్రజలకు క్లియర్‌గా తెలుసు. కాంగ్రెసు నాయకుల ఆలోచన అర్థమయింది. రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల వరకూ దీనిని 'డ్రాగాన్' చేయాలి. ఈలోగా ఎంతమంది చచ్చిపోయినా ఫరవా లేదు. వరదలు, కరువు కాటకాలు వచ్చినా ఫరవా లేదు. రాష్ట్రాభివృద్ధి అక్కర్లేదు. శాంతిభద్రతలు అవసరం లేదు. రాజకీయ లబ్ధి పొందడానికి ఎక్స్‌ట్రీమిస్టులతో చేతులు కలుపుతారు. దోస్తానా చేస్తారు. వయెలెన్సు క్రియేట్ చేయడానికి ప్రయత్నం చేస్తారు. ఇవన్నీ స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే చేస్తారు. అధ్యక్షా, తిరిగి నేను ఈ సభలోకి వచ్చి చెప్పడానికి ప్రయత్నం చేస్తాను. ఏమిటంటే, స్థానిక సంస్థల పోలింగ్ అయిన మరుక్షణం ఇవన్నీ వదలి వేస్తారని చెప్పడానికి సిద్ధంగా ఉన్నాను. నాకీ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు.

డా.ఎం .వి. మైసూరారెడ్డి :– స్పీకర్ సార్. మరి 12 గంటలకు డిస్కషన్ క్లోజ్ చేస్తామన్నారు, మరింకా 5 నిముషాలే టైముంది.

ఛైర్మన్ :– రాజశేఖరరెడ్డి గారు చాలా విషయాలు కవర్ చేశారు. దయచేసి మీరు త్వరగా క్లోజ్ చేయండి.

డా.ఎం .వి. మైసూరారెడ్డి :– స్పీకర్ సార్. ఉదయం నుంచి వింటున్నాము. ఇదెట్లా ఉందంటే, ఏదో మేమే మినిస్టర్లం అయినట్టు, వాళ్లు ప్రతిపక్షంలో ఉన్నట్లు, వాళ్లు ప్రశ్నించడం, మేము సమాధానం చెప్పడం జరుగుతోంది. మీరు చర్చకు అనుమతించింది పోలీసు కాల్పుల గురించి. అయితే ఇక్కడ చర్చ జరుగుతున్నది ప్రోపగాండా. ఈ ప్రోపగాండా – సమస్యను పక్కదారి పట్టించింది. The purpose of propaganda is to make one set of people forgetting other set of people.

మ .12.00

చాలా మంది వక్తలను చూశాను అధ్యక్షా, కాంపిటీషన్ పెట్టుకున్నట్లున్నారు . మంత్రుల గతి ఏమవుతుందో నాకు తెలియదు గానీ, కొత్త మంత్రిత్వం కోసం వక్తృత్వపు పోటీ జరుగుతోంది అధ్యక్షా, ఇంతకంటే ఏమీ చెప్పలేను .

(అంతరాయం )

ఎవరి సంప్రదాయమో ప్రజలు చూస్తున్నారు పోలీసు ఫైరింగ్ జరిగి సామాన్య మానవుడు చనిపోతే, దానికి అపహాస్యం పాలు చేసేవిధంగా చర్చ జరుగుతోందంటే, ఇది ఎవరి సంప్రదాయమో ఒకసారి అర్థం చేసుకోండి . అది మీ విజ్ఞతకే వదిలివేస్తున్నాను . ఇంకొక మాట చెప్పాలంటే మీపైన సత్యమేవ జయతే అని వుంది పాపం ఈ శాసనసభలో సత్యంవద, ధర్మంచర అన్నారు మమ్ములను మాత్రం ఈ అపర గాంధీల నుండి రక్షించండి మహానుభావా అని మిమ్ములను కోరుతున్నాను .

నిజంగా అమాయకులు బలయ్యారు. అయాయకులు చనిపోయిన దానిమీద చర్చ జరగాల్సిన దాని బదులు ప్రక్కకు మళ్లించడం ఎంతవరకు సమంజసమో, ప్రజలు ఒకసారి చూస్తున్నారు అర్థం చేసుకోండి, మీరు ఏవిధంగా మాట్లాడారో ? నిన్న కూడా కొన్ని విషయాలు దొర్లినాయి కాబట్టి అప్రస్తుతం అయినా ప్రస్తావించక తప్పదు . ఎందుకంటే, అతివాదులతో మేము చేతులు కలిపామని అన్నారు నేను అడుగుతున్నాను మీప్రభుత్వ పాలసీ ఏమిటని ? ఎవరయితే జనజీవన స్రవంతిలో కలుస్తారో వారందరినీ ఆహ్వానిస్తున్నామన్నదే ప్రభుత పాలసీ అని నాకు గుర్తుంది . నా రిమెంబరెన్స్ బహుశా, ఉపవాస దీక్షలో మర్చిపోతే చెప్పలేను . ఈరోజు ఎవరయితే అండర్‌గ్రౌండ్ యాక్టివిటీస్ చాలించుకొని, జనజీవన స్రవంతిలోకి వచ్చినపుడు ముఖ్యమంత్రిగారు వారిని ఆహ్వానించి అక్కున చేర్చుకొని సహాయసహకారాలు అందించిన విషయం మర్చిపోలేదు . పత్రికలలో చదివాను . ఆహ్వానించారు కూడా అధ్యక్షా, కానీ ఇది ప్రభుత్వ పాలసీ అయితే మరి తుపాకీగొట్టం వదిలి బ్యాలెట్ ద్వారా ప్రజాస్వామ్యాన్ని రక్షించండి అని అన్నారు అది తప్పు అనడంలేదు అయితే మీరు ఆ సంప్రదాయాన్ని మార్చారా, లేక ప్రభుత్వ పాలసీని మార్చారా అని ఈ శాసనసభ ద్వారా అడుగుతున్నాను . ఎవరయితే ఈరోజు నోట్స్‌లో చెప్పారు కొన్ని సంస్థల గురించి చెప్పడం జరిగింది . కొన్ని పార్టీలను మెన్షన్ చేశారు అధ్యక్షా, సిపిఎంఎల్, సిపిఎంఎల్ (జనశక్తి ), ఎంసిపి ఐ, సిపి ఐ (ఎంఎల్ ) (లిబరేషన్), ఎస్‌యుసి ఐఅండ్ ఎంఎల్ కమిటీ అని కమిటీల పేర్లు చెప్పారు . ప్రభుత్వం వారి చేతుల్లో ఉంది . జనజీవన స్రవంతిలో లేకుండా, ప్రజాస్వామ్యాన్ని ఎంబరాస్ చేస్తూ, అండర్‌గ్రౌండ్ యాక్టివిటీస్ చేస్తున్న అతివాద సంస్థలయితే తప్పకుండా వారిని ఎందుకు బ్యాన్ చేయలేదు ? నిజంగా అతివాద సంస్థలయితే, బ్యాన్‌చేస్తే, వారితో మేము చేతులు కలిపితే, దానికి మీరు ఏ శిక్ష వేసినా భరిస్తామని ఈ వేదిక ద్వారా తెలియజేస్తున్నాను . నిషేధించనపుడు, ప్రజాస్వామ్యంలో ఏదయినా తప్పు జరిగినపుడు, ఒప్పు జరిగినపుడు గానీ అది వారు తప్పుగా భావించినపుడు, ఇది ప్రజావ్యతిరేకంగా వుంది, చార్జీలుపెంచిన ప్రజా వ్యతిరేకచర్యకు , ప్రపంచబ్యాంకు షరతులకు లోబడి 15 శాతం, 20 శాతం చార్జీలు పెంచారు, ఇది ప్రజలకు భారం అవుతుంది, ఆభారం మోయలేరని ప్రజాస్వామ్యయుతంగా చెప్పుకొనే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని నేను మొన్ననే చెప్పాను . అటువంటి హక్కు ఉన్నపుడు, ప్రజాస్వామ్యాన్ని నమ్మి, ప్రజలలో పాల్గొనండి అని వారిని నెషేధించనపుడు, అటువంటి నిషేధించిన సంస్థలు మరి మాకు కూడా హక్కు ఉందని ప్రదర్శన చేయడంలో తప్పుందా ? తప్పు లేనిది మమ్ములను ఏమ చేయమంటారు ? మేము ఒక పాయింట్ అడిగాము . పెంచిన చార్జీలు ప్రజలు మోయలేకుండా వున్నారు ప్రజలు మోయలేని భారం మీరు మోపాల్సిన అవసరం లేదు ప్రపంచబ్యాంకు షరతులకు లోబడి మోపుతున్నారు, ఇది మోయలేని భారం కాబట్టి రోల్‌బ్యాక్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము . పెంచన రోజు నుండి ఇప్పటివరకు ఉపసంహరించాలన్నదే మా డిమాండు . ఇందులో ఎవరయితే కలిసివస్తారో వారిని కాదనలేము . డిమాండును అంగీకరించి అందరూ పాల్గొన్నప్పుడు అందరూ నిరసన ప్రకటించవచ్చు . వద్దని చెప్పే హక్కు ప్రభుత్వానికి లేదు . అటువంటి సమస్యలు నిరసన ప్రదర్శనతో వస్తే చేతులు కలిపామని సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నం చేయడం తన తప్పిదాన్ని కప్పిపుచ్చుకోవడమే అవుతుంది . వెయ్యి ఎలుకలను తిన్న పిల్లి గంగానదిలో స్నానం చేసి పవిత్రురాలను అయ్యాను అనుకొంటే కాదు పాపపంకిలంలో రక్తసిక్తమైన హస్తాలు మాత్రం మీకు పర్మినెంట్‌గా, శాశ్వతంగా ఉన్నాయి . దీనికి ప్రజలు తప్పకుండా గుణపాఠం చెబుతారని మనవిచేస్తున్నాను .

నేను ఒకటి అడుగుతున్నాను ఈ రోజు మీప్రక్కన మిత్రులు ఉన్నారు ఏ మిత్రులయితే కేంద్రంలో పరిపాలిస్తున్నరో . . .

(అంతరాయం )

రన్నింగ్ కామెంటరీ చాలించి వినండి . ఈ దేశాన్ని పరిపాలిస్తున్న వారికి ఇక్కడ ఉన్న తెలుగుదేశం పార్టీ మద్దతు పలుకుతోంది . వీరి మద్దతులో కేంద్రంలో పరిపాలన చేస్తున్నారు అటువంటి కేంద్రప్రభుత్వం హిజబుల్ సంస్థతో చర్చలకు సంసిద్ధమై చర్చలు జరిపారు అటువంటి మతవాద సంస్థలు, వేర్పాటువాద సంస్థలు, తర దేశాలతో చేతులు కలిపిన వారితో సంప్రదింపుల కోసం, చర్చలు జరుపుతున్నారంటే మేము నిందించము . మరికొన్ని సంస్థలు విద్యుత్‌చార్జీలు పెరిగాయనే వారి వాదన వినిపిస్తుంటే వారితో చేతులు కలుపుతున్నామని అంటే, నిజంగా ఇది రెండు నాల్కల ధోరణి కాదా అని అడుగుతున్నాను . ఈ విధంగా చార్జీలు పెరిగాయని నిరసన ప్రకటించినపుడు చేతులు కలిపామని అంటే, ఈ సమస్యను ప్రక్కదారి పట్టించడం తప్ప మరొకటి కాదని మనవిచేస్తున్నాను . మరొకటి చెబుతున్నాను . పదే పదే ప్రభుత్వం వరదల గురించి ప్రస్తావిస్తున్నది వరద సహాయక చర్యలు చేపట్టడంలో ఏరోజు మాపార్టీ వెనక్కుపోలేదు . మంచిదే . చేపట్టాల్సిందే . వద్దని అనలేదు ఎక్కడయినా మేము అడ్డుపడ్డామా ? కేవలం హాస్టల్లో కూర్చుని మూల నున్న ముసల్ది మాదిరిగా అన్నం తినకుండా నిరాహారదీక్షలో శాసనసభ్యులం కూర్చున్నాము గానీ ఎక్కడకూ పోయి వరద సహాయకచర్యలు అడ్డుకోలేదు . వరద సహాయక చర్యలు అడ్డుకుంటున్నాము అంటే సమాధానం చెప్పాలి . మేము నిరసన ప్రకటించుతూ, హాస్టల్లో కూర్చున్నాము గానీ ఎక్కడా అడ్డు పడలేదు .

మ.12.10

కాని వరద ఎప్పుడు వచ్చిందో ఒకసారి ఆలోచించండి. వరద 23వ తేది రాత్రికో, 24వ తేదీకో వచ్చిందనుకుంటాను. వరదలు వచ్చాయి, ప్రజల ఈతి బాధలను తెలుసుకున్నారు. కాని మేము 18వ తేదీన నిరాహారదీక్షకు కూర్చున్నాము. అంతకు ముందు కూడా ఈ సమస్యపైన ప్రజా సంఘాలు కాని, రైతు సంఘాలు కాని, పార్టీలు కాని ఆందోళన చేస్తున్నారు, మీకు కనపడలేదా? ఏదైనా చర్చించవచ్చు కదా? ఎన్నో రోజుల నుంచి, 70, 80 రోజులుగా ఈ సమస్య ప్రజలలో నలుగుతోంది. ఆ సమస్యను గురించి చర్చించకుండా, ఈ శాసన సభలో ఆ విషయాన్ని చర్చించకుండా, కేవలం ఆ రోజు వచ్చిన సమస్యను పట్టుకుని మాట్లాడుతున్నారే, నిజంగా చిత్తశుద్ధి వుండే మాట్లాడుతున్నారా?

విద్యుచ్ఛక్తి టారిఫ్ పెరిగితే అది ప్రజా సమస్య కాదా? వరదలు ఎంత ప్రాముఖ్యమో, విద్యుచ్ఛక్తి ఛార్జీలు కూడా అంతే ప్రజా ప్రాముఖ్యం కలిగినవి. మరి అప్పుడే అన్ని రోజులుగా ఉద్యమం చేస్తుంటే ఎందుకు పట్టించుకోలేదు? ఫాక్స్ చెరువు గండి పడితే, 3 రాత్రుళ్లు, 4 రాత్రుళ్లు మేల్కొని గండి పూడ్పించామని నిన్న గట్టిగా చెబుతున్నారు. మీరు హెలికాప్టర్‌లో వెళ్లారు, నేను కాదని అనలేదు. కాని మీ ఇంజనీరింగ్ శాఖ ఏమైంది? గండి పడకుండానే చర్య తీసుకోవచ్చు కదా? మీ ఇంజనీరింగ్ శాఖ ఏమైంది? కలెక్టర్ ఏమయ్యారు? రిలీఫ్ కమిషనర్ ఏమయ్యారు? రెవిన్యూ శాఖ ఏమయ్యిందని అడుగుతున్నాను. కేవలం ముఖ్యమంత్రి అక్కడకు వెళ్లి గండి పూడ్పించవలసిన అవసరం ఏముంది, మీరే ఆలోచించండి. ఫాక్స్ చెరువు గండి పూడ్చడానికి రెండు రాత్రుళ్లు, 3 రాత్రుళ్లు నిద్ర లేకుండా మేల్కొని ఆయన వెళ్లి గండి పూడ్పించవలసిన అవసరం ఏముంది? దీనిని 'అడ్మినిస్ట్రేషన్' అనరు, 'ఓవర్ యాక్షన్' అంటారు.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి నవ్వులు. శ్రీ బుచ్చయ్య చౌదరిచే అంతరాయం)

పాపం, ఆ మాత్రం ఆవేశపడుతూ మాట్లాడినా మంత్రి పదవులు రావు అధ్యక్షా.

(తెలుగు దేశం శాసన సభ్యులచే తీవ్ర అంతరాయం)

సర్, ముఖ్యమంత్రిగారు కూడా నిన్న ఎంతో ఆవేదనతోనూ, ఆవేశంతోనూ, 'కనీసం తిండి లేక, ఆశ్రయం లేక తినడానికి ఇన్ని మెతుకులు లేక 2, 3 రాత్రుళ్లుగా బాధ పడుతున్న ప్రజలను చూసి ఆవేశం, ఆవేదన వచ్చాయని' అన్నారు. మేము కాదనలేదు. ఇంత రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగం వుంది, ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు, ఆ బాధ పడే వారికి పట్టెడన్నం పెట్టడానికి ఆ యంత్రాంగం చాలలేదా? ఏమైనా, ఇన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెడుతున్న యంత్రాంగం వారిని ఆదుకోలేకపోయిందా? మేము అడ్డు పడ్డామా? లేదే? లేనప్పుడు ఆ సమస్య గురించి ఇక్కడ ప్రస్థావించవలసిన అవసరం ఏముంది? దాని గురించి కావాలంటే మనం చర్చిద్దాము. ప్రకృతి వైపరీత్యాలలో దెబ్బ తిన్న వారికి సహాయక చర్యలు చేపట్టి ఆదుకోవడంలో స్నేహ హస్తాన్ని అందిస్తాము కాని, చేతులు మాత్రం వెనుకకు ముడవము. మేము అందుకు ఎప్పుడైనా సిద్ధమే. మేము మాకు చేతనైన సహాయం చేయాలని, ఉడతా భక్తిగా ప్రతి ఒక్కరం రు.5,000/- చొప్పున రు.4.50 లక్షలను కలెక్టర్ గారికి అందించాము.

సరే, నేను ఇంకా ఎక్కువ చెబితే నాకు సమయం లేదు కాబట్టి నేను ప్రస్తుత సమస్య గురించి మాట్లాడతాను. అధ్యక్షా, మనం ఈ చర్చలో పోలీసు ఫైరింగ్ ఇస్యూకు వెళ్లేముందు కొన్ని విషయాలను చెప్పక తప్పదు. ఎందుచేతనంటే, ఆ పూర్వాపరాలు చెప్పకపోతే, ఈ చర్చ అసమగ్రంగా వుంటుంది కనుక ఆ పూర్వాపరాలను చెప్పవలసిన అవసరం వుంది. విద్యుత్ ఛార్జీలు పెరిగిన తరువాత చాలా రోజులుగా ప్రొటెస్ట్ జరుగుతోంది. ఛార్జీలు తగ్గించమని రైతు సంఘాలు కాని, ఇంకా అనేక మంది ప్రొటెస్ట్ చేస్తున్నారు. వారిని కర్కశంగా లాఠీ ఛార్జ్ చేసి, పాశవికంగా అణచివేసారు. ఎక్కడైనా వారు పిటిషన్ కూడా ఇవ్వడానికి అరహత లేకుండా చేసారు. మంత్రిగారి దగ్గరకు వెళితే మా కాళ్లకు అడ్డం పడతారని అన్నారు. ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళదామంటే వెళ్లనివ్వలేదు. పోలీసులు అడ్డు పడ్డారు. ఏమైనా అంటే, మేము చేసే కార్యక్రమాలకు అడ్డు పడుతున్నారు, మేము అతివాద సంస్థల మీద యాక్షన్ తీసుకుంటాము కాబట్టి ఆ సూయిసైడల్ స్క్వాడ్స్ మా మీద పడతాయి, శాంతిభద్రతల సమస్య సృష్టిస్తున్నారని హోం మంత్రిగారే అన్నారు. మీరు మంత్రులు, ముఖ్యమంత్రులు కాబట్టి మీ రక్షణ ముఖ్యమని, సామాన్య ప్రజలు టాక్స్ ద్వారా కట్టుకున్న కోట్లాది రూపాయల డబ్బును మీ సెక్యూరిటీ గురించి ఉపయోగించుకుంటే మేము ఏనాడూ ప్రశ్నించలేదు. అంత కాన్వాయ్ వెళుతున్నా కాని మేము ఏనాడూ ప్రశ్నించలేదు.

ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నారు కనుక కొన్ని చర్యలు తీసుకోక తప్పదు, తీసుకున్నపుడు కొన్ని ఇబ్బందులు వస్తాయి. అందుకే రాజ్యం వీర భోజ్యం కాదు. రాజ్యం చేసినపుడు కొన్ని ఇబ్బందులు వుంటాయి. కనుక కఠినమైన నిర్ణయాలు తీసుకుంటారు. తీసుకున్నపుడు, అంత పోలీసు సెక్యూరిటీని పెట్టుకుని, అంత ప్రజాధనాన్ని ఖర్చు పెట్టినా మేము ప్రశ్నించలేదు. కాని ఎవరో ప్రజాస్వామ్య ప్రియులు ఛార్జీలు పెరిగాయని పిటిషన్ ఇవ్వడానికి మీ దగ్గరకు వస్తే లాఠీలతో బాదారు. వారి ఉక్రోషం ఏవిధంగా వుంటుందో ఒకసారి ఆలోచించండి. కనీసం వారికి మాట్లాడడానికి హక్కు ఇచ్చి వుంటే మాట్లాడేవారు. కనీసం మాట్లాడకుండా లాఠీలతో బాది, రోడ్డు మీద రక్తాలు పారేలా చేసారు. పాపం, కమ్యూనిస్టులను, ఇంటా, బయటా, వారి మూగ రోదనను మీరు పట్టించుకోలేదు. మిమ్మల్ని అధికారంలోకి తీసుకురావడానికి భుజస్కంధాలపై వేసుకుని మోసారు. అటువంటి కమ్యూనిస్టు సోదరుల గురించి ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటలను

చెబుతున్నాను. 20-6-2000 నాడు సి.ఎం .గారు 'పేలని తుపాకులు' అన్నారు. ఇది పుండు మీద కారం చల్లినట్లు లేదా? 21-6-2000 నాడు 'కడివెడు పాలల్లో విషం బొట్టు వేస్తే ఏమి జరుగుతుందో మీకు తెలుసు, వారే కమ్యూనిస్టులు' అన్నారు. మళ్లీ అదే రోజు 'వారి మెదళ్లు కలుషితం, నరనరానా నెగెటివిటీ పెరిగింది, వారు బాగు పడరు, బాగుపడనివ్వరు' అని మెదక్‌లో చెప్పారు. 'వారు కాలం చెల్లిన పార్టీ వారై వుంటారు' అని 21-6-2000 నాడు చెప్పారు. 'పనీ, పాటా లేని కమ్యూనిస్టులు' అని 28-6-2000 వ తేదీన చెప్పారు.

అధ్యక్షా, నేను పూర్వాపరాలు చెబుతున్నాను. నేను పోలీసు ఫైరింగ్ విషయానికి వస్తున్నాను. అధ్యక్షా, మీరు నన్ను గమనించే వుంటారు. నేను ఆ సబ్జక్ట్‌ను ఒదిలిపెట్టి వెళ్లిపోయేవాడిని కాదు. నేను పూర్వాపరాలు చెప్పకపోతే కనుక నేను న్యాయం చేసిన వాడిని కాదు కాబట్టి నేను చెబుతున్నాను. ఈ విధంగా కమ్యూనిస్టులను బాగా రెచ్చగొట్టి, రెచ్చగొట్టి పెట్టారు.
మ. 12.20

మేము సాధుపుంగవులమని, పోలీసులంటే బెదిరిపోతామని, మూడు**వేల** మందే వచ్చారని వారే చెప్పారు. సంతోషం. సాధుపుంగవులం, పోలీసులను చూస్తే బెదిరిపోయేవారం. అటువంటి వారం మూడు వేల మందిమి కాకపోతే ఎంతమందిమి వస్తాము. అటువంటి మమ్మల్ని పట్టుకొని రోడ్డుపై బాదారు. శాసనసభ్యులమనీ, ప్రజాప్రతినిధులమనీ తలంచి ఏదో శాసనసభకి వచ్చి, స్వేచ్ఛగా అన్ని విషయాలపై చెప్పుకొందామని ఉబలాటపడి వస్తే, పోలీసుల భయం ఉండదని అనుకొంటే మాకు ఇక్కడ మాట్లాడడానికి మైకులు ఇవ్వరు. పెంచిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని మా వాదన వినిపించుదామంటే మైకులు ఇవ్వకపోతే ఎట్లా ?

(అంతరాయం)

పార్లమెంట్‌లో ఒక బిల్లుపై ప్రతిపక్ష సభ్యులు ( రెకగ్నైజ్డ్ అపోజిషన్ కూడా కాదు ) వాకౌట్ చేస్తే, పండిత జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాన మంత్రిగా ఉండి ప్రతిపక్షం లేకుండా బిల్లు పాస్ చేసుకోవడం మంచిది కాదని, హౌజ్‌ని అడ్జర్న్ చేయించేసి వీరిని పిలిపించి, సమస్యపైన వారితో చర్చించి సామరస్యపూర్వకంగా ఆ బిల్లుని ఇంట్రడ్యూస్ చేసుకొని పాస్ చేసుకొన్నారు. కేవలం వాకౌట్ చేస్తేనే ఆ విధంగా వారు ప్రవర్తించారు. ఇక్కడ మేము మైక్ ఇవ్వమని అడిగితే ఇవ్వరు. మైక్ గురించి పోడియం వద్దకు వెళ్లి గంటల తరబడి మా కంఠం ఊడిపోయే విధంగా మాట్లాడితే తప్ప మైక్ ఇవ్వరు. అటువంటి సందర్భాలలో మా బాణి వినిపించడానికి పోడియం దగ్గరకు రాక తప్పడం లేదు. మమ్మల్ని ఈ సభ నుండి మూడు రోజుల పాటు సస్పెండ్ చేశారు. కనీసం స్పీకర్ గారైనా వచ్చి మాతో మాట్లాడతారని అనుకొన్నాము. మీ కస్టడీలో ఉన్నాము. మమ్మల్ని రక్షించాల్సిన వారు మీరు. మీరొచ్చి నచ్చ చెపుతారని అనుకొంటే ఇక్కడ నుండి మమ్మల్ని విసిరేశారు. ఒకటవ వార్నింగ్ అని, రెండవ వార్నింగ్ అనీ అన్నారు. శాసనసభ్యులకు వార్నింగ్ ఇవ్వడానికి, మేమేమైనా వీధి రౌడీలమా? కాదు. మీరు పోలీసులా కాదు వార్నింగ్ ఇవ్వడానికి, కనీసం మర్యాదైనా, కర్టెసీ అయినా ఉండక్కరలేదా? ఇక్కడ ఉన్నప్పటికీ కేవలం అధికారంతో చెప్పారు. ఇక్కడ నుండి ఎత్తి పారేశారు. మేము నిరాహార దీక్ష చేశాము. నిరాహారదీక్ష చేసినప్పుడు కనీసం ఒక్కసారైనా చర్చలకు పిలిచారా ? చర్చలకు పిలిపించలేదు. మిత్రులు (***బి.జె.పి.వారు***) వచ్చారు. వారితో మేము, ప్రభుత్వం చర్చలకు సిద్ధం అని చెప్పాము. వరదలు వచ్చాయని సమస్యను ప్రక్కదారి పట్టించవచ్చనుకొన్నారు. మేము రాళ్లు, రప్పలు వేయలేదు. నిద్రాహారాలు మాని సత్యాగ్రహాన్ని చేస్తే తప్పని అంటున్నారు. ఒక్కపూట అన్నం తినకుండా ఉంటే పరిస్థితి ఎట్లా ఉంటుందో అర్థం చేసుకోవాలి. అన్ని సౌకర్యాలు వదిలి మేము చాపపై పడుకొన్నాము. 7 రోజులు నేను చాపపై పడుకొన్నాను. వర్షం వచ్చి తడిస్తే అప్పుడు పక్కపై పడుకొన్నాము. ఇది శ్యాక్రిఫైజ్ కాదా ? అని అడుగుతున్నాను. పిల్లవాడు ఒక్కపూట అన్నం తినకపోతే ఎంత బాధపడతామో, ఎంత కనికరం కల్గుతుందో అర్థం చేసుకోండి. మీరు అప్పుడైనా వచ్చి మాతో మాట్లాడి ఉండవచ్చు కదా. మిత్రులు

(***బి.జె.పి.వారు***) వచ్చి అడిగారు. మీరు మాత్రం చర్చలకు పిలిపించలేదు. గాంధీ గారి గురించి ప్రొద్దున లేచినప్పటి నుండి మాట్లాడుతుంటారు. పుస్తకాలు కావాలంటే ఇస్తాను.

(అంతరాయం)

ఆ పుస్తకంలో వ్రాసిన మాటలు చెపుతాను. I am not burdened this note with an examination of the circumstances under which fasting may be resorted........మాకేమీ ట్రెయినింగ్ ఇవ్వలేదు. టిఫిన్లు కూడా సరిగా తినని వాళ్లం చాలా మందిమి ఉన్నాము. అయినా అట్లాగే కూర్చొన్నాము. Non-violence in its positive aspect is a benevolence అని అన్నారు, కనీసం లవ్ అనైనా అనలేదు. Greatest forces because of the limitless........... (Interruptions) it affords for self-suffering without causing or intending any physical or material injury to the wrong-doer. ఇటువంటి ప్రసంగాలు చాలా ఉన్నాయి. ఇక్కడ చెప్పాలంటే సమయం సరిపోదు.

ఛైర్మన్ :- గాంధీ గారు సత్యాగ్రహం అడ్వొకేట్ చేసినప్పుడు, అప్పుడున్న ప్రభుత్వం లెజిస్లేచర్‌కి రెస్పాన్సిబుల్‌గా ఉండేది కాదు. ఈ ప్రభుత్వానికి ఈ లెజిస్లేచర్‌రి రెస్పాన్సిబిలిటీగా ఉంది. నమ్ముతారు కదా.

( అంతరాయం )

డా. ఎం.వి. మైసూరారెడ్డి :- అధ్యక్షా, అప్పుడు వాకౌట్‌కే అంత బాధపడితే, నేడు ఇక్కడ బయటకు ఎత్తేస్తున్నారు. ఏదో క్షణికావేశంలో చెపితే, వాళ్లైనా చెప్పవచ్చు కదా. మూడు రోజుల పాటు సస్పెండ్ చేశారు.

ఛైర్మన్ :- మీరు కానీయండి.

డా. ఎం.వి. మైసూరారెడ్డి :- నాకు మరో పది నిమిషాలు మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి.

SRI ASADUDDIN OWAISI: Mr. Chairman, Sir, we don't know what is the fate of the Hon'ble Deputy Speaker. I request that you should be made Hon'ble Deputy Speaker.

CHAIRMAN: No, No, I am very happy like this only.

డా. ఎం.వి. మైసూరారెడ్డి :- గతంలోఅనేక సమస్యలపై ఆల్ పార్టీ మీటింగ్స్ పెట్టారు. ఈ సమస్యపై మీరెందుకు ఆల్ పార్టీ మీటింగ్‌కి పిలవలేదని అడుగుతున్నాను. '***ఛలో అసెంబ్లీ***' ప్రదర్శనపై ఆఖరు నిమిషం వరకు హోం మంత్రి గారు ఆల్ పార్టీ మీటింగ్ పెట్టలేదు. పోలీసు కమీషనర్ గారు '***ఛలో అసెంబ్లీ***' సందర్భంగా ఒక్కర్ని రానివ్వమని నిషేధాజ్ఞలు విధించారు. నలుగురికంటే ఎక్కువ మంది గుమిగూడడానికి వీలు లేదన్నారు. శాంతి భద్రతలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు. ఆ విషయమై మేమేమీ అనలేదు. దీనికి చట్టం ఉంది. చట్టాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది. మీరు నిషేధించారు, మేము కాదనలేదు. రాష్ట్రం లోని పలుచోట్ల ప్రజలను '***ఛలో అసెంబ్లీ***' కి రానీయకుండా రైళ్లలో ప్రయాణానికి టికెట్స్ తీసుకొన్న వారిని దించేశారు. బస్ పర్మిట్లను రద్దు చేశారు. నెల్లూరు టౌన్‌లో రైల్వే స్టేషనుపై రాళ్లు వేశారు. కావాలంటే చూసుకోండి.

మ.12.30

కేసు పెడతాము అంటున్నారు. ఎస్.పి. ని పిలిపించారు. అయ్యా, మీరు ఎవరూ పాల్గొనడానికి లేదని, అన్ని పార్టీల వారినీ పిలిపించి చెప్పారు. గ్రామ లెవల్లో, పోలీసు స్టేషన్స్‌లో కూడా ఎస్.ఐ లను పిలిపించి చెప్పారు. అక్కడ నుండి ఎవరైనా వెళ్లినట్లయితే తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వుంటుందని చెప్పారు. ముందుగా పర్మిట్లు క్యాన్సిల్ చేశారు. అన్నిచోట్లా లారీలను, జీపులను పోనీయమన్నారు. పెండ్లి కార్లలో వచ్చినవారే తప్ప , అంతకు మించి ఎవరూ రాలేదు. రాత్రి 11 గంటలు, 12 గంటలవరకూ అన్ని పోలీసు స్టేషన్స్ లిమిట్స్‌లోనూ, అన్ని జిల్లా కేంద్రాలలోనూ, పట్టణాలలోనూ ప్రజానీకం ఒక్కరు కూడా లేకుండా, పిట్టలను దిగ్బంధం చేసినట్లు, జనాలను దిగ్బంధం చేశారు. ఆరోజే పిలిపించారు, ఆరోజే చేశారు. కానీ మేము ఎవరం కూడా వచ్చి మాట్లాడతామని అనలేదు. హోం మంత్రిగారిని గానీ, ఇంక ఎవరిని గానీ కలవలేదు. నాకు తెలిసినంత వరకూ మా పార్టీ నాయకులు గాని, వామ పక్షాలవారు గానీ, ఎవరం కూడా హోం మినిస్టరు గారిని కలవలేదు. మాకు పర్మిషను యివ్వమనీ అడగలేదు. హోం మంత్రి గారే మా పార్టీ నాయకునికి ఫోన్ చేసి, అయ్యా, రండి అని చర్చలకు పిలిచారు. మేము నిషేధాజ్ఞలు వున్నాయని అన్నాము. '' అవి కమీషనరు విధించారు, మనం మనం మాట్లాడుకుందాము రండి.''అని వారు పిలిపించారు. హోం మంత్రి గారు సభలోనే వున్నారు. ఇది వాస్తవం అవునా కాదా అన్న దానిని గూర్చి హోం మంత్రి గారిని చెప్పమనండి. When the leaders of these political parties complained that their activists were being prevented from going to Hyderabad ; on the assurance given by the political party leaders who met the Home Minister that the rally would be organised in a very peaceful and orderly manner, the Government decided to allow the public meeting at BJR Statue. అధ్యక్షా, మా అఫిషియల్ స్పోక్స్‌మన్ రోశయ్య గారికి ప్రత్యేకంగా ఒక ఉత్తరం రాశారు. It was stated in the letter that.... " yours being a reputed political party, I need not mention that the protest will be as per democratic norms without creating any public disorder".... ఆయనకు ఆయన చెప్పుకున్నారు. దీనిని బట్టి అర్థం, పొలిటికల్ పార్టీలు వారికి హామీలు యిచ్చినట్లు ఎక్కడయినా వుందా? ఎక్కడా లేదు. హోం మంత్రిగారు, ఈ పొలిటికల్ పార్టీలను ఎందుకు పిలిపించడం జరిగింది అంటే , కేవలం కుట్ర పన్నడానికేననీ, తప్పకుండా వారు కుట్ర పన్నడం జరిగిందని, మనవి చేస్తున్నాను. ఎప్పుడయితే కమీషనరు శాంతి భద్రతల దృష్ట్యా 144 వ సెక్షను పెట్టి, నిషేధాజ్ఞలను పెట్టారో, అవి పెట్టిన తరువాత, ఈ విధంగా చర్చలకు పిలిపించి, ఆ చర్చలలో బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద పర్మిషను యిస్తున్నామని, 27.8.2000 నాడు రాత్రి 11, 12 గంటల ప్రాంతంలో చెప్పారు. కావాలంటే చూడండి. (కవరులో నుండి ఒక కాగితం తీసి సభాపతికి తమ స్థానం నుంచే చూపించేరు.) అంటే అన్ని విధాలా ప్రజలెవరూ రాకుండా చేసి, ప్రివెంట్‌చేసి, వచ్చిన వారందరినీ , అక్కడ గుమిగూడేలా చేసి, వారి మీద కాల్పులు జరపాలన్న ఉద్దేశ్యంతోనే ఈ విధంగా చేశారు. కేవలం ఒక కుట్ర పన్ని అందరినీ భయభ్రాంతులను చేయాలని, ఎవరైతే విద్యుత్ చార్జీలు పెరిగాయని ఆందోళన చేస్తున్నారో, వారిని భయపెట్టాలనీ, గుణపాఠం నేర్పాలనీ, యిక మీదట ఈ విషయమై వారంతా మాట్లాడకుండా వుండేట్లు చేయాలన్న ఉద్దేశ్యంతోను, అలాగే ఇకపై వారికి అడుగులకు మడుగులొత్తాలన్న ఉద్దేశ్యంతోను ఈ విధంగా యిక్కడికి పిలిపించారు. నిషేధాజ్ఞలు విధించి వుంటే ఈ ఘోరకలి జరిగి వుండేది కాదని నేను తెలియజేస్తున్నాను. హోం మంత్రి ఈ నిషేధాజ్ఞలను తొలగిస్తూ బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద పర్మిషను యిచ్చి, ఈ ఘోరకలిని సృష్టించారు. నిజంగా ఇది హోం మంత్రి గారు చేసిన కుట్రే, కనుక దానికి ఆయన నైతిక బాధ్యత వహించి, రాజీనామా చేయాలని కోరుతున్నాను.

(అంతరాయం)

If the Home Minister had convened the All Party Meeting at the behest of the Chief Minister, then the Chief Minister should resign. అది వారూ, వారూ తేల్చుకోవలసిన సమస్య. నేను ప్రూవ్ చేయలేను. ఎందుకంటే ముఖ్యమంత్రి గారు రాజీనామా చేస్తే, ఆ స్థలం ఖాళీ అవుతుంది, దేవేందర్ గౌడ్ గారు దానిని ఆక్యుపై చేస్తారు. మరి దేవేందర్ గౌడ్ గారు రాజీనామా చేస్తే ఆ స్థలంలో ఇంకొకరు రావచ్చు. వక్రపు పోటీలో ఎవరు నెగ్గుతారో వారు రావచ్చు. కానీ నిజానికి ఇది చాలా అన్యాయం . దుర్మార్గపు ఆలోచన ఎప్పుడయితే వుందో అప్పుడే వారు , ఈ ఆల్ పార్టీ మీటింగు పెట్టి ప్రజలను తప్పు తోవ

పట్టించారు. పిట్టలను కాల్చినట్లు కాల్చి, వారిని భయ భ్రాంతులను చేయాలన్న ధోరణిలో ఈ పన్నాగం పన్నారని తెలియజేస్తున్నాను. సుధాకర రెడ్డి, గుమ్మడి నర్సయ్య మీద వాళ్లు కేసులు పెడుతూ, ఎఫ్.ఐ.ఆర్ .లో యిలా యిచ్చారు. Someone from the mob fired at police due to which one APSEB H.C., Mr.Khaiser Ali, got serious inujuries. At this juncture, police opened fire to disburse the the mob in self-defence and to save the Government and public property. నిజానికి నాకు కమీషనరు గారి మీద చాలా గౌరవం వుంది. పోలీసులు ఎదురుగా గురిపెడతారు. మరి ప్రక్కనున్న పోలీసు కానిస్టేబులుకు దెబ్బెలా తగిలిందండీ? వారు గురి ఎవరి మీద పెట్టారు? అంటే గురి లేని పోలీసులను పెట్టారా? ట్రైనింగు లేని వారిని పెట్టారా? ఎందుకంటే ప్రజలను ఎవరిని కాల్చినా సరిపోతుందనీ, వారిని పిట్టలను కాల్చినట్లు కాల్చవచ్చనీ పెట్టారా? దీని మీద ఎంక్వయిరీ జరపాలి. ఎఫ్.ఐ.ఆర్.ని బట్టి పోలీసులు ఫైర్ ఓపెన్ చేశారు, ఆ ఫైరింగ్‌లో ప్రక్కనున్న పోలీసుకు దెబ్బతగిలిందంటే అది తప్పకుండా, మిస్ ఫైరింగే కదా? అందువల్లనే ప్రక్కనున్న పోలీసుకు దెబ్బతగిలింది.

లేకపోతే ఆ పోలీసును కాల్చి జనాలపై కాల్పులు జరపడానికి ఈ విధంగా వీరు పన్నాగం పన్నారని ఇది తెలియజేస్తున్నది.

(అంతరాయం)

టెక్నికాలిటీ స్ తెలియకుండా ఊరికే మాట్లాడటం కాదు. మీరు కాదు జవాబు చెప్పడం . హోం మంత్రిగారు , ముఖ్య మంత్రిగారు సమాధానం చెప్పాలి. నేను కూడా హోం మినిస్టరుగా చేశాను. పోలీసులంటే నాకు గౌరవం వుంది. ఆ డిపార్టుమెంటును రక్షించవలసిన బాధ్యత వుంది. నాకు తెలుసు వాళ్లకు మెంటల్ స్ట్రెయిన్ వుంటుంది. ఇక్కడ ఎక్కడా కూడా పోలీసు ఉన్నతాధికారులు పోలీసు ఫైరింగుకు ఆర్డరు చేసినట్లు కనపడటం లేదు. కేవలం పోలీసుల తుపాకులు గుంజుకున్నారని, వారు విచక్షణా రహితంగా, కాల్పులు జరిపారని ఎఫ్.ఐ.ఆర్.లో వుంది.

(అంతరాయం )

నాకు ఎవరూ చెప్పనక్కరలేదు. నేను ఇన్వెస్టిగేట్ చేయడానికి నాకు అధికార పత్రాలు లేవు. కనుక నేను ఇన్వెస్టిగేట్ చేయలేను. వాళ్లు యిచ్చిన ఎఫ్.ఐ.ఆర్ లోనే తుపాకి గుంజుకున్నారని, కాల్పులు జరిపామని అన్నారు తప్ప, శాంతి భద్రతలను రక్షించలేకపోయి తాము కాల్పులు జరిపామని చెప్పలేదు.

మ.12.40

మర్చిపోయి కాల్పులు జరిపి మరలా వాటర్ క్యానన్స్ ఉపయోగించామని, తరువాత లాఠీ చార్జీ చేశామని నిన్న ''ఈనాడు'' పేపర్లో ఒక కార్టూన్ వచ్చింది. నేను 'తేజా' టివిలో చూశాను , అక్షరాల అదే చేశారు. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్సు, ప్యారా మిలటరీ ఫోర్సు అక్కడ ఉంచినప్పుడు సివిల్ ఆఫీసర్సు ఉండి వాళ్లను కమాండు చేయవలసింది పోయి తుపాకి గుంజుకొన్నారని, కాల్పులు జరిపారని ఎఫ్ .ఐ .ఆర్‌లో చెప్పారంటే ఏమనాలో నాకర్థంకావటంలేదు. కాల్పులు జరపమని పై అధికారులు ఆదేశాలు ఇచ్చినట్టు ఎక్కడ కనబడడం లేదు. అంటే పోలీసులు వాళ్లకు వాళ్లే విచక్షణారహితంగా కాల్పులు జరిపారని తెలుస్తోంది. ముఖ్యమంత్రిగారు ఇందులో తీవ్రవాదులు ఉన్నారని రోజూ చెబుతున్నారు . పోలీసులను భయపెట్టారేమో, వాళ్ల మోరల్స్ దెబ్బతిని పోయాయేమో నాకు తెలియదు. రాళ్లు వేస్తావుంటే పోలీసులు పరిగెత్తడం టీవు క్లిప్పింగుల్లో చూశాను. ఇంతకంటే ఘోరమైన చర్య పోలీసు చరిత్రలో జరిగిఉండదని నేను మనవి చేస్తున్నాను. రాళ్లు వేసేప్పుడు ప్రొటెక్టు చేసుకొనే దానికి వాళ్ల దగ్గర తడికలు ఉన్నాయి, ఐరన్‌రాడ్ లాఠీలు ఉన్నాయి. అటువంటివి కూడా దగ్గర ఉంచుకుని పరిగెత్తుకుపోయారు. ఇద్దరు పిల్లలు బ్యాంకును లూటీ చేయబోయారని చెప్పారు . నేను హాస్టల్లో నిలబడి చూశాను ఇద్దరు పిల్లలు దారినపోతూ రెండు రాళ్లు విసిరిపోయారు . 20మంది పోలీసులు ఉండి పారిపోయి గోడలు చాటున దాక్కున్నారు. ఆ డిపార్టుమెంటులో హోం మంత్రిగారు

పనిచేస్తున్నారు అంటే నిజంగా సిగ్గుగా వుంది. ప్రభుత్వ ఆధ్వర్యంలో, రాజకీయ దక్షత లేనికారణంగా ప్రభుత్వ యంత్రాంగం ఎంత ఆత్మస్థైర్యం కోల్పోయిందో ఒకసారి అర్ధం చేసుకోండని నేను కోరుతున్నాను. ఇవాళ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా అతివాదులు ఉన్నారు, అతివాదులు ఉన్నారు అంటూ వారం రోజుల నుంచి వాళ్లను బెదిరించి భయపెట్టారు, ఆందోళనకు గురిచేశారు. అందుకనే పోలీసు వాళ్లు పాపం రాళ్లను చూసి నక్సలైట్స్ వేసే బాంబులు అనుకొని బెదిరిపోతున్నారు, ముందుకు కదలడం లేదు. అంతగా వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీశారు. ప్రజలను రక్షించవలసిన ముఖ్యమంత్రిగారు శాంతి భద్రతలు కాపాడవలసిన పోలీస్‌ఫోర్సుకు అధైర్యాన్ని, పిరికి తనాన్ని నూరిపోసి వారి ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసే విధంగా చేశారు.

గాయపడిన వారిని చూడటానికి మేము పోతుంటే ఎక్కడ చూసినా రాళ్లు కుప్పలు, కుప్పలుగా ఉన్నాయి. మీ ఇంటలిజన్స్ డిపార్టుమెంటు ఏమి చేస్తోంది? ఇందిరాపార్కు నుంచి బయలుదేరి రాళ్లు పట్టుకొని వస్తున్నారో, ఏమి పట్టుకొని వస్తున్నారో తెలుసుకోలేరా? మీ ఇంటలిజన్స్ డిపార్టుమెంటు ఫెయిల్యూర్ అయినదా అని నేను అడుగుతున్నాను. కేవలం రాజకీయంగా మీ అడుగులకు మడుగులువత్తేందుకే ఇంటలిజన్స్ డిపార్టుమెంటు ఉందా లేక శాంతి భద్రతలు కాపాడేందుకు ఇంటలిజన్స్ డిపార్టుమెంటు ఉందా అని నేను అడుగుతున్నాను. ఆందోళనకారులు రాళ్లురప్పలు పట్టుకొని వస్తుంటే ముందే జాగ్రత్తపడమని చెప్పాల్సిన అవసరం లేదా అని నేను అడుగుతున్నాను. ప్రొసెషన్‌ను ఫ్లైఓవర్ మీద ఎందుకు ఎలౌచేశారు? క్రింద నుంచి ఇక్కడకు వచ్చేదారి వుంది కదా, ఇది మీయొక్క ఇంటలిజన్స్ డిపార్టుమెంటు ఫెయిల్యూర్ కాదా? ప్రభుత్వంయొక్క అసమర్ధత కాదా అని చెప్పి నేను అడుగుతున్నాను. ప్రభుత్వంయొక్క అసమర్ధత వల్లనే ఆ రోజు చాలా మంది అమాయకులు బలైపోయారు.

చలో అసెంబ్లీ కార్యక్రమానికి అటెండ్ అయ్యేవారిని ఫ్లైఓవర్‌పై ఎందుకు ఎలౌచేశారు.? మా పార్టీ లీడర్‌ను లాఠీతోను, రబ్బరుతోను కొడితే తల పగులదా, ఒకసారి ఆలోచన చేసుకోండి? ఐరన్‌రాడ్‌తో కొట్టారు కాబట్టే తలపగిలి, ఎముక చిట్లి రక్తం బయటకు వచ్చింది. రామకృష్ణ అనే వ్యక్తి చావుబ్రతుకుల మధ్య కొట్టుమిట్లాడుతున్నాడు. ఈరోజో రేపో చనిపోవచ్చు. దీనినిబట్టి అతనిని లాఠీలతో కొట్టారా లేక ఐరన్‌రాడ్స్‌తో కొట్టారా అని నేను అడుగుతున్నాను. వారు తెలుగుసేన వారని మా మిత్రులు అన్నారు. హాస్టల్‌లో ఉన్నప్పుడు నేను చూశాను. అక్కడ సివిల్‌డ్రస్‌లో ఉన్న వాళ్లు చాలామంది హెల్‌మెట్స్ పెట్టుకొన్నవాళ్లు ఉన్నారు, లాఠీలు తీసుకొని వచ్చారు, ఐరన్‌రాడ్సు తీసుకొని వచ్చారు. వాళ్లను పోలీసులు అమకోవాలా? రౌడీలు అనుకోవాలా? తెలుగుసేనవారు అనుకోవాలా? నిజంగా పోలీసులు అయితే పోలీసు డ్రస్‌లో ఎందుకు రాలేదు. వాళ్లు రౌడీలో, పోలీసులో మాకెలా తెలుస్తుంది? పోలీసులు మఫ్టిలో ఉన్నచో ఆవిషయం మాకు ఎలా తెలుస్తుంది? రౌడీలు అనుకొనేవారమో, ఎవరు అనుకొనేవారము. మఫ్టీలో పంపించవచ్చునా? డ్రస్ వేసుకోవాలి, శాంతిభద్రతలు కాపాడవలసిన పోలీసులు ఈ పని చేయవలసింది కాదు. మఫ్టీ డ్రస్‌లో ఎవరు రమ్మన్నారు? వారు ఎవరని తెలుస్తుంది? విష్ణువర్ధనరెడ్డి అనే అతనికి గుండెలో నుంచి గుండుదూరి బయటకు వెళ్లిపోయింది. మాన్యువల్ ప్రకారం గుండెలో కాల్చకూడదు, కాళ్లపైన కాల్చాలని శ్రీ కోడెల శివప్రసాదరావుగారు చెప్పారు. అటువంటిది గుండెలో కాల్చారు, నిజంగా ఇది తప్పుకాదేమో ఒకసారి ఆలోచన చేసుకోమని చెబుతున్నాను. ఇవి అన్నీ చేసి ఈరోజు తప్పు కాదని ఎట్లా అనుకొంటారు? గతంలో మెడికల్ కాలేజెస్, ఇంజనీరింగ్ కాలేజీలకు పర్మిషన్ ఇచ్చినప్పుడు అందుకు నిరసనగా జగజీవన్‌రామ్ విగ్రహం దగ్గర ప్రదర్శన నిర్వహించినప్పుడు లాఠీ చార్జ్ జరగలేదే?

డా .కోడెల శివప్రసాదరావు (నర్సరావుపేట): అధ్యక్షా, గౌరవ సభ్యులు మైసూరారెడ్డిగారు గుండెల దగ్గర కాల్చకూడదని చెప్పి నన్ను కోట్ చేశారు. వారు హోం మంత్రిగా పనిచేశారు. నాకు హోం మంత్రిగా ఒకటిన్నర సంవత్సరం పనిచేసిన అనుభవం ఉన్నది. గుండెదగ్గర కాల్చకూడదు. నిజమైన ఉద్యమం నిర్వహించేవారు యుద్ధంలో పోరాడినట్లు పోరాడాలి. అట్లాకాకుండా వేటకుక్కలను ఉసిగొల్పినట్లు ఉసికొల్పి రాళ్లు, కర్రలు తీసుకొచ్చి పోలీసులను కొట్టారు . చరిత్రలో పోలీసులు పారిపోయిన సంఘటన మొట్టమొదటిసారిగా చూశానని చెప్పారు. ఆయుధాలు దగ్గర ఉండి కూడా కాల్చకుండా ఎంతో సంయమనం పాటిస్తే తప్ప పారిపోయేటటువంటి పరిస్థితి పోలీసులకు రాదు. ఆ పనే వారు చేశారు. బాధ్యతగా ఉండవలసిన

నాయకులు ముందు ఉండకుండా ఉసిగొల్పి వెనక్కు వెళ్లారు. నిజంగా గెరిల్లా వార్‌ఫేర్‌లాగా పోలీసులపై నలుప్రక్కలనుండి, ఫ్లై ఓవర్‌పైన, ఎదురుగా రెండు ప్రక్కలా పోలీసులను చుట్టుముట్టిన చేసిన సంఘటన ఇది. మహిళా పోలీసుల హాహాకారాలు టి.వి.ల్లో చూశాము. ఆ రకమైన పరిస్థితుల్లో ప్రాణాలపైకి వచ్చింది కాబట్టి, ఎదురు తమను చంపుతారని అనుమానం వచ్చింది కాబట్టి ఎక్కడ కాల్చినా తప్పులేదని నా అభిప్రాయం.

మ.12.50

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: సర్, రాజీవ్‌గాంధీగారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు పర్మిషన్ లేనప్పటికీ మంత్రులు వెళ్లి ఢిల్లీలో ధర్నాచేశారు. నిషేధాజ్ఞలు ఉన్నప్పటికీ ధర్నాచేశారు. కాని అక్కడ లాఠీఛార్జీ జరగలేదు. 1988లో ఇది జరిగింది. నేను ఇంకొకటి చెబుతాను అధ్యక్షా.

శ్రీ టి. సీతారాం: ఆరోజున ఢిల్లీలో ప్రదర్శన జరిపిన వారిలో నేను కూడా ఉన్నాను, మేమందరం వెళ్లాము. అనుమతి కోసం ముందు అడిగాము. బాధ్యత కలిగిన వ్యక్తులం మీవద్దకు వస్తున్నాము, రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులందరూ మిమ్మల్ని కలవటానికి, విజ్ఞాపనపత్రాలు ఇచ్చి ఈ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్ట్‌లు క్లియర్ చేయటానికి అనుమతి తీసుకునే విషయంలో కలవటానికి వస్తున్నాము కాబట్టి అనుమతి ఇవ్వాలని ఆనాడు మేము ఎంతో సబ్‌మిసివ్‌గా కోరటం జరిగింది. అప్పుడు ఉన్నటువంటి ఉపేంద్రగారు ముందుగావెళ్లి వి.పి. సింగ్‌గారు మొదలైన వారందరితో కలసివెళ్లి ఒక రాష్ట్రం కదలివస్తుంది కాబట్టి అపాయింట్‌మెంట్ ఇవ్వమని కోరినప్పటికీ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. ఆనాడు మేము శాంతియుతంగా వెళ్లటానికి ప్రయత్నం చేసినప్పటికీ మాపై ఆనాడు వాటర్ క్యానన్స్ ఉపయోగించారు, టియర్ గ్యాస్ షెల్స్ వదిలారు, లాఠీఛార్జీ కూడా చేశారు. ఆడ, మగ తేడాలేకుండా కర్కశంగా ఆనాడు జరిపినటువంటి సంఘటనను చరిత్ర ఇంకా మరచిపోలేదు. ఆనాడు ఢిల్లీలో అరెస్ట్‌చేశారు, కేసులు బుక్‌చేశారు. కాని ఈనాడు మీరు మాట్లాడుతున్నారంటే Devils are reciting Vedas అన్నట్లు ఉంది. నిన్న జరిగిన సంఘటనను చూస్తుంటే మనిషి మాంసానికి అలవాటుపడిన పులి కళ్యాణిరాగం తీస్తుంది, ఇక్కడ కళ్యాణిరాగం తీస్తుంది. మీరు కేవలం ఈనాడు ఈ రాష్ట్రాన్ని నెత్తురు పాత్రలో ముంచి అశాంతిని, అలజడిని రెచ్చగొట్టి ప్రభుత్వాన్ని బద్‌నాం చేయాలనేదే కార్యక్రమంగా పెట్టుకుని ఒక పద్ధతి ప్రకార చేస్తున్నారు. మీకు నిజంగా ప్రజా సమస్యలపట్ల నమ్మకం ఉండి ఉంటే మీరు ఇప్పటివరకు ఈ సమస్యను లాగేవారు కారు. ఏ కారణంచేత మేము ఈ నిర్ణయం తీసుకున్నామో మేము ప్రజలకు చెప్పాము, మీరు కూడా దీనిని విడిచిపెట్టాలి. Ultimately, people are the judges. కాని ఈరోజు మీరు ఏమిచేశారు? మీ అలవాటు ప్రకారం, నెత్తురు త్రాగటానికి అలవాటుపడిన మీరు, నిన్న మీరు నిమ్మరసంతో సత్యాగ్రహం విరమించారా? ఇది మీరు కాదా అని నేను అడుగుతున్నాను.

శ్రీ జక్కంపూడి రామ్మోహనరావు: అధ్యక్షా, ఢిల్లీలో జరిగిన ఇన్సిడెంట్ మీద వారు మాట్లాడాలి. మీరు వారిని స్పీచ్ ఇవ్వటానికి ఎలవౌచేశారా? ఇది ఏమిటండి?

శ్రీ టి. సీతారాం: దయచేసి ఈనాడు వాస్తవాలు గ్రహించాలి. ఈ రాష్ట్రంలో ఒక పద్ధతి ప్రకారం, ఒక ప్లాన్ ప్రకారం అశాంతిని రెచ్చగొట్టి ఈనాడు కేవలం అధికారం కావాలని, ముఖ్యమంత్రి కావాలని చేశారు. అధికారం కావాలంటే ఇట్లా కాదు, ప్రజాస్వామ్యయుతంగా ప్రజలమధ్యకు వెళ్లండి, మీ సిద్ధాంతాలు చెప్పండి, ఆవిధంగా అధికారంలోకి రండి.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: సర్, ఇంతవరకు ఎంతోమంది చనిపోయారు. మాకు ఇచ్చిన నోట్‌లో ఎంతమంది చనిపోయారు, గాయపడిన వారి సంఖ్య ఎంత మొదలగు వివరాలు ఈ ప్రభుత్వం ఇవ్వలేకపోయింది.

CHAIRMAN: Mysoora Reddy garu, you have to close. It is 55 minutes since you have started.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: అయిపోయింది అధ్యక్షా.

శ్రీ వై. రామకృష్ణుడు: అధ్యక్షా, హౌస్‌యొక్క టైమ్ అందరికీ సమానంగా పంచాలి. 12 గంటలకు మొదలుపెట్టవలసిన రిప్లై ఇప్పుడు ఒంటిగంట అవుతున్నా స్టార్ట్ కాలేదు. ఒకసారి మాట్లాడిన వారు తీసుకున్న సమయాన్ని గమనిస్తే గౌరవ రాజశేఖర్‌రెడ్డిగారు ఒక గంటా 45 నిమిషాలు మాట్లాడారు, అసదుద్దీన్‌గారు 15 నిమిషాలు మాట్లాడారు, నరసింహయ్యగారు 24 నిమిషాలు మాట్లాడారు, కె. హరీశ్వరరెడ్డిగారు 33 నిమిషాలు మాట్లాడారు. అదేవిధంగా ఇద్దరు, ముగ్గురు మెంబర్స్ మాట్లాడిన తరువాత మైసూరారెడ్డిగారు దగ్గరదగ్గర గంటసేపు నుండి మాట్లాడుతున్నారు. ఆవిధంగా అయితే రిప్లై ఎప్పుడు కావాలి? కనుక టైమ్ ఎలొకేట్ చేయవలసిన అవసరం ఉంది. టైమ్ కేటాయించకపోతే ఒకరిద్దరు సభ్యులు ప్రొద్దుట నుండి సాయంత్రం వరకు మాట్లాడుతూంటారు. మేము మా ఇష్టం వచ్చినట్లు మాట్లాడతాము, ఆవిధంగా మాట్లాడనీయకపోతే వెల్‌లోకి వస్తామువంటి బెదిరింపు కార్యక్రమాలకు దిగటం మంచిది కాదు. కేటాయించిన టైమ్‌లోపల మాట్లాడమని రాజశేఖర్‌రెడ్డిగారికి మనవిచేస్తున్నాను. గంట చెప్పేది 5 నిమిషాల్లో చెప్పవచ్చు. Let us be conscious about the time of the House.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: నేను చాలా కన్‌సైజ్‌గా మాట్లాడుతున్నాను. రెండు నిమిషాల్లో ముగిస్తాను. వార్త పేపర్లో చనిపోయిన ఒక వ్యక్తి ఫోటో ప్రచురించి అతనిని ''ప్రకాశం పంతులు''తో పోల్చారు. ముఖ్యమంత్రిగారు అతను బాలస్వామి అని చెబుతున్నారు. మేము వెరిఫై చేశాము, అతను బాలస్వామి కాదు, కిరణ్‌చందర్, ఎస్.ఎఫ్.ఐ. ఇతను చనిపోలేదు, బ్రతికే ఉన్నాడు. ముఖ్యమంత్రిగా ఉండి, లీడర్ ఆఫ్ ది హౌస్‌గా ఉండి కనీసం వెరిఫై చేయకుండా ఈ ఫోటో బాలస్వామిది అని చెప్పి, ఆయన రౌడీషీటర్ అని ముద్రవేశారు. మేము ఈ ఫోటోను వెరిఫై చేశాము, ఇతను కిరణ్‌చందర్, ఎస్.ఎఫ్.ఐ. జిల్లా కార్యదర్శి. నిన్న జరిగిన సంఘటన అందరం చూశాము. అందులో సి.పి.ఎం., సి.పి.ఐ., కాంగ్రెస్‌వారు మాత్రమే ఉన్నారుగాని తీవ్రవాదులన్నవారు ఎవరూ లేరు. తుపాకీ గొట్టం తెలియదన్న అమాయక చక్రవర్తులు, ప్రజాస్వామ్య వ్యవస్థపట్ల నమ్మకం ఉన్నవారే ఉన్నారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: అపోజిషన్ లీడర్ మాట్లాడినప్పుడు ఒక కార్యకర్త ఈ మాదిరిగా చేశాడంటే అతని పేరుచెప్పి, రౌడీషీటర్ అని చెప్పాను. పేపర్‌ను నేను రిఫర్ చేయలేదు, పేపర్లో చాలా వ్రాస్తారు.

Dr.M.V.MYSOORA REDDY: Sir,

CHAIRMAN: Mysoora Reddy garu, please conclude.

డా. ఎమ్.వి. మైసూరారెడ్డి: ఒకే ఒక్క నిమిషంలో ముగిస్తాను. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతిఒక్కరికీ తమ నిరసన తెలిపే హక్కు ఉంటుంది. ఈ నిరసనను రెచ్చగొట్టడం, తప్పుదారి పట్టించటానికి ప్రయత్నించటం, సమస్యను వక్రీకరించటం జరుగుతోంది. ఏవైతే ఛార్జీలు పెరిగాయని అంటున్నారో అవి ఉపసంహరించమని కోరడం న్యాయం, సమంజసం. ప్రజాస్వామ్య విరుద్ధంగా శాసనసభ గత 5 సంవత్సరాలుగా నడుస్తుంది, ఇప్పుడు కూడా అంతే నడవాలనే ఒంటెద్దు పోకడలు ఇకముందు జరగవు, జరగవు. చట్టం, న్యాయం ఏదో విచారణచేసే అధికారం చట్టసభకు ఉంది. చట్టసభనుండి వెలివేయటం ఇకముందు జరగదని మనవిచేస్తున్నాను. వెలివేసిన తరువాత మీరు కనీసం పలకరింపుగా వచ్చి ఈ సబ్జక్ట్‌ను సామరస్యంగా పరిష్కరిద్దామని హామీ ఇస్తారని, నిరసనను ఉపసంహరించమని కోరతారని అనుకున్నాము. కాని ఆవిధంగా జరగకపోవటమే కాకుండా మరలా మమ్మల్ని ఈ సభనుండి వెలివేసి ప్రజాస్వామ్య సాంప్రదాయాలను లెక్కచేయకపోవటంతోపాటు ప్రజలను పిట్టలను కాల్చినట్లు

కాల్చివేశారు. మాయొక్క మాటలు వినమని, ఏడెనిమిది కోట్లమంది ఆంధ్ర ప్రజలు ప్రపంచబ్యాంక్ షరతులను ఒప్పుకుని తీరాల్సిందేననే ఒంటెద్దు పోకడలు ఇకముందు జరగవు, జరగనివ్వమని మనవిచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

Dr.R. RAVINDRANATH REDDY: Sir, we are caught between the devil and the deep sea. క్రాస్ ఫైరింగ్‌లో మేము ఇరుక్కుపోయామని మాకు ఇప్పుడు అర్థమవుతోంది. అటు కాంగ్రెస్, ఇటు టి.డి.పి.ల మధ్యలో మా సీట్లు ఎందుకు కేటాయించారో మాకు ఇప్పుడు అర్థమవుతోంది. These people are firing missiles and those people are firing missiles. I pray the God that mis-guided missiles may not hit us.
మ.1.00

ఈవిషయం గురించి అందరమూ కూర్చుని, కూల్‌గా ఆలోచించవలసిన సమయం ఆసన్నమైంది. హార్తాల్స్, బంద్‌లు అవసరమా? మన రాష్ట్రానికి, దేశానికి ఇవి అవసరమా? Can we afford all these bundhs and hartals? మనం ఆలోచించవలసిన అవసరం వుంది. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ ఒక మాట చెప్పారు . హింస మీద, బంద్‌ల మీద, హార్తాల్స్ మీద డిబేట్ జరగాలని అన్నారు. వీటి మీద చర్చ జరగవలసిన అవసరం ఎంతైనా వుంది. బంద్‌లను రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం వుంది. ఏ ఆర్గనైజేషన్స్ అయితే బంద్‌లను, హార్తాల్స్‌ను నిర్వహిస్తాయో, ఏదైనా జరిగినపుడు వాటినే బాధ్యులుగా చేయాలి. బంద్‌లు, హార్తాల్స్ నిర్వహించినపుడు ఏదైనా ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగినట్లయితే, వాటిని నిర్వహించిన ఆర్గనైజేషన్స్‌ను బాధ్యులుగా చేయాలని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను. ఎందుకంటే, ఈ దేశంలో అన్ని రాష్ట్రాల్లో ఆయా పార్టీలు పరిపాలన కొనసాగిస్తున్నాయి, బిజెపి పాలనలో వున్న రాష్ట్రాలున్నాయి, కమ్యూనిస్ట్ పాలనలో వున్న రాష్ట్రాలున్నాయి, కాంగ్రెస్ పార్టీ పాలనలో వున్న రాష్ట్రాలున్నాయి, కాబట్టి మనమంతా కూర్చుని అసలు ఈ దేశానికి కావలసిందేమిటి? హింసావాదం, రాజ్య హింస, ప్రజా హింస మొదలైన వాటిని ఆపడానికి నిర్ణయం తీసుకుని, ఆ మేరకు ప్రయత్నం చేయాలని ఈసందర్భంగా మనవి చేస్తున్నాను.

గత రెండు రోజుల నుంచి పేపర్లలో కొన్ని పదాలు వస్తున్నాయి, వాటిలో ఒకటి ''అసెంబ్లీ ముట్టడి'' అనే పదం వచ్చింది. అసెంబ్లీని ముట్టడిస్తే జరిగే పరిణామం ఏమిటి? పూర్వం కోటలు ముట్టడించి, వాటిని స్వాధీనం చేసుకుని, సదరు రాజ్యాన్ని హస్తగతం చేసుకుని తమ పేర రాజ్యాలను ఏర్పాటు చేసుకునే వారు. కాని ఈనాడు అసెంబ్లీని ముట్టడిస్తే ముఖ్యమంత్రి పదవి వస్తుందా? కొన్ని మంత్రి పదవులు చేతికి దక్కుతాయా? కనుక ''అసెంబ్లీ ముట్టడి'', ''అసెంబ్లీపై దాడి'' అనే పదాలు వాడకుండా వుంటే మంచిదని మనవి చేస్తున్నాను. ఈరోజు అందరికీ చెబుతున్నాను, బిజెపిని వదలిపెట్టి మిగతా పార్టీలకు చెప్పడం లేదు, ఎందుకంటే మేము కూడా ఆందోళనలు చేశాం, దయచేసి అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ప్రజా సమస్యలపై స్పందించి, పరిష్కారం కనుగొనడానికి మనకు కొన్ని ఫోరమ్స్ వున్నాయి. డ్రాయింగ్ రూమును డైనింగ్ హాల్ చేయలేం, డైనింగ్ హాల్‌ను డ్రాయింగ్ రూమ్‌గా చేయలేం, అదేవిధంగా టాయిలెట్స్‌ను పర్టిక్యులర్ పర్పస్‌కోసం యూజ్ చేస్తాం . మనకున్న సమస్యలను పరిష్కారం చేసుకోవడం కోసం కొన్ని డిఫరెంట్ ఫోరమ్స్ వున్నాయి. రాష్ట్రానికి సంబంధించిన విషయాలను డిస్కస్ చేయడానికి అసెంబ్లీ వుంది. అదేవిధంగా ఉద్యమాలు చేయడానికి బయట రోడ్లున్నాయి, గ్రామాలున్నాయి . ఈనాడు ఉద్యమాలు, హార్తాల్స్, బైఠాయింపులు, ధర్నాలు బయట గ్రామాలలో, రోడ్ల మీద చేయవలసిన అవసరం వుంది, అంతేగాని అసెంబ్లీలో చేయకూడదు, దయచేసి మనం దీన్ని ఆలోచించ వలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. మనం వీటి విషయంలో సంయమనంతో వ్యవహరించాలి. నేను మిత్రులందరికీ చెబుతున్నాను, ఎవరినో ఉద్దేశించిగాని, లేక ఒక పార్టీని ఉద్దేశించిగాని చెప్పడం లేదు, బిజెపి తోసహా అందరినీ ఉద్దేశించి చెబుతున్నాను. Kindly bear with me.

''హార్తాల్'' అన్నది ''బంద్'' కన్నా తక్కువ పదమే, బంద్ కన్నా కొంచెం milder formలో వుంటుంది. కాని హార్తాల్‌లో జరిగిందేమిటి? హార్తాల్‌లో ఊరేగింపులు జరిగాయి. మామూలుగా హార్తాల్ అంటే మనం చెప్పేదేదో ప్రభుత్వానికి చెప్పి, విషయం

ప్రజలకు తెలిసే విధంగా చేయడం .కాని ఈనాడు దురదృష్టవశాత్తు ఎన్నో బస్సులు తగలబడి నాశనం అయ్యాయి, పేదవాళ్లు ఎవరైతే వున్నారో వారికి ఉపాధి దొరకక ఇబ్బందులు పడ్డారు, కొంతమంది పోలీస్ ఫైరింగ్‌లో చనిపోయారు. కావున మనం ఈవిషయం గురించి ఆలోచించాలని కోరుతున్నాను. నిన్నటి రోజున బంద్ జరిగింది. రాష్ట్రంలో 80 బస్సులు ధ్వంసం అయ్యాయని చెప్పారు, ఒక కోటి రూపాయలు ఆర్.టి.సి .కి నష్టం వాటిల్లిందని చెప్పారు, అదేవిధంగా ప్రైవేట్ ప్రాపర్టీస్‌కు నష్టం జరిగింది. ఎన్నో ప్రైవేట్ బస్సులను ఆపారు, రైల్ ట్రాక్‌ల మీద బైఠాయింపు చేసి రైళ్లను ఆపారు, పాల వ్యాన్లను ఆపారు. రాజకీయ పార్టీలుగా మనం వీటన్నింటికి మూల కారణం వెతికి, ఇటువంటివి జరుగకుండా ఆపు చేయాలా? వద్దా? అని ఆలోచించవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను. Pre-meditated work of the Police అని ఆందోళనకారులు, Pre-determined work of the organization అని పోలీసు వాళ్లు, ఈవిధంగా ఒకరి మీద ఒకరు చెప్పుకుంటున్నారు. ఎవరు చేశారు, ఏవిధంగా చేశారన్నది ఇక్కడ ముఖ్యం కాదు, ఈ రాజ్య హింసను, ప్రజా హింసను ఏవిధంగా ఆపగలమో ఆలోచించాలని కోరుతున్నాను.

మామూలుగా ఒక మీటింగు పెట్టుకున్నపుడు, సమావేశాన్ని ఏర్పాటు చేసినపుడు, ర్యాలీ నిర్వహించినపుడు మేము తప్పుదారిన పోకుండా, హింసకు దారితీయకుండా కంట్రోల్ చేస్తామని ప్రతి నాయకుడు హామీ ఇవ్వడం జరుగుతుంది. అదే పద్ధతిలో రోషయ్యగారు కూడా చెప్పారని పేపర్లలో వచ్చింది. ఇది ఎంతవరకు వాస్తవమో నాకు తెలియదు . బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద ఎలాంటి అరాచకాలు జరగకుండా, హింసకు తావు లేకుండా సమావేశాన్ని ఏర్పాటు చేసుకుంటామని చెప్పారని అంటున్నారు. కాని అనుకోని సంఘటనలు చోటు చేసుకున్నాయి. మనం హార్తాల్‌ను కాల్ చేసినపుడు అక్కడికి వచ్చే మాబ్ ఫ్రెంజీ ని ఆపలేం. It slips from our hands మన చేతుల్లోంచి పరిస్థితి జారిపోతుంది, ఆవిధంగా మొన్న మాబ్ చేతుల్లోకి పరిస్థితి వెళ్లింది.

అధ్యక్షా, ఇప్పటికైనా నేను మనవి చేసేదేమంటే Let us rise above petty politics. Let us become parliamentarians or statesmen. Let us follow this whoever be in the Government. కనుక మనం ఆ స్థాయికి ఎదగడానికి ఆలోచించవలసిన అవసరం వుంది. మన డెమోక్రటిక్ వే లో Parliamentrian is one who sees the next generation. It is democratic right versus fundamental right. మనం బంద్‌లు నిర్వహిస్తున్నాం, హార్తాల్స్‌ను నిర్వహిస్తున్నాం, కాని కామన్ మేన్ ఫండమెంటల్ రైట్స్ గురించి పట్టించుకోవడం లేదు. మన పిలుపుకు ప్రజలు స్పందిస్తున్నారని అనుకుంటున్నాం, కాని వారు స్పందించడం లేదు, చాలామంది రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా mute sufferers గా వుండిపోతున్నారు. వారి ఫండమెంటల్ రైట్స్ ఇన్‌ఫ్రింజ్ అవుతున్నాయని వారు కూడా ఆలోచిస్తున్నారు. వారిని ఆదుకోవలసిన అవసరం వున్నదా? లేదా? ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

బంద్‌లు బ్యాన్ చేసి ఆ మేరకు ఒక ఎనాక్ట్‌మెంట్ తీసుకరావాలని సుప్రీంకోర్టు ఒక అబ్జర్వేషన్ చేసింది. కనుక అటువంటి ఎనాక్ట్‌మెంట్‌ను తీసుకురావడానికి మనం ప్రయత్నం చేయాలని మనవి చేస్తున్నాను.
మ.1.10

బంద్ చేసినప్పుడు Fundamental Rights enshrined in the Constitution guarantees the freedom of speech and freedom of expression. ఇది మామూలుగా సామాన్య వ్యక్తికి రాజ్యాంగం ఇచ్చిన అధికారం . ఏదైతే తప్పుదోవ పోతుందో, ఏవైతే అరాచకాలు జరుగుతున్నవో గుర్తుంచుకొని, ప్రజల యొక్క ఫండమెంటల్ రైట్సును కాపాడవలసిన బాధ్యత పొలిటికల్ ఆర్గనైజేషన్సు మీద ఉందని మనవి చేస్తున్నాను. Article 21 of the Constitution deals with personal liberty and protection of the life. We have to give guarantee to the citizens. The fact that the citizens of this

country have freedom of speech, freedom to assemble peacefully and freedom to form associations

and unions does not mean that they can exercise this freedom in whatever form they like. The exercise of this freedom will come to an end as soon as the right of someone else is infringed. ఎవరిదైనా ఇన్‌ఫ్రింజ్ అయ్యేట్టుగా ఉంటే డెమోక్రసీ సీజ్ అవుతుందని చెప్పడం జరిగింది. ఆర్టికల్స్ 19, 21 ప్రకారం ఒక వ్యక్తి యొక్క స్వాతంత్ర్యాన్ని అరికట్టటానికి ప్రయత్నం చేయకూడదు. అందుకని మనం చట్ట తీసుకురావాలి. హింస, బంద్, హర్తాళ్, యాజిటేషన్స్, సత్యాగ్రహాలని ఏవైతే పేర్లు పెట్టుకున్నామో, ప్రజాస్వామ్య యుతంగా తీసుకున్నామో వాటిలోనే హింస కనపడుతోంది. వీటిని రెగ్యులరైజ్ చేయవలసిన అవసరం, డిబేట్ చేయవలసిన అవసరం, ఒక ఎనాక్ట్‌మెంట్ తీసుకురావలసిన అవసరం ఉందని తెలియచేస్తున్నాను. సుప్రీమ్‌కోర్టు కూడా ఆ విధంగానే చెప్పడం జరిగింది. Calling for a bandh by any association or organization or political party and the enforcing of that call by it is illegal and unconstitutional-- అని నిర్ద్వందంగా చెప్పడం జరిగింది. చాలామంది చనిపోయిన వారికి రు. 5 లక్షలు కంపెన్సేషన్ ఇవ్వాలని, జ్యుడిషియల్ ఎంక్వైరీ వేయాలని అడుగుతున్నారు. సుప్రీమ్‌కోర్ట్ ఏమి డిస్కస్ చేసిందంటే, '' We are inclined to the view that the political parties and organizations which call for such bandhs and enforce them are really liable to compensate the Government, the public and the private citizens for the loss suffered by them for such destruction." బంద్ యొక్క రెస్పాన్సిబిలిటీ గవర్నమెంట్ మీద పెట్టడం లేదు. బంద్ నిర్వహించిన ఆర్గనైజర్స్ మీద రెస్పాన్సిబిలిటీ పెట్టాలి . దాని ప్రకారం ఎనాక్ట్‌మెంట్ తీసుకురావలసిన అవసరం ఉంది. ఆ విధంగా మన రాష్ట్రాన్ని కాపాడవలసిన అవసరం ఉంది. ఈ రోజు తెలుగుదేశం అధికారంలోకి రావచ్చు. రేపు కాంగ్రెసు అధికారం లోకి రావచ్చు. మేము వచ్చే అవకాశం లేదు కదా. ఫర్ నాన్ కోపరేషన్ నాట్ టు పే బిల్స్ అని చెప్పడం జరిగింది. దీని వల్ల ఎంత నష్టం జరిగిందో చూడండి. గ్రామాలకు మెసేజ్ వెళ్లిపోయింది. ప్రజలు కట్టవద్దంటే చాలా సులభంగా తప్పించుకునే అవకాశం ఉంది. ఆ విధంగా రియాక్టు అవుతారు. రేపు మీరు అధికారంలోకి వస్తే, గవర్నమెంట్ నడవటానికి మీరు రేట్లు పెంచితే, ప్రతిపక్షాల వారు నాన్ పేమెంట్ కొరకు కాల్ చేస్తే ఏ విధంగా ఉంటుందో ఆలోచన చేయండి. ఇట్ ఈజ్ ఎ రెగ్యులర్ ప్రాసెస్. పార్టీలు ఐదు సంవత్సరాలు కాని, ఇంకొక ఐదు సంవత్సరాలు కాని ఉంటాయి. ప్రభుత్వాన్ని ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలంటున్నారు. వీటి విషయంలో ఆర్గనైజర్స్ మీద బాధ్యత పెట్టవలసిన అవసరం ఉంది. ప్రయివేటు ప్రాపర్టీస్, గవర్నమెంట్ ప్రాపర్టీస్ డిస్ట్రక్షన్ జరిగినట్లయితే వాటి యొక్క బాధ్యత ఆర్గనైజర్స్ మీద పెట్టాలని, ఆ విధంగా చట్టం తేవాలని కోరుతున్నాను. ఆ నష్టాన్ని ఏ విధంగా పూడుస్తారో చెప్పాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి.దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, గత రెండు రోజులుగా జరిగిన సంఘటనలపై అనేక మంది శాసనసభ్యులు , వారి వారి అభిప్రాయాలను తెలియచేయడం జరిగింది. నార్మల్‌గా ఏదైనా డిస్కషన్ జరిగే ముందు, వాస్తవాలు సభ ముందు పెడితే, వారి డిస్కషన్‌లో అనేక విషయాలు బయటకు వస్తాయి. మా పొరపాట్లుంటే మేము సరిచేసుకునే అవకాశం ఉంటుంది. వారికి ఏదైనా సమాచారం ఉంటే, వారు సరిచేసుకునే అవకాశం ఉంటుంది. కాని సమయం లేని కారణముగా , మేము ఇచ్చిన నోట్ ఆధారముగా చేసుకొని గౌరవ శాసన సభ్యులు చర్చ మొదలు పెట్టారు. గత రెండున్నర నెలలుగా ఈ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ వారు మరియు లెఫ్ట్ పార్టీల వారు విద్యుత్ చార్జీల పైన ఒక ఉద్యమం నడుపుతున్నారు. అధ్యక్షా, ఏదైనా ఒక నిర్ణయం తీసుకున్న తరువాత ప్రభుత్వంలో ఆ నిర్ణయం పైన అటు ప్రతిపక్షాల వారికి ఏదైనా అభిప్రాయం ఉన్నట్లయితే డెమోక్రసీలో వారికి కొన్ని పద్ధతులున్నాయి. వారి అభిప్రాయాన్ని ప్రభుత్వానికి తెలియచేస్తారు. ఉద్యమం ఉంటే ఉద్యమం చేస్తారు. ఆ విధంగా చాలా ట్రెడిషన్స్ ఉన్నాయి. మనకు నిన్న, మొన్న స్వాతంత్ర్యం రాలేదు. చాలా మెచ్యూర్డ్ డెమోక్రసీ మన కంట్రీలో ఉంది. అనేక సంధర్భాలలో అనేక ప్రభుత్వాలు చాలా నిర్ణయాలు తీసుకున్నారు. వాటితో చాలామంది విభేదించారు. ఆ విధంగా సమస్యలపై ఒక పద్ధతి ప్రకారం పరిష్కారం చేసుకుంటూ మనం ముందుకు పోతున్నాము. విద్యుత్ ఛార్జీలపై ఒక ప్రధానమైన నిర్ణయం తీసుకున్నప్పుడు, చాలా భారంగా ఉందని ప్రతిపక్ష పార్టీలు ఒక సమస్యను లేవనెత్తాయి. దానిమీద సుదీర్ఘమైన చర్చలు, ఉద్యమాలు చాలా రకాలుగా జరిగాయి. ప్రభుత్వ పరంగా గౌరవ ముఖ్యమంత్రిగారు అనేక సందర్భాలలో చాలా స్పష్టంగా చెప్పారు.

ఏ సంధర్భంలో పెంచిందీ, దీనిలో ఉన్న సమస్యలేమిటని చెప్పడం జరిగింది. వాటి గురించి శాసనసభలో, బయటక ాడా చర్చ జరిగింది. చాలా సంధర్భాలలో ప్రభుత్వం తన అభిప్రాయాన్ని తెలియచేయడం జరిగింది. చాలా బాధతో పెంచామని చెప్పడం కూడా జరిగింది. ఇది చాలా సంతోషంగా, ఇంతమంది ఉద్యమకారులతో వ్యతిరేక నినాదాలు ఇప్పించుకొని చేశామని అనుకోవటం పొరపాటు. మేము ఒక పాలసీ తీసుకున్నాము. రాష్ట్రంలో విద్యుత్ రంగం చాలా ప్రధానమైనది. విద్యుత్ లేకపోతే అభివృద్ధి సాధ్యం కాదు. కొన్ని పొరపాట్లు జరిగాయి. దానిని సరిదిద్దుకుందాము. భవిష్యత్ అంతా విద్యుత్‌పై ఆధారపడి ఉంది. అందువల్ల కఠినమైన నిర్ణయాలు తప్పవని, మేము ముందుకుపోతున్న సంధర్భంలో మీ అభిప్రాయం మీరు చెప్పారు. ఇది సరిగా లేదు. ఈ విధంగా ఉండడానికి వీలు లేదని చెప్పారు. మేము కాదని అనలేదు. There is a limitation for every thing. It is an economic issue. It is not a political issue.దేశ స్వాతంత్ర్యం కోసం లేకపోతే కొత్త రాష్ట్రాలు రాబట్టడం కోసమో, ఇంకేదైనా విప్లవాలకు సంబంధించిన విషయం కాదు.

మ.1.20

ఇదిఎకనమిక్ ఇష్యూ – డెమాక్రసిలో, ఆ ప్రభుత్వంయొక్క ఇష్యూను తీసుకుని డిఫర్ అయినపుడు మాస్‌కు ఎడ్యుకేట్ చేస్తాము . చాలా స్పష్టంగా చెప్పారు - It is finally the people who will decide it. ప్రభుత్వానికి బాధ్యత వుంది . అపొజిషన్ లీడర్స్‌కు కూడా వుంటుంది . ప్రజలకు – ప్రతిపక్షానికి వుంటుంది . ప్రజలలో చైతన్యం తీసుకువచ్చినపుడు, అపొజిషన్ లీడర్సు వున్నప్పుడు ఆనాడు ఆ డెమాక్రసీకి పరిపూర్ణత వస్తుందని స్పష్టంగా చెప్పారు అంబేద్కర్‌గారు . అపొజిషన్ ఇంపార్టెన్సు గురించి ఆయన చాలా స్పష్టంగా చెప్పారు . ఆ విధంగా ఇంపార్టెన్సును గురించి ఎడ్యుకేట్ చేశారు . ప్రజలకు, దీనికి వున్న వ్యత్యాసం ఏమిటో చాలా సందర్భాలలో చెప్పారు . అయినా సరే , కఠినంగా వుంది, ఈ నిర్ణయం అని చెప్పి మేము ఈ రంగాన్ని ముందుకు తీసుకుపోతున్నామని, గత్యంతరం లేదనే మాటను, అపొజిషన్ ముందు, ప్రజల ముందు పెట్టాము . Finally it is the people who will decide it. డెమాక్రటిక్ పద్ధతిలో వుంది . ప్రజలు నిర్ణయిస్తారు . రాష్ట్ర భవిష్యత్తు కోసం, ఈ రాష్ట్రం యొక్క బాగోగుల కోసం తీసుకోవలసిన కఠిన నిర్ణయం తీసుకుంటే అది తప్పు అయితే ప్రజలు తప్పకుండా శిక్షిస్తారు . ప్రజలు ఎవరిని వదిలిపెట్టరు – మిమ్మల్ని వదలలేదు – మమ్మల్ని కూడా వదిలిపెట్టరు . ఆవిధంగా దీనిని ఒక స్టేజికి తీసుకుపోయిన తరువాత ఇంకా వదిలిపెట్టకుండా, దీనిని పూర్తిగా తగ్గిస్తారా? లేదా అని తెగేవరకు లాగుతూ, దీనికి అంతం లేకుండా ఉధ్యమాలు తీసుకువచ్చి, చిట్టచివరకు ఈరకమైన పరిస్థితి తీసుకువచ్చారు . దాని గురించి ఆలోచన చేయాలని మిమ్మల్ని కోరుచున్నాను .

There must be limitation for everything. It is an economic issue. అనేకసార్లు, బిజెపి కేంద్రంలో తీసుకున్న నిర్ణయంపై మేము కూడా వ్యతిరేకించాము . ఒక స్టేజిలో, పార్లమెంటులో డిబేట్ పెట్టాలని కోరాము . పార్లమెంటు సభ్యులకు చెప్పాము . ఈవిధంగా చేయడం బాగాలేదు . పేద ప్రజలపై భారం పడుతుందని అన్నాము . ఏ దో ఒక స్టేజిలో ఆగాలి . లేదు మేము అసలు సభలోకి రాము . ఆత్మాహుతి చేసుకుంటామని, పస్తులు వుంటామని, కలిసి పోదామని, ఈ విధంగా చేయడం, రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్యగా దీనిని మార్చడానికి ప్రయత్నం చేస్తున్నారు – చేశారు, దాని మీద కొద్దిగ ఆలోచన చేయాలని మిమ్మల్ని కోరుతున్నాను . It is left to them. నిజంగా, పెంచిన ఛార్జీలు, ప్రజలకు మేలు జరిగితే, సౌకర్యాలు పెంచగలిగితే, వారు సంతోషిస్తారు అధ్యక్షా – లేదు అంటె, తప్పనిసరిగా పనిష్ చేస్తారు . ఎవరు కుడా అతీతులు కాదని తెలియచేస్తున్నాను . దాని మీద సీరియస్‌గా ఆలోచన చేయాలని కోరుచున్నాను . There must be limitation for anything. ఈ సందర్భంలో తెలియచేసుకుంటున్నాను . నిరాహారదీక్షలు చేశారు .జన్మ భూమి కార్యక్రమాలు చేయకూడదు అన్నారు . ఎవరు అయినా పోతే – మినిష్టర్లను కూడా అటకాయిస్తామన్నారు . శాసనసభ్యులు ఎవరు కూడా ఎటువంటి ఇబ్బంధులు వచ్చినా, ప్రజల దగ్గరికి పోకూడదని అన్నారు . దీనిని చేస్తూ, చేస్తూ చివరకు సత్యాగ్రహాలు, నిరాహారదీక్షలు చేస్తామని, మొత్తం 90 మంది నిర్ణయం తీసుకున్నారు. గాందేయమార్గంలో నడిపిస్తామన్నారు . గాందేయ మార్గం గురించి నేను ఇప్పుడు

చెప్పదలచుకోలేదు . వారికే వదిలిపెడుతున్నాను . నిరాహారదీక్ష గురించి వారి మనస్సుకు తెలుసు . నాకు తెలుసు – నాకు సమాచారం వస్తుంది కనుక . గాంధేయ మార్గం గురించి నేను చెప్పదలచుకోలేదు . గాంధేయ మర్గాన్ని మొదటి నుండి వాడుకుంటూ, ఏవిధంగా పార్టీ వచ్చింది – ఏవిధంగా వాడుతున్నారు ? నేను అందులోకి వెళ్లదలచుకోలేదు . మొట్టమొదట ఎన్నో మార్గాలు చెప్పారు . సత్యాగ్రహం, నిరాహారదేక్ష అనేవి చాలా పవిత్రమైనవి. ఇది మనం స్వాతంత్ర్య ఉధ్యమంలో చేశాము . ఎప్పుడూ లేనివిధంగా మొట్టమొదట ం ఉధ్యమానికి అనేక రూపాలు కలుగచేసి, ప్రజలను చైతన్యవంతులను చేసి మహోధ్యమం అది . అంత పవిత్రమైన ఉధ్యమం అది . ఈ విధంగా ఎన్నో రకాలుగా అపవిత్రం చేయబడిందో ఈ సందర్భంగా నేను చెప్పదలచుకోలేదు . నేను కూడా ఎక్స్ప్రెక్టు చేయలేదు . పస్తులతో వుండి, వారు తిండి తినకుండా వుండాలని, బాధపడాలని మేము ఎప్పుడూ కోరలేదు . హంగర్ స్ట్రయిక్ అంటె – ఒక సబ్జెక్టును, దానికున్న గ్రావిటి అఫ్‌ది ప్రాబ్లమ్ తెలియచేయడానికి ప్రయత్నం చేస్తారని ఊహించుకున్నాను తప్ప అంతకు మించి ఎక్స్ప్రెక్టు చేయలేదు . ఏవిధంగా జరిగింది అక్కడ – జరిగినా ఎట్లా అడ్డగించాలని ప్రయత్నం చేయలేదని ఈ సందర్భంగా తెలియచేస్తున్నాను .

అధ్యక్షా, ఆతరువాత, 28వ తేదీన అసెంబ్లి కి రాదలచుకున్నారు – రాష్ట్రంలో మొత్తం లక్షలాది మంది ప్రజానీకాన్ని హైదరాబాదుకు తేదలచుకున్నామని, మొట్టమొదట 9 లెఫ్టు పార్టీలు కాల్ ఇచ్చారు . ఆ తరువాత కాంగ్రెసు పార్టీ వారు కూడా మేము 28న సమావేశము ఏర్పాటు చేయబోతున్నాము అని కాల్ ఇచ్చారు . ఆవిధంగా పేపర్లో చదివాము – మాకు మాత్రం ఎలాంటి కమ్యూనికేషన్ లేదు . అందుకు పర్మిషన్ అవసరం వుంటుంది . సమావేశము ఏర్పాటు చేసుకోవడానికి సంబంధిత అధికారుల నుండి అన్ని రాజకీయ పార్టీలు పర్మిషన్ తీసుకోవలసి వుంది . 25 తారీఖున మాత్రము 9 లెఫ్టు పార్టీలు ఒక లెటర్‌ను పంపించారు .ఈ విధంగా బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద సమావేశం ఏర్పాటు చేయదలచుకున్నాము, పర్మిషన్‌ఇవ్వాలని ఒక లెటర్ కమిషనర్‌గటారికి వచ్చింది . వారు చూశారు – అందులో ట్రాఫిక్ సమస్యలు వున్నాయని, పీక్ అవర్స్ అని, ఆ ప్రాబ్లమ్స్ వల్ల రిజెక్టు చేయడం జరిగింది . 26వ తారీఖున కాంగ్రెసు వారు చేరారు. 28న జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద సమావేశమై, అసెంబ్లి వరకు ముందుకు పోవడానికి మాకు పర్మిషన్ ఇవ్వవలసిందిగా లెటర్ పెట్టారు because the permission is required. పేదాజ్ఞలు వుండడం వల్ల ఆ విధంగా పర్మిషన్ ఇవ్వలేదు, ఇవ్వడం సాధ్యం కాదని వారికి కూడా తెలియచేశారు . తరువాతి రోజు 26న వరదలు విపరీతంగా వచ్చాయి . ఫాక్సు సాగర్ పోతున్నదని, నేను రాత్రి అంతా అక్కడే పడుకున్నాను – మునిసిపల్ ఆఫీసులో పడుకుని, మార్నింగు 7 గంటలకకు వచ్చాను . గౌరవ ముఖ్యమంత్రిగారు , కూర్చుని మాట్లాడదాము , ఉ 8 30 గంటలకు రావాలని నాతో అన్నారు . నేను వెళ్లి ఇంట్లో కూర్చున్నాము . తరువాత ఎసెస్‌మెంటు అధికారులు మేము చేశాము . వారు ఈ విధంగా అడుగుతున్నారు – కమీషనరు రిజెక్టు చేశారు. అయితే బాధ్యత గల పార్టీలు, ఎప్పుడు అయితే సమావేశం ఏర్పాటు చేసుకుంటామంటున్నారో, వారిని ఎలా చేయాలి; తప్పనిసరిగా అనుకున్నాం . ఖచ్చితంగా ఎలా చేయాలనే ఉద్దేశ్యంతో, ఒకసారి మాట్లాడండి– కాకపోతే, డిఫికల్టీస్ చెప్పండి అనే విధంగా ముఖ్యమంత్రిగారు నాకు చెప్పడం జరిగింది . దానితో సమావేశానికి వారిని ఆహ్వానించాను . పర్సనల్‌గా శ్రీ సత్యనారాయణరావుగారితో మట్లాడాను . మీ పార్టీ తరఫున సాయంకాలం లెటర్ వచ్చింది – కమిషనర్‌గారు రిజెక్టు చేశారు . కనుక ఇప్పుడే మాకు తెలియగానే , మా నోటీసుకు రాగానే అడుగుతున్నాను . కొద్దిగా ప్రాబ్లమ్ వుంది – మీరు ఒక్కసారి రాకూడదా? ఉదయం సెక్రటేరియట్‌లో మా ఛాంబర్‌లో సమావేశానికి వస్తే బాగావుంటుందని కోరాను. అప్పుడు వారు నేను అయినా వస్తాను లేదా, ఎవరినైనా పంపిస్తాను అని , ఆవిధంగా శ్రీ రోశయ్యగారిని ,
శ్రీ సుధాకరరెడ్డిగారిని పంపించారు . సుధాకరరెడ్డిగారితో మాట్లాడి చెప్పాను – సమావేశానికి పర్మిషన్ అడుగుచున్నారు – ఆ పర్మిషన్‌ను, కమీసషనర్‌గారు రెజెక్టు చేశారు, కనుక మళ్లీ మేము ఒకసారి డిఫికల్టీ ఏమిటో చెప్పదలచుకున్నాము

. మీరు ఏమి చేయదల్చుకున్నారో చెప్పండి అని అడిగితే వారు ఎగ్రీ అయ్యారు . తరువాత శ్రీ రాఘవులుతో మాట్లాడాను . మేము వస్తున్నాం తప్పకుండా సమావేశాలకు అని చెప్పారు . వారితోబాటు శ్రీ నర్సింహయ్యగారు రావడం జరిగింది . మొత్తం ఐదుగురు వచ్చారు . కూర్చోని మాట్లాడాము . ఈరోజు ఫ్లడ్స్ ఉన్నాయి . చాలా తీవ్రమైన పరిస్థితి వుంది రాష్ట్రంలో . ఈరోజు పోలీసు యంత్రాంగం సహాయ కార్యక్రమాలలో వుంది . లక్షలాదిమంది వస్తున్నారంటున్నారు . హైదరాబాదుకు ఇంత పెద్ద మొత్తంలో వచ్చే సందర్భంలో బంధోబస్తు కావాలి . చరిత్రలో లేని విధంగా, 24 సెం టి మీటర్లు వర్షం పడింది అన్ని కొట్టుకుపోయాయి . లక్షలాది మంది నిరాశ్రయులు అయ్యారు . అక్కడ అనేకరకాలుగా పోలీసులు సహాయ సహకారాలు అందిస్తున్నారు . రెండవ వైపు రంగారెడ్డి జిల్లాలో ట్యాంక్సు అన్ని నిండిపోయి , కొట్టుకొని పోయాయి . అందువల్ల కొన్ని సమస్యలున్నాయి రాష్ట్రంలో – దయచేసి పోస్టుపోన్ చేయకూడదా యని రెక్వెస్టు ఒచేస్తే – ఇంతకు ముందే ఎనౌన్సు చేశామని, మేము మాత్రం ఒక నిర్ణయం తీసుకున్నామని, కనుక దయచేసి పర్మిషన్ ఇవ్వాలని, సమావేశం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద పెడితామని చెప్పారు . జగ్జీవన్ బాబు విగ్రహం అసెంబ్లికి చాలా దగ్గర అవుతుందని, మాస్ ఎక్కువగా వస్తుందని, సమస్యలు వస్తాయని, చాలా రోజులుగా ఉధ్యమం సాగుతున్నదని, 9 లెఫ్టు పార్టీలున్నాయని ఇబ్బంధులు వస్తాయని, ఆలోచన చేయాలని, ఇందిరాపార్కు దగ్గర పెట్టుకోవాలని కోరడం జరిగింది . అక్కడ సరిపోకుండా వుంటె, ప్రక్కన వున స్థలాలన్ని క్లీన్ చేసి ఇస్తామన్నాము . లైట్లు అంతా పెట్టేసి, బాగు చేసి గ్రౌండును రెడిగా పెడతామని రెక్వెస్టు చేశాము .

మ. 1.30

అది కుదరదు అన్నారు. ఖచ్చితంగా అక్కడే కావాలంటే, నిజాం కాలేజి గ్రౌండ్స్‌లో పెట్టుకుంటే, కాంపాక్ట్‌గా ఉంటుంది, ట్రాఫిక్‌కు ప్రాబ్లమ్ ఉండదని, జగ్‌జ్జీవన్‌రామ్ విగ్రహం వద్దకూ, అక్కడికీ గోడే అడ్డం కదా అనీ రెక్వెస్ట్ చేశాము. అయితే అది సాధ్యం కాదని, అక్కడే కావాలని అన్నారు. సరే ఆలోచించండని అన్నాను. అదే విధంగా అప్లయ్ చేసుకున్నారు, కాంగ్రెస్ పార్టీ వారు, 9 వామపక్షాల వారు సెపరేట్ అప్లికేషన్స్‌తో వచ్చారు. ఇద్దరూ కలసి, సమావేశం పెట్టుకుంటారా, విడిగానా అంటే ఇద్దరం ఇక్కడే ఇప్పుడే కలిశాము అన్నారు.

శ్రీ ఎన్. రఘువీరా రెడ్డి(మడకసిర): అధ్యక్షా, అది సబ్జెక్ట్ కాదు.

(అంతరాయం)

శ్రీ టి. దేవేందర్ గౌడ్: రెండు రోజుల డిబేట్‌లో నేను ఒక్కసారి కూడా లేవలేదు. ఎప్పుడూ ఏదీ చెడగొట్టలేదు. నన్ను రిజైన్ చెయ్యమని అన్నా, నేను లేవలేదు. ఇప్పుడు నేను వాస్తవాలు చెబుతున్నాను. తరువాత ఏదయినా ఉంటే చెప్పమనండి. ఆ విధంగా వారు పర్మిషన్ కోసం రెక్వెస్ట్ చేశారు.

(కాంగ్రెస్ పార్టీ నుండి అంతరాయం)

12 గంటల నుంచీ 1.30 గంటల వరకు నా రూమ్‌లో సుహృద్భావ వాతావరణంలో, చక్కటి వాతావరణంలో సమావేశం జరిగింది. దివాకర రెడ్డిగారు కూడా ఉన్నారు. అందరం మాట్లాడుకున్నాము. ఎలక్ట్రిసిటీ ఉద్యమం ఎట్లా జరుగుతున్నదీ చెప్పారు. మా ప్రాబ్లమ్స్ చెప్పాను. దాని మీద వారూ చెప్పారు. ఈ పద్ధతిలో చేస్తే, మంచిది, ఆలోచించండి అన్నారు. మేమూ సంతోషించాము. పాజిటివ్ సజెషన్స్ వస్తున్నాయి, రోశయ్య గారు అనుభవంతో చెప్పారు, బాగానే ఉందని అనుకున్నాము. మంచి సమావేశం, పీస్‌ఫుల్‌గా జరిగింది. పొరపాట్లు ఉంటే సర్దుకుంటామని అన్నాము. వారు కూడా తమ కార్యక్రమాన్ని ప్రశాంతంగా చేసుకుంటామని, తమ పార్టీ ఏ నాడూ ఎటువంటి పొరపాటు చెయ్యలేదని, ఖచ్చితంగా ప్రశాంతంగా ఉంటుందని అన్నారు.

తరువాత ఇద్దరూ కలిసి పెట్టుకుంటారా, విడిగానా అంటే గంట తరువాత మాట్లాడుకుని వచ్చి చెబుతామని అని , వెళ్లిపోయారు. అప్పుడన్నారు. 'మీరు ఈ విధంగా పిలిచి మాట్లాడుతున్నారు కానీ ఈ లోగానే చాలామందిని అరెస్టులు చేస్తున్నారు' అని చెప్పారు. ఎక్కడెక్కడ అరెస్టులు చేశారనేది అడిగాను. ఏవయినా అబ్‌స్ట్రక్షన్స్ వస్తే, నేను పర్సనల్‌గా మాట్లాడతాను రేపటి వరకు ఎప్పుడయినా సరే టెలిఫోన్‌లో అందుబాటులో ఉంటాను, సాధ్యమయినంత వరకు ఇంటర్‌ఫియర్ అవుతాను, పర్మిషన్ ఇచ్చిన తరువాత ఎవరూ ఆపరు' అని వారికి నేను హామీ ఇవ్వడం జరిగింది. వెళ్లిపోయారు. గంటయింది. 2.30 అయింది, 5.00 గంటలయింది, 6 గంటలయినా కూడా వారు రాలేదు. ఒక వైపున పోలీసులు అడగడం మొదలు పెట్టారు. సమావేశం ఉంది, అంత పెద్ద యెత్తున వస్తున్నారని అంటున్నారు, కావలసిన ఏర్పాట్లు చెయ్యాలి, పర్మిషన్ ఇచ్చారా, లేదా, ఏం చెయ్యాలి అని వారు అడుగుతారా, లేదా? అడిగారు. వారి టెన్షన్స్ వారికి ఉంటాయి. మేము ఇనీషియేట్ తీసుకున్నాము అని, ముఖ్యమంత్రి గారు కూడా మళ్లీ ఒకసారి ట్రై చెయ్యండి అన్నారు. పవర్‌లో ఉన్నాం కనుక బాధ్యత ఉంటుంది మనకు అని చెప్పి అంటే, ఫోన్ చేశాము. రోశయ్యగారితో మాట్లాడండి అంటే ఫోన్ చేస్తే, సుధాకర రెడ్డిగారు కూడా ఉన్నారు. సత్యనారాయణరావు గారు కూడా ఉన్నారు. ముగ్గురూ మాట్లాడారు. జగ్‌జీవన్‌రామ్ విగ్రహం వద్ద పర్మిషన్ ఇస్తున్నాము, పెట్టుకోండి, కోఆపరేట్ చెయ్యండి, శాంతియుతంగా చేసుకుంటామని అగ్రిమెంట్ అయినారు, ప్రశాంతంగా చేయండి సహకరించండి అని చెప్పి, సెపరేట్‌గా పర్మిషన్ కావాలి అంటే అదే విధంగా ఇచ్చాము. పోలీసు కమీషనర్‌కు చెప్పాము. పర్మిషన్ ఇవ్వమన్నాము. ఉభయులకూ ఇవ్వడం జరిగింది. తరువాతి రోజు సంగతి మీకు తెలియనిది కాదు, వేలాదిగా జనం వచ్చారు. లెఫ్ట్ పార్టీల వారు ఇందిరా పార్క్ వద్ద గ్యాదర్ అయినారు. 15 వేల వరకూ గ్యాదర్ అయినారు. వీరు 3 వేల మంది వరకూ గ్యాదర్ అయినారు. ఎం ఎల్ ఎ క్వార్టర్స్ వద్ద కానీ, గాంధీ భవన్ వద్ద కానీ 3 వేల మంది వరకూ కాంగ్రెస్ వారు గ్యాదర్ అయినారు. ప్రశాంతంగానే వస్తారని అనుకున్నాము. నాకు గం. 11.00 లకు డౌట్ వచ్చింది అప్పటికే పోలీసులు చెబుతున్నారు. స్టేజి లేదు అన్నారు. సమావేశం పెట్టుకోవాలంటే స్టేజి ఉండాలి, మైక్ ఉండాలి, రెండూ లేవు ఏమిటని డౌట్ వచ్చింది. మీటింగ్ కోసం కాదు, గొడవ పెట్టుకుంటారా అని అనుమానపడ్డాము. ప్రికాషనరీ మెజర్స్ తీసుకున్నారు. అయినా పెద్దయెత్తున వచ్చిన వ్యక్తులను, బ్రిడ్జి పైన ఎలవ్ చేస్తే, క్రింది నుంచి జనం వెళ్లడానికి ప్రెషర్ తగ్గుతుందని, క్రింద నుంచి ఎలవ్ చేస్తే, డైరెక్టుగా ఇటే వస్తారని చెప్పి, పోలీసులు బ్రిడ్జి మీద నుంచి వెళ్లడానికి పర్మిషన్ ఇచ్చారు. అక్కడకు వచ్చిన తరువాత, వారు ఏ విధంగా చేశారో, ఏ విధంగా అసెంబ్లీ వద్దకు వచ్చే ప్రయత్నం చేశారో అందరికీ తెలిసిందే. వారంతా అసెంబ్లీకి వచ్చినట్లయితే, ఇక్కడి పరిస్థితి ఏమిటి? సూర్యప్రతాపరెడ్డిగారు పూలకుండీని పడేశారు. మైక్ విరిచారు, అక్కడ ఎవరూ లేరు కనుక సరిపోయింది, లేకపోతే తల పగిలిపోయేది. ఒక సభ్యుడే ఈ రకంగా ప్రవర్తిస్తే, అన్ని వేల మంది అసెంబ్లీకి వస్తే పరిస్థితి ఏ రకంగా ఉంటుంది?

(అంతరాయం)

శ్రీ కె. సూర్యప్రతాప రెడ్డి(ధర్మవరం)ః నా పేరు మెన్షన్ చేశారు. నాకు అవకాశం ఇవ్వండి.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః అధ్యక్షా, నేను చెప్పడం అయిన తరువాత వారికి అవకాశం ఇవ్వండి . నాది అయిపోయిన తరువాత చెప్పమనండి. నాకు అభ్యంతరం లేదు. చాలా ఎలిగేషన్స్ ఉన్నాయి, వాటిని క్లారిఫై చెయ్యడం నా డ్యూటీ. ఈ నాడు లెఫ్ట్ పార్టీలు కూడా అసెంబ్లీకి వస్తామని ముందే చెప్పామని అంటున్నారు. ఈ దేశంలో కొన్ని ట్రెడిషన్స్ ఉన్నాయి. శాసన సభ కానీ, సెక్రెటేరియెట్ కానీ, హైకోర్టు కానీ ఇవన్నీ చాలా ముఖ్యమైనవి. కాన్‌స్టిట్యూషనల్‌గా గల బాడీస్. ఏ రెస్పాన్సిబుల్ గవర్నమెంట్ అయినా సరే వాటిని ఎట్లాగయినా రక్షిస్తారు. ప్రొహిబిటరీ ఆర్డర్స్ ఉంటాయి. కొంత ఏరియా అని స్పెసిఫై చేస్తారు. దాని వరకే పరిమితం కావాలి. ఎవరు ప్రభుత్వంలో ఉన్నా సరే అదే ఉంటుంది. 1993లో జ్యోతిబసు గారు పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వంలో ఉన్నారు. ఆయన ఎంతో అపారమైన అనుభవం గలవారు. రాజకీయంగా ఎంతో అనుభవం గల వ్యక్తిగా వారంటే మాకు చాలా గౌరవం ఉంది. ఒక నాడు ఆయనను ఆదర్శంగా తీసుకున్నవారు ఉన్నారు. 1993లో వారూ, మేము మిత్రపక్షాలుగా ఉద్యమాలు చేశాము. ఒక ఎలక్షన్‌లో కలిసి పని చేశాము. తప్పనిసరి పరిస్థితులలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇష్టం లేక,

రాజకీయ కారణాల వల్ల మేము ఈ నాడు బి.జె.పితో ఎలక్షన్స్‌లో ఉంటే, ఆ ఒక్క పాయింట్‌ను పట్టుకుని, విడిపోయారు. ఫలితం ఏమంటే 34 మందికి ఇద్దరే ఉన్నారు. ఫైనల్‌గా ఆ బాధ వారికి ఉండవచ్చును. 1993లో రైటర్స్ బిల్డింగ్‌ను ముట్టడించాలని కాంగ్రెస్ పార్టీ ర్యాలీ తీస్తే, ఆ నాడు వారు ఊరుకున్నారా? 13 మంది చనిపోయారు. ఎట్లా ఎలవ్ చేస్తామని, ఏ బాధ్యత గల ప్రభుత్వమయినా ఎలవ్ చెయ్యదు అని జ్యోతిబసు అన్నారు. అసెంబ్లీని, రైటర్స్ బిల్డింగ్‌ను ముట్టడి చేస్తామంటే ఎలవ్ చెయ్యము అన్నారు.

మ.1.40

(గౌ. సభాపతి అధ్యక్షస్థానంలో ఉన్నారు)

చివరిగా ప్రొటెస్ట్ చేశారు. ఫైరింగ్ జరిగింది. 13 మంది కాంగ్రెస్ పార్టీ వారు ఆరోజు చనిపోయారని మీకు ఒకసారి రిమైండ్ చేస్తున్నాను. How can we expect? మరి ఈ విధంగా వేలాది మంది అసెంబ్లీ ముందుకు వచ్చిపడతాము అంటే ఏ రెస్పాన్సిబుల్ గవర్నమెంట్ అయినా ఎలౌ చేస్తుందా? ఎక్కడైనా ఉందా? ఈ సందర్భంలో ఒకసారి ఆలోచన చేయాలని మీకు తెలియ జేస్తున్నాను. బ్యారికేడ్స్ తెంపుకుని ముందుకు వచ్చారు. పోలీసుల దగ్గర ఉన్న అన్నీ కూడా చూశారు. వాటర్ క్యానన్స్ వదిలారు. వాటర్ క్యానన్స్‌లో కెమికల్స్ కలిపేశారు అంటే – ఏదైనా శత్రువుల పైన యుద్ధమా? పాకిస్థాన్ ఇండియా వారా? వాటర్ క్యానన్స్‌లో కెమికల్స్ కలిపి కొడతారా? Can you expect? గవర్నమెంట్ ఆఫీసర్సా లేక మరేమైనానా? వాటర్ క్యానన్స్‌లో ఒక్కొక్కప్పుడు బ్లూ కలర్ కలిపి కొడతారు. వాటర్ క్యానన్ ఉపయోగించిన తరువాత అతను పారిపోతే ఇటు నుంచి వచ్చాడు అని గుర్తించే ఒక మెథడాలజీ కోసం కలర్ కలుపుతారు. ఆ విధంగా కొట్టారు. తరువాతది రబ్బర్ బుల్లెట్స్.. సో మెనీ టైప్స్ ఉన్నాయని చెప్పి ప్రతిపక్ష నాయకులు అన్నారు. ఆ తరువాత ఉన్నది రబ్బర్ బుల్లెట్స్. రబ్బర్ బులెట్స్ వాడలేదని అన్నారు. ఇంకో వైపు సుధాకర రెడ్డికి రబ్బర్ బులెట్స్ తగిలాయని అన్నారు. ఆ విధంగా వారి దగ్గర ఉన్న రబ్బర్ బులెట్స్ అయిపోయాయి. టియర్ గ్యాస్ షెల్స్ వదిలారు. మీరు కూడా టి.వి లోచూసే ఉంటారు. ఎంటైర్ టియర్ గ్యాస్ షెల్స్ ఎక్జాస్ట్ అయిన తరువాత ఫైరింగ్ ఓపెన్ చేశారు. డిటర్మినేషన్‌తో రాళ్లు తీసుకు వచ్చి వర్షం లాగా రాళ్లతో కొడుతూ ఉంటే చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా 54 మంది పోలీసులు ఏ విధంగా దెబ్బ తిన్నారో చూశారు. 6, 7 మందికి హెడ్ ఇంజూరీస్ అయ్యాయి. ఒక వ్యక్తి ఇప్పటికి కూడా క్రిటికల్ పొజిషన్‌లో ఉన్నారు. ఆ విధంగా ఎంతో మంది దెబ్బలు తిన్నారు..

మైసూరా రెడ్డి గారు ఒకప్పుడు హోం మినిస్టర్‌గా ఉన్నారు. నేను ఎంతో ఎక్స్‌పెక్ట్ చేశాను. మొన్న జరిగిన ఎలక్ట్రిసిటీ డిబేట్‌లో అతనిని అప్రీషియేట్ చేశాను. అతను కొద్దిగా ఎక్సర్‌సైజ్ చేసినట్లుగా ఉందీ, అతను చాలా చక్కగా ఎలక్ట్రిసిటీ పైన మాట్లాడారు ఐ మస్ట్ కాంప్లిమెంట్ హిమ్ అని చెప్పాను. ఈ రోజు కూడా మాట్లాడితే మంచి సూచనలు ఇస్తారేమో అనుకుంటే ఒకవైపు వారు అసలు ఏమి మాట్లాడుతున్నారో నాకు అర్థం కావడం లేదు. ఒకవైపు పోలీసులు ఆ విధంగా బిహేవ్ చేశారు అంటున్నారు. రెండో వైపు పోలీసుల మీద రాళ్లు కొడుతుంటే ఎందుకు రక్షణ ఇవ్వలేదు అంటున్నారు. వారు ఏమి మాట్లాడుతున్నారో నాకు అర్థం కాలేదు. ఆ విధంగా వారు ఇష్టం వచ్చినట్లు ప్రవర్తన చేయడంతో అన్‌ఫార్చ్యునేట్లీ అక్కడ ఉన్న డి.సి.పి ఫైర్ ఓపెన్ చేయమన్నారు. ఆయన ఎక్కడ. నుంచి కో ట్ చేశారో నాకు తెలియదు.

డా. ఎమ్.వి. మైసూరా రెడ్డి:– ఎఫ్.ఐ.ఆర్ కాపీ మా దగ్గర ఉంది.

SRI T. DEVENDER GOUD: I am also having F.I.R. F.I.R copy నేను తెప్పించుకున్నాను. నేను మీకు కూడా పంపిస్తాను. ఆ విధంగా ఫైర్ ఓపెన్ చేయడం జరిగింది. అక్కడ ఇద్దరు చనిపోవడం జరిగిందని చెప్పి మీ అందరికీ తెలియ జేస్తున్నాను. మీరు అందరూ కూడా ఆలోచన చేయండి. నిజంగా టి.వి లు లేకపోయినట్లయితే చాలా మంది అనుమాన పడేవారు. నిజంగా పోలీసులు దౌర్జన్యం చేశారు అనుకునేవారు. టి.వి లు చాలా స్పష్టంగా చూపాయి. మొత్తం ప్రొసెషన్ అంతా

జగజీవన్ రామ్ స్టాట్యూ వైపుకి వెళ్లాలి. సడెన్‌గా ఎందుకు రూటు మార్చారో మీరు ఒకసారి ఆలోచన చేయండి.ఇంత పెద్ద సంఖ్యలో పోలీసుల పైన పడిపోవడంతో వారు ఏమి చేస్తారు? వ్యాన్స్ తగులబెడుతున్నారు. అక్కడ సెంటర్‌లో పెట్రోల్ బంక్ ఉంది. పెట్రోలు బంక్ పేలిపోయినట్లయితే ఉద్యమ కారులకు ఎంత ఇబ్బంది అయ్యేదో ఒకసారి ఆలోచన చేయండి. అక్కడి వారికి ఎంత ప్రమాదం అయ్యేదో ఒక్కసారి మీరు ఆలోచన చేయండి. కనుక వాటిని అన్నిటినీ ఒకసారి అర్థం చేసుకుని, ఏ విధంగా, ఏ పరిస్థితుల్లో ఇటువంటి సిట్యుయేషన్ వచ్చిందో మీరంతా అర్థం చేసుకోవాలని తెలియ జేస్తున్నాను. ప్రతిపక్షాల వారు చాలా మాట్లాడారు. చాలా మంది విమర్శించే విషయం పైన వెళ్లారు. నేను ఇంతకు ముందే చెప్పాను. ప్రభుత్వ పరంగా చేయవలసిన కార్యక్రమాలు మా వంతు మేము చేశాము. మంచో, చెడో ప్రజలు నిర్ణయిస్తారు. కాబట్టి ఇంకా దానిని పొడిగించ వద్దు అని కోరుతున్నాను. చాలా విషయాలు చెప్పారు. ఒవైసీ గారైతే తెలుగు సేనను చూశారంట. ఏమి సేన చూశాడో నాకు అర్థం కాలేదు. అతను ఏదో రెస్పాన్సిబుల్ పర్సన్. అంతో ఇంతో ఇంగ్లీషులో నాలుగు ముక్కలు మాట్లాడతాడు అనుకుంటే – నేను తెలుగు సేన చూశాను అంటాడు. లేకపోతే మీకు ఏమీ రెస్పాన్సిబిలిటీ ఉండదా అంటాడు. తమ నలుగురి ప్రాణాలు త్యాగం చేస్తాను అంటాడు. మాకు మీ ప్రాణాలు అవసరం లేదు కానీ మీ కాన్‌స్టిట్యుయన్సీలో బిల్లులు కట్టించండి సరిపోతుందీ అని తెలియజేస్తున్నాను. మీ దగ్గర ఎంత మంది బిల్లులు కడుతున్నారో, ఎంత మంది బిల్లులు కట్టడం లేదో మీరు చూడండి. మాకు ఉన్న సమస్య అంతా రెవిన్యూ.. రెవిన్యూ కలక్షన్ సమస్య ఉంది. విద్యుత్ రంగాన్ని బాగు చేయడానికి చేసే ప్రయత్నంలో మీరంతా చెప్పండి కానీ మేము ఏదో ఊగి పోతాము, ఊగిపోతే సరిపోతుంది అనుకుంటే సరిపోదు. మాకు బాధ్యత ఉంది. ఆ బాధ్యత నిర్వర్తించవలసిన కర్తవ్యం మా చేతులలో ఉంది. తప్పకుండా దానికి ఏ అడ్డంకులూ లేకుండా నిర్వహిస్తాము. డెమక్రటిక్ పైన, డమోక్రటిక్ ప్రిన్సిపుల్స్ పైన పూర్తి విశ్వాసం ఉన్న ప్రభుత్వం మా ప్రభుత్వం అని చెప్పి మీ అందరికీ తెలియజేసుకుంటున్నాను. కాకపోతే హెల్ప్‌లెస్ సిట్యుయేషన్‌కి మాత్రం తీసుకు రాకండి. ఆ విధంగా తీసుకు రావడం భావ్యం కాదని మీ అందరికీ తెలియజేసుకుంటున్నాను.

చాలా మంది సభ్యులు చాలా విషయాలు చెప్పారు. నాగేందర్ గారు వారి విషయాలు చెప్పారు. ఆ విషయాల జోలికి నేను పోదలచుకోలేదు. ఏదో తంటాలు పడ్డారు. ఆ సబ్జెక్టులోకి వెళ్లదలచుకోలేదు.

( కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి అతనికి కూడా దెబ్బలు తగిలాయి అన్న మాటలు)

అతను రాగానే నాకు చూపెడితే నాకుబాధ అయింది. ఇతను ఎందుకు పోయాడు అక్కడికి అనుకున్నాను. నాకు ఎంతో బాధ అయింది. మరి ఆరోజు బాధ్యత గల వ్యక్తి దివాకర రెడ్డి గారు ఇక్కడ ఉన్నారు. చాలా చక్కగా ఆయన చెప్పవలసింది చెబుతున్నారు. ఉద్యమం అక్కడ నుంచి నడుస్తూ వస్తుంటే ప్రతి 5 నిముషాలకు రాజయ్య గారు కోమాలోకి వెళ్లిపోయారు, కోమాలోకి వెళ్లిపోయారు అంటారు. రాజశేఖర రెడ్డి చల్లగా అయిపోయాడు అని ఒకసారి, ఇంకో సారి కోమాలోకి వెళ్లిపోయాడనీ అంటారు. ఇది ఎవరైనా నిజంగా చేయవలసిన పనేనా? ఒకవైపు 15, 20 వేల మంది క్రౌడ్ వస్తున్నది. మొత్తం ఉద్యమం ఒక దగ్గర గ్యాదర్ అవుతున్నది. 10 మంది ఒక దగ్గర చేరితేనే ఎన్నో సమస్యలు వస్తాయని తెలిసిన వ్యక్తులు మాట్లాడవలసిన మాటలేనా? వుయ్ హేవ్ టు వెరిఫై. ఇమీడియట్లీ ఈ విధంగా రాజయ్య గారికి ఏమీ జరగలేదు. బాగానే ఉన్నారు అని చెబుతున్నారు. అక్కడ పోలీసులకు మా ఆఫీసర్స్ చెబుతున్నారు. వారు ముందుకు వస్తున్నారు. తోసుకు వస్తున్నారు. మా పోలీసులు చాలా సేపటి నుంచి ఆపుతున్నారు. అయినా ఒక బ్యారికేడ్ దాటేశారు. రెండవ బ్యారికేడ్ దాకా వస్తారని ముందుకు పోతుంటే – ఇంత లోపల రాజయ్య గారు చనిపోయారు అని పెద్ద లొల్లి పెడుతున్నారంట. ఏమిటి అధ్యక్షా ఇది? ఈ విధంగా కొంత మంది పుకారులు లేపుతూ, ఇంకా ఈ ఉద్యమాన్ని ఉద్రిక్తతకు తీసుకు రావడానికి ప్రయత్నం చేస్తూ, ఇంకా ఏదో ఒక రకంగా హింస జరగాలి, ఫైరింగ్ జరిగితే తప్ప మేము నిరాహార దీక్ష విడిచేటట్లు లేదు అనుకుంటే దానికి మేము ఏమి చేసేది? ప్రీ ప్లాన్డ్‌గా ఏదో హింస జరగాలనే ఉద్దేశ్యంతో మీరు ఇక్కడికి వచ్చారు తప్ప ఇంకొకటి కాదని తెలియజేస్తున్నాను. ఎక్కడికి పోయారు

మీరంతా? మేము ఎంతో ప్రశాంతంగా నిర్వహిస్తాము, పర్మిషన్ ఇవ్వండి అని చెప్పిన ఒక్క కాంగ్రెస్ నాయకులు ఎవరూ కూడా కనపడలేదే? కమ్యూనిస్టులే తంటాలు పడుతున్నారు. క్రిందా, మీదా పడుతున్నారు. కాంగ్రెస్ నాయకులు మాత్రం ఎవరూ కనపడలేదు. ఆ విధంగా పర్మిషన్ తీసుకున్నారు. గొడవలు చేయించారు. 4, 5 గంటలకు నిరాహార దీక్ష విరమిస్తాము అన్నారు. మాకూ సంతోషమే. మిమ్ములను నిరాహార దీక్షలో ఉండమని కోరలేదు. కానీ ఇంత జరిగితేనే మేము నిరాహార దీక్ష విరమిస్తాము అని మీరు అట్లా ముందే అనుకుంటే మేము ఇంకా కొంచెం జాగ్రత్తలు తీసుకునే వాళ్లం. మేము కూడా ఇంకా ఎక్స్‌ట్రా ప్రికాషన్స్ తీసుకునే వారం. మనుషులు ఒక రకంగా చచ్చిన తరువాతే మేము అందరమూ కూడా నిరాహార దీక్షలో నుంచి లేస్తాము, మాకు ఇంత కంటే మంచి అవకాశం దొరకదు అని ముందే డిటర్మైండెడ్‌గా ఉంటే మమ్ములను ఏమి చేయమంటారో ఒకసారి ఆలోచన చేయమని కోరుతున్నాను. నేను దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ పద్ధతి మంచిది కాదు అని చెప్పి నేను ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. ఎవరైతే పోలీసు ఆఫీసర్స్ ఉన్నారో వారిని అందరినీ కూడా చాలామందిని పరామర్శ చేశాము. గౌరవ ముఖ్యమంత్రిగారు వచ్చారు. ఆ రోజు చూడడం జరిగింది. దురదృష్టవశాత్తు ఇద్దరు చనిపోవడం జరిగింది. ఒకరి కండిషన్ చాలా సీరియస్‌గా ఉంది. అట్‌మోస్ట్ మెడికల్ కేర్ తీసుకుంటున్నారు అని తెలియజేసుకుంటున్నాను.

మరొకసారి కోరుతున్నాను. ఈ ఉద్యమం ఎకనామిక్ ఇష్యూపైన జరుగుతున్నది. కనుక దీని పైన మీరు తీసుకున్న నిర్ణయం మీరు తీసుకున్నారు. మేము తీసుకున్న నిర్ణయం మేము తీసుకున్నాము. మా లైన్ ఆఫ్ థింకింగ్‌లో ఇంత కంటే వేరే గత్యంతరం లేదు. అన్ని ఆప్షన్స్ క్లోజ్ అయ్యాయి. ఇది చాలా ఇంపార్టెంట్ రంగం. ఇది బాగుపడితేనే పరిశ్రమలు బాగుపడతాయి. ఇది బాగుపడితేనే నిరుద్యోగం బాగుపడుతుంది. ఇది బాగుపడకపోతే అంధకారం అవుతుంది వ్యవసాయం సరిగా నడవదు. అన్ని విధాల సమస్యలు వస్తాయి. బాధాకరమైన విషయం అయినా సరే ఈ రంగాన్ని బాగు చేయాలి. ఇది బాగు చేస్తేనే ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టగలుగుతాము అనే ఉద్దేశ్యంతోనే ఆ థింకింగ్‌లోనే ముందుకు పోతున్నాము. అదే విధంగా ఇది సాధ్యం కాదు. ఎట్టి పరిస్థితుల్లో దించవలసిందే అని మీరు చెప్పారు. దీనికి ఒక ఎండింగ్ పెడదాము. ప్రజలు నిర్ణయిస్తారు. మంచి చేస్తే దీని మూలంగా మనకు మంచి ఫలితాలు వస్తాయి. ప్రజలు మనకు సపోర్టు చేస్తారు.

మ.1.50

లేదు, మేము పెంచిన తరువాత కూడా ఫలితాలు ఇవ్వకపోతే తప్పనిసరిగా శిక్షిస్తారు. అందుకు మేము సిద్ధమే అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. దానికి మేము అన్ని రంగాలలో ముందుకు పోతున్నాము. ఎంత ఎడ్యుకేట్ చేయవలెనో అంత చేశారు. ఎంత ముందుకు వెళ్లవలెనో అంత వెళ్లి చేస్తున్నారు. నేను మరొకసారి వారికి అప్పీల్ చేస్తున్నాను. శాసన సభ సమావేశాలు ప్రారంభమై ఇప్పటికి 15 రోజులు అయిపోయింది. ఇంతవరకు బడ్జెట్ మీద కానీ, డిమాండ్స్ మీద కానీ చర్చ జరగలేదు. అనేక బిల్స్ సభ ముందుకు వచ్చేవి వున్నాయి. అవి ఇంతవరకురాలేదు. క్వశ్చన్ అవర్ లేదు. రోజు ఇదే జరుగుతున్నది. ఇప్పటికైనా ప్రశాంతంగా దీనిని ముగించుకుని మనందరం హుందాతనంగా ఇంకా వేరే కార్యక్రమాల మీద దృష్టిసారిద్దామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి:-** మొన్న జరిగిన పోలీసు కాల్పులకు సంబంధించి ప్రభుత్వానిది తప్పా , లేక ఉద్యమకారులది తప్పా అనేది తేల్చడానికి ఒక సిట్టింగ్ హైకోర్టు జడ్జితో జుడీషియల్ ఎంక్వయిరీ వేయమని అడిగాము.

**(అధికార పక్షం నుంచి అంతరాయం)**

వారు మాట్లాడుతున్నప్పుడు మేము ఏమీ మాట్లాడకుండా విన్నాము. కానీ వారు మాత్రం మేము మాట్లాడుతున్నప్పుడు ఇంటరప్ట్ చేయడం సాంప్రదాయమా? ఇదేమి పద్ధతి? చనిపోయిన వారికి 5 లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని

అడిగాము. తుపాకి లొక్కెళ్ళి కాల్చారని ఎం.ఎల్.ఏ. గుమ్మడి నరసయ్యపైన, సి.పి.ఐ. జనరల్ సెక్రటరీ సుధాకరరెడ్డిపైన, మరొక 20 మందిపైన పెట్టిన తప్పుడు కేసులను విత్‌డ్రా చేయించమని అడిగాము. క్షతగాత్రులకు 50 వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వమని అడిగాము. చివరగా ఈ మొత్తానికి కారణమైన పెంచిన కరెంటు ఛార్జీలను 'రోల్ బ్యాక్' చేయమని అడిగాము. ఇవి చేస్తారా, చెయ్యరా అనేది స్పెసిఫిక్‌గా చెప్పమని కోరుతున్నాము.

**డా. ఆర్. రవీంద్రనాథరెడ్డి (అలంపూర్):-** అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడిన వారందరికి సమాధానం చెప్పడం, నేను మాట్లాడిన దానికి చట్టం గురించి చెప్పడం జరిగింది. బందు నిర్వహించడం వలన ప్రజలకు నష్టం జరుగుతుంది. వాటి ఫండమెంటల్ రైట్స్ ఇన్‌ఫ్రింజ్ అవుతున్నాయి. దీని వలన రాష్ట్రానికి ఎన్నో కోట్ల రూపాయల నష్టం జరుగుతుంది. పబ్లిక్ ప్రాపర్టీలకు నష్టం జరుగుతుంది గనుక దీని విషయంలో ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేసిందా, అని అడగడం జరిగింది. 1997వ సంవత్సరంలో కేరళలో సి.పి.ఎం.పార్టీ బందుకు పిలుపు ఇచ్చిన పర్యవసానంగా ఇద్దరు ఇండస్ట్రియలిస్టులు కోర్టుకు వెళ్లడం జరిగింది. ఈ బందు వలన సామాన్యమానవుడు నష్టపోతున్నాడు. వాడు మ్యూట్ సఫరర్ అవుతున్నాడని అప్పుడు కేరళ హైకోర్టు అబ్జర్వ్ చేసింది. వారు బందు నిర్వహించడం వలన ప్రజలందరు అంగీకరిస్తున్నారనే అభిప్రాయంతో వున్నారు. అది పొరపాటు. కొన్ని లక్షల మంది ఈనాడు మ్యూట్ సఫరర్స్ అవుతున్నారు. అందుచేత వాళ్ల ఫండమెంటల్ రైట్స్‌ను కాపాడడానికి ఈ చట్టం తీసుకువస్తే బాగుంటుందని హైకోర్టు చట్టం చేస్తే తరువాత సి.పి.ఎం. పార్టీ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టుకు వెళ్లారు. సుప్రీం కోర్టు ఆయా రాష్ట్రాల అవసరాలను బట్టి చట్టం తీసుకురమ్మని చెప్పింది. చనిపోయిన వాళ్లకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని మేము కోరుతున్నాము. చట్టం లేనప్పుడు కాంపెన్జేషన్ ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వంపైన వున్నది. కానీ ఎప్పుడయితే చట్టం తీసుకువస్తారో
then the organisers will be held responsible for the sufferings caused to the general public. చట్టం తీసుకువచ్చిన తరువాత ఎవ్వరయితే బందు ఆర్గనైజ్ చేస్తారో వాళ్లే రెస్పాన్సిబుల్ అవుతారు. కనుక రేపు ప్రొద్దున బందుల వలన మనం నష్టపోకుండా సుప్రీం కోర్టు సజస్ట్ చేసిన చట్టాన్ని తీసుకురావడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదా? బందు నిర్వహించడం అన్‌కానిస్టిట్యూషనల్ అని చెప్పడం జరిగింది. Giving a Bundh Call by any association or organization or political party and enforcing the same is illegal and unconstitutional.
ఇది స్టేట్ సబ్జక్ట్. చట్టం తీసుకురావడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచన చేసిందా?

**SRI ASADUDDIN OWAISI (Charminar):** Madam Speaker, before I seek clarification from the Hon'ble Minister for Home, I want to know one small point from my Hon'ble friend Dr.Ravindranath Reddy. He had categorically gone on record and said some thing and his party's General Secretary Mr.Venkaiah Naidu says contrary to that. It is there in the newspapers. They belong to a responsible party, which is ruling the country. I request them to have some uniformity.

The Hon'ble Minister for Home has very well spoken. But unfortunately he has spoken as a spokesperson of police department and not as a Home Minister.

**( INTERRUPTIONS )**

**SRI K.VIDYADHARA RAO:** The Home Minister has rightly said that Mr. Asaduddin Owaisi has got wonderful vocabulary and is trying to twist the matters.

**డా. ఆర్. రవీంద్రనాథరెడ్డి:-** వెంకయ్యనాయుడుగారి స్టేట్‌మెంట్, మేము చెప్పింది కాంట్రాండిక్టరీగా వున్నదని అసదుద్దీన్ ఓవైసీగారు అంటున్నారు. కాంట్రడిక్టరీ లేదు. మేమ చట్టం తీసుకురమ్మంటున్నాము. చట్టం తీసుకురానంతవరకు the Government will be held responsible and once the Act comes into effect the organisers will be held responsible.

**SRI ASADUDDIN OWAISI :** During my speech I have demanded for a judicial enquiry with a sitting High Court Judge. I would like to know as to whether the Government is agreeing for it. Recently, not too long ago, in West Godavari district two farmers have died in the police firing and the Hon'ble Chief Minister had acceded to our requests and ordered for a judicial enquiry. Similarly, when Ramiza Bee's case happened the then Chief Minister Late Dr.Channa Reddy also accepted for the judicial enquiry. So precedents are there and I would like to know whether the Government is going to accept for it.

In the year 1996 the High Court had categorically stated that whenever there is a police firing and if any person dies in that firing then a case under section 302 (Murder) of I.P.C. should be booked against the concerned police officers. After the enquiry is completed, the Government can close the F.I.R.

Thirdly, a case is booked against the Hon'ble Member Mr.Gummadi Narasaiah along with the Secretary, C.P.I. and other leaders of Progressive Democratic Front. Why doesn't the Government withdraw those cases?

The Government is trapped in a political cobweb. By ordering a firing the Chief Minister has shot himself in the foot. Yesterday, the Chief Minister was in a very high emotion and also his voice was choking. It is not good. The Government means the Chief Minister along with his Council of Ministers and not the Chief Minister along with the police force. I request the Government to look into this matter and accept our reasonable demands. We are neither asking the Government to get stars from the sky, nor we are asking them to get a piece of Moon from there.

The Hon'ble Minister has said that I have mentioned about the Telugusena. O.k. Let the Government prove it wrong by ordering for a judicial enquiry. Let the facts come out and whole world knows the truth. Every time the Chief Minister talks about the transparency. We are also for

transparency and let the Government order for judicial enquiry and prove that we are wrong. According to me Telugusena people were there, let the Government prove it wrong, let the facts come out.

మ. 2.00

శ్రీ నోముల నర్సింహయ్య: అధ్యక్షా, గౌరవ హోం శాఖ మంత్రిగారు అనేక విషయాలను ఆందోళనతో చెప్పారు. కానీ ఫైరింగ్‌కు సంబంధించి కనీస నియమాలు కూడా పాటించకుండా నేరుగా పోలీసులు కాల్చినందువల్ల వ్యక్తులు చనిపోవడం జరిగింది. వేలాది మంది ప్రజలు వస్తే, మీ పోలీసులు కూడా వందలాది మంది, వేలాదిమంది వచ్చారు. ఫైరింగ్ జరుగకుండా ఎందుకు ఆపలేకపోయారు? ఫెన్సింగులు వేశారు. మొదటి ఫెన్సింగ్ కూడా దాటకముందే ఎందుకు ఫైరింగ్ అయ్యింది? ఓల్డ్ ఎంఎల్ఏ క్వార్టర్స్‌లో సాక్షాత్తు నిరాహార దీక్షలో వున్న ఎంఎల్ఏలను అందరినీ విపరీతంగా దెబ్బలు కొట్టి దౌర్జన్యం చేసిన పరిస్థితి ప్రజాస్వామ్య వ్యవస్థకే సిగ్గుచేటు. అందరూ ముక్కున వేలు వేసుకున్నారు. దాని పైన ఏవిధమైన ఎంక్వయిరీ లేదు.

(ఇంటరప్షన్స్ )

నేను గౌరవసభ్యులను కోరేది ఒకటే. తమ ద్వారా గౌరవసభ్యులకు, ప్రభుత్వానికి నా విజ్ఞప్తి ఏమిటంటే తగు న్యాయం జరగాలనేది. నిన్న కాల్పుల్లో చనిపోయిన వారు కానీయండి, ఆస్పత్రులలో బుల్లెట్ గాయాలతో , లాఠీలతో తలలు పగిలి మెదడు చిట్లినవారంతా *దళిత వర్గాలకు, అట్టడుగు వర్గా లకు చెందిన వారు. వారు ఏనాడు తుపాకి ఎలా వుంటుందో కూడా ఎరుగని వారు. వారిని ఉగ్రవాదులని ముఖ్యమంత్రి చెబుతున్నారు. వారు ఎవరో పరిశీలించిన* తరువాతనే ఎక్స్‌గ్రేషియా యివ్వవలసిందిగా కోరాము. హోం శాఖ మంత్రిగారు ఏమీ మాట్లాడలేదు. ఇప్పుడు జరుగుతున్న చర్చ నిన్న జరిగిన ఫైరింగ్‌తో సంబంధం లేకుండా వుంది. ముఖ్యమంత్రి గారు ప్రపంచస్థాయిలో పేరుప్రఖ్యాతులు గాంచినవారు , కాదని మేము అనడం లేదు. అన్ని విషయాలు అందరూ చూస్తున్నారు. జాతీయ స్థాయిలో చర్చ జరగాలని వారనడం వెల్ అండ్ గుడ్. మేము కాదనడం లేదు. ఫేక్ ఎన్‌కౌంటర్స్ కానీయండి, నిన్న జరిగిన బ్రూటల్ ఫైరింగ్ కానీయండి,వీటన్నింటిని లైవ్ చేస్తూ కొన్ని ఛానల్స్ వారు టెలీకాస్ట్ చేశారు. ఆంధ్రప్రజలందరూ చూశారు. వీటన్నింటిని గురించి ఎంక్వయిరీ చేయించడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంటే ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలు హర్షిస్తారు. దీనికి సంబంధించి హోం శాఖ మంత్రిగారు ఏమిచేయబోతున్నారో సెలవీయలేదు. హోం మినిస్టర్ గారు యిచ్చిన స్టేట్‌మెంట్‌లో ఒకటే విషయం వుంది. బాలస్వామి బిలాంగ్స్ టు సిపియం పార్టీ అని వుంది. వారి ఇంటెలిజెన్స్ అంత గొప్పగా వుంది. వారిని రెక్టిఫై చేసుకోవలసిందిగా కోరుతున్నాను. నిన్న ఆసుపత్రిలో చేరినవారందరూ కూటికి, గుడ్డకు లేని పేదలు అని నిరూపించే క్యాసెట్ కూడా తెచ్చాము. గాయపడిన పోలీసులను కూడా మేము పరామర్శించి వచ్చాము. పరిస్థితి చాలా దారుణంగా వుంది. వారు ఎక్స్‌గ్రేషియా గురించి ఒక్క మాట చెప్పలేదు. సుధాకరరెడ్డిగారు సిట్టింగ్ హైకోర్టు జడ్జ్‌తో ఎంక్వయిరీ చేయించమంటే దాని గురించి ఒక్క మాట కూడా ఎత్తలేదు. పారదర్శకత గురించి మాటిమాటికి చెబుతారు ప్రపంచవ్యాప్తంగా పేరున్న మన ముఖ్యమంత్రిగారు. అధ్యక్షా, వీటన్నింటికి కారణం ఒకటే. మాట్లాడితే ప్రపంచబ్యాంక్ అంటున్నారు. ప్రపంచబ్యాంకు ఏమి షరతులు పెట్టింది? ఎందుకు విద్యుత్ ఛార్జెస్ పెంచవలసివచ్చిందని అనేక సార్లు డిమాండ్ చేశాము. ఇది ఆర్థికపరమయిన విషయమని హోం మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు అంటున్నారు. మనం ప్రజాస్వామ్యం పేరు చెబుతున్నాము. ప్రజాస్వామ్యం పట్ల విలువ వుందని అంటున్నాము. శాసనసభను పరిగణనలోనికి తీసుకొని ఫలానా షరతులు వున్నాయని, అందువల్ల ప్రపంచ బ్యాంకుకు తల వొగ్గవలసి వచ్చిందని చెప్పడానికి ప్రభుత్వాన్ని ముందుకు రమ్మనండి . ఆ షరతులను బయట పెట్టకుండా యింకా రెండు సార్లు పెరుగుతాయంటున్నారు. ఈ విద్యుత్ ఛార్జెస్ భరించలేము అని ఆంధ్రులంతా ముక్తకంఠంతో మొత్తుకుంటున్నారు. మేము రోల్ బ్యాక్ చేయవలసిందిగా కోరుతున్నాము. ముఖ్యమంత్రిగారు, హోం మంత్రిగారు ఒక విషయం సెలవిచ్చారు. ప్రజలే మమ్ములను నాలుగేళ్ల తరువాత దింపుతారని వారన్నారు. మేము మీ రాజకీయ భవిష్యత్తునే కోరుతున్నాము సోదరా. మీ నుండి మేము గుంజుకుంటామని చెప్పడం లేదు. వ్యక్తిగత కక్షతో చెప్పడంలేదు. ప్రజల ఆందోళన గురించి, ప్రజల ఆర్థిక భారం గురించి గమనించమని అంటున్నాము. అధ్యక్షా, గౌరవ హోం

మంత్రిగారు బెంగాల్ గురించి చెప్పారు. దానికి సంబంధించి జ్యోతిబసుగారు ఎంత పారదర్శకతతో వ్యవహరించారో, ఏరకంగా ఎంక్వయిరీ చేయించారో, ఆ రకంగా చేయించడానికి మీరు సిద్ధంగా వున్నారా? జ్యోతిబసు ఆదర్శం అంటున్నారు కదా. జ్యోతి బసు ఏ అంశంకోసం చేశారు అనేది గమనించవలసిందిగా కోరుతున్నాను. గత 90 రోజులుగా లాఠీ దెబ్బలతో తలలు పగిలి , ఎంతో ఆవేశంతో, ఆందోళనతో లేచీ, లేవలేక ఆంధ్రదేశ వ్యాప్తంగా వున్న కార్యకర్తలు ఆందోళనకు దిగితే ఈ రకంగా అనడం భావ్యమా? అధ్యక్షా, నేను కోరేది ఒకటే. ఒక శాసనసభ్యుడు శాసనసభలోకి వస్తానంటే రానీయకుండా ప్రెస్ గొంతు నొక్కి చేయడం జరిగింది. ఆ అంశం యఫ్ఐఆర్‌లో లేనట్లు తెలిసింది. ఇది నీతిబాహ్యమయిన పోలీసు చర్యగా గుర్తించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. బందు గురించి చెబుతున్నాను. మిత్రుడు ఓవైసి చెప్పినట్లుగా అనేక సందర్భాల్లో ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసన తెలియజేయడం కోసం బంద్ చేసే హక్కు మాకు వుంది. మాట్లాడితే ప్రజాస్వామ్యం అంటారు. కీర్తిశేషులు రామారావుగారు బ్రతికివుంటే ఎంత తల్లడిల్లి వుండేవారో, ఏమయి వుండేవారో? ప్రపంచ బ్యాంకు షరతుల గురించి వారికి తెలిసి వుంటే వారు అంతగా తల్లడిల్లి వుండేవారు. ముఖ్యమంత్రిగారు పాజిటివ్‌గా రిసీవ్ చేసుకొని స్పందించవలసిందిగా కోరుతున్నాను. ఉగ్రవాదులు అనే మాట ముఖ్యమంత్రిగారు అంటున్నారు. న్యూ డెమోక్రసీ వారు, బీడీ కార్మికులు చలో అసెంబ్లీ కోసం వస్తే ఏమి చేసిందీ అందరికి తెలుసు. టిడిపి అభ్యర్థికి సుల్తానాబాద్‌లో మద్దతు యిచ్చిన సంగతి కూడా అందరికీ తెలుసు. ఉగ్రవాదులను వాడుకుంది మీరు. దయచేసి మసిపూసి మారేడుకాయ చేయకండి ఆంధ్ర ప్రజలను. ఆంధ్ర ప్రజలపైన భారం వేయకండి అని సవినయంగా తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ యస్. చంద్రమోహన్‌రెడ్డి (సర్వేపల్లి): అధ్యక్షా, గత మూడు మాసాలుగా 230 బస్సులను ధ్వంసం చేశారు. ఎవరు బస్సులను ధ్వంసం చేశారు? ఏ పార్టీ కార్యకర్తలు ధ్వంసం చేశారు? దీనివల్ల రేపు బస్ ఛార్జెస్ పెంచవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. 60 పైసలు పెంచవలసిన పరిస్థితికి కూడా యిదే కారణం . వారిలో ఎంతమంది మీద చర్యలు తీసుకున్నారు? నష్టాన్ని రికవరీ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారా? అదే విధంగా గ్రామసభలకు వచ్చిన ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్ వారి జీపులను పగలగొట్టారు. అనేక ఆస్థులను ధ్వంసం చేశారు. వారిపైన చర్య తీసుకోకపోతే భవిష్యత్తులో ప్రభుత్వ ఆస్థులను, ప్రజల ఆస్థులను ధ్వంసం చేసే ప్రమాదం వుంది. దాన్ని అడ్డుకోవడం కోసం మంత్రిగారు ఏమి చర్యలు తీసుకుంటారో తెలుపవలసిందిగా తమ ద్వారా కోరుతున్నాను.

మ.2.10

శ్రీమతి జి.అరుణకుమారి(చంద్రగిరి): అధ్యక్షా, 11 రోజుల నుండి గాంధేయవాద పద్ధతిలో మేము నిరాహారదీక్ష చేస్తూ ఉంటే....

(తెలుగుదేశం పార్టీకి చెందిన సభ్యులు ఓహో అన్నారు)

అధ్యక్షా, నేను మీ అనుమతితో మాట్లాడుతుంటే ఏమిటి ఇది అధ్యక్షా? అపహాస్యం చేయవద్దండి. 11వ రోజున మేమందరం దీక్షా శిబిరంలో కూర్చొని ఉంటే, మా మీదకు టియర్ గ్యాస్ వదిలారు. గాంధేయవాదం అంటేనే వాళ్లు ఉలికిపడుతున్నారు. మేమంతా అక్కడ కూర్చొని ఉండి ,ఇక ఇళ్లకు వెళ్దామనుకొని, కార్లల్లో బయల్దేరుతుంటే, ఎవరో సఫారీలు వేసుకొన్నవాళ్లు, వాళ్లు ఎవరో హోమ్ మినిస్టర్‌కే తెలియాలి, వచ్చి మమ్మల్ని, ఉపేంద్రగారిని, సుబ్బరామిరెడ్డిగారిని, సీనియర్ అయిన వెంకటస్వామిగారిని, పురుషోత్తమరెడ్డిగారిని వారందరినీ నా కళ్ల ముందే కొట్టడం జరిగింది.

(అంతరాయం)

ఊరుకోండి అసలు. అధ్యక్షా, మీ పర్మిషన్ తీసుకొని మట్లాడుతుంటే, ఇదేమిటి అధ్యక్షా,? అక్కడ మమ్మల్ని కొట్టడానికి మీరేమైనా పర్మిషన్ ఇచ్చారా? మేము వెంటనే మా డ్రైవర్‌తో కలిసి ప్రక్కనే ఉన్న రూమ్‌లో దాక్కొంటే, పోలీసులు అక్కడకు కూడ వచ్చి గదుల తలుపులు విరగ్గొట్టడానికి ప్రయత్నించారు. కార్ల అద్దాలు పగులగొట్టారు. నా కారులో రత్నాకర్‌రావుగారు కూడ ఉన్నారు. ఇది లేడి ఎం .ఎల్.ఏ కారు అని చెప్పి, అసెంబ్లీ పాస్ చూపించినా కారు అద్దాలు పగులగొట్టారు. కావాలంటే, హోమ్ మినిస్టర్ గారిని ఎంక్వయిరీ చేసుకోమనండి. ఓల్డ్ ఎం .ఎల్.ఏ. క్వార్టర్సు వెనుక ఒక ఓనర్ ఉన్నాడు . అతన్ని ఎంక్వయిరీ చేయండి. ఈ రోజున చనిపోయిన వారిని ముఖ్యమంత్రి రౌడీషీటర్ అంటున్నాడు. ఎలక్షన్స్‌కు ముందు ముఖ్యమంత్రి తిరుపతి వచ్చినపుడు గిరిధర్‌నాయుడు అనే రౌడీ షీటర్‌ను పిలిపించుకొని, ఆహ్వానించి, మాల వేసి, ప్రక్కన కూర్చోబెట్టుకున్నాడు . అదే రౌడీ షీటర్ మొన్న ఎస్.ఐ .జీపులో వచ్చి, మొన్న జరిగిన జన్మభూమి కార్యక్రమానికి వచ్చి మాతోబాటు సమానంగా కూర్చోవడం న్యాయమా అని హోమ్ మినిస్టర్‌గారిని అడుగుతున్నాను. 'సత్యమేవ జయతే' అని వ్రాసి ఉన్న గాంధీగారి బొమ్మను రోజూ చూస్తూ ఉండి కూడ అన్నీ అసత్యాలే చెపుతున్నారు. చిత్తూరు నుండి మాకు ఫోన్ వచ్చింది-- మా మహిళా కార్యకర్తలు టికెట్స్ కొనుక్కొని, ట్రెయిన్లలో రావాలనుకొంటే, వారిని తీసుకొని వెళ్లి క్రైమ్ స్టేషన్‌లో పడేసిన ఘనత కూడ మీకే దక్కింది.....

మేడమ్ స్పీకర్: క్లారిఫికేషన్ అడగండి.

శ్రీమతి జి .అరుణకుమారి : మహిళలను ఒక వర్గంగా చేసి, మహిళల మీద ఉసి గొల్పవద్దని ముఖ్యమంత్రిగారికి శతకోటి నమస్కారాలు చేసి వేడుకొంటున్నాను. మహిళలను కాపాడండి, హిందూ సాంప్రదాయాన్ని కాపాడండి అని అడుగుతున్నాను. స్త్రీత్వం అంటే సహనానికి,ఓర్పుకు, దయదాక్షిణ్యాలకు ప్రతిరూపం . అటువంటి మహిళలను కాపాడండి, హిందూ సాంప్రదాయాన్ని కాపాడండి.

శ్రీమతి పి.వరలక్ష్మి (విశాఖపట్నం-2): మేడమ్ స్పీకర్, గౌరవ సభ్యులు చాల అలిగేషన్స్ చేశారు The Hon'ble Floor Leader of MIM is making allegtions. He continuously talks about Telugu Sena. I don't know why they are often referring to Telugu Sena when such Telugu Sena is not at all existing.

(INTERRUPTIONS)

శ్రీ దాడి వీరభద్రరావు: అధ్యక్షా, ఎం .ఎల్.ఏ .క్వార్టర్సులో నిరాహారదీక్షలు చేయడం వల్ల, క్వార్టర్సుల్లో ఉండే శాసనసభ్యుల తాలూకు కుటుంబాలకు చాల ఇబ్బందులు కలిగాయి. తమరి అనుమతి లేకుండా, అక్కడ దీక్ష చేయడం వల్ల దాని ప్రభావం శాసనసభ్యులకే పరిమితం కాకుండా, రాష్ట్రంలో ఉన్నటువంటి మాబ్ అంతా ఇక్కడకు రావడం, దాని వల్ల తాము, తమ కుటుంబ సభ్యులు ఎటు వంటి ఇబ్బందులు పడ్డారో రెండు రోజులుగా శాసనసభ్యులు తమరి దృష్టికి తీసుకునివచ్చారు. ఇందాకే అరుణగారు చెప్పారు, వాళ్ల కార్ల అద్దాలు పగులగొట్టారని, రాజశేఖర్‌రెడ్డిగారి అద్దాలు పగులగొట్టారని. వీరు వారు అని కాకుండా, ఏ పార్టీ శాసనసభ్యులు అని చూసే పరిస్థితి లేని సందర్భంలో కార్ల అద్దాలు పగులగొట్టడం జరిగింది . అందుచేత ఇక నుండి అయినా సరే, ఎం .ఎల్.ఎ .క్వార్టర్స్‌ల్లో ఇటువంటి అనధికారిక కార్యక్రమాలను, తమరి అనుమతి లేకుండా, నిరాహారదీక్షలు, రాజకీయ సంబంధ యాజిటేషన్స్ జరగకుండా చర్యలు తీసుకొంటారా అని అడుగుతున్నాను.

రెండవది, మొన్న ఛలో అసెంబ్లీ జరుగుతున్నప్పుడు, ఇక్కడ సెషన్ జరుగుతున్నది . సెషన్ అయ్యాక, మేము ఇక్కడ నుండి బస్సుల్లో వెళ్దామనుకొంటే, బస్సులు లేని పరిస్థితి ఏర్పడింది. ఎందుకంటే, బస్సుల్ని బయటకు తీస్తే, బస్సులకు ఏమి

జరుగుతుందో అని, బస్సులో ఉండే 50 మంది శాసనసభ్యులకు ఏ ప్రమాదం జరుగుతుందో అని బస్సుల్ని బయటకు తీయలేదు . ఆ విధంగా శాసనసభ ఆవరణలో కూడ భయంగా ఉండవలసి వచ్చింది. కాబట్టి అటువంటి భయానక వాతావరణం భవిష్యత్‌లో ఏర్పడకుండా, రాజకీయ పార్టీలకు మీరు ఏదైనా ఆంక్షలు విధిస్తారా?

మూడవది, తమరి ద్వారా ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఇటువంటి ఉద్యమాలు చేస్తున్నప్పుడు, హైదరాబాద్‌లో ఉండే నాయకులు హ్యాపీగా ఉంటారు. అయితే, వీరి తాలూకు ఫోన్ ఇన్‌స్ట్రక్షన్స్‌ను రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో ఉండే గుండాలు, రౌడీలు అందుకుని, ఉద్యమాలకు వయలెన్స్ షేప్ తీసుకొనివస్తున్నారు. సిటీలో నలుగురు,అయిదుగురు గుండాలుంటే చాలు బంద్‌లు జరగడానికి. దానికి జనం, రాజకీయ పార్టీల కార్యకర్తలు అక్కర్లేదు.ఈ గుండాలను చూసి, ఎక్కడ తమ షాపులు ధ్వంసం అవుతాయో, ఎక్కడ మనుష్యుల ప్రాణాలకు ముప్పు కలుగుతుందో అని భయపడి, ఎవరిని చంపుతారో అని భయపడే షాపులను బంద్ చేస్తుంటే, అది మా తాలూకు ప్రభావమే అని చెప్పుకోవడం జరుగుతున్నది. ఈ సబ్జెక్టు మీద ప్రజలు కన్విన్స్ అయ్యే, బంద్ సక్సెస్ అయిందని ప్రజల్ని మిస్‌లీడ్ చేస్తున్నారు. అదే విధంగా రాస్తారోకోలు, ధర్నాలు చేస్తున్నారు. వీటిలో కూడ లా లెస్‌నెస్ ఉంటున్నది. ఎక్కడా చట్టం కాని, ధర్మం కాని కనిపించడం లేదు. రాస్తా రోకో అంటే అరగంటో, ముప్పావు గంటో చేయాలి కాని, ఉదయం 8 నుండి 12 గంటల వరకు చేస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తున్నారు. ఇటువంటి సందర్భాలలో వారి మీద పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు . దాని వల్ల ప్రజలు ఇన్‌కన్వినియన్స్ ఫీల్ అవుతున్నారు. ఒక్కొ క్కసారి , 30,40 మంది గూండాలు జిల్లా కలెక్టర్లను, జిల్లా అధికారులను కూడ నాలుగైదు గంటల సేపు నడిరోడ్డు మీద నిలబెట్టించి, ఘెరావ్ చేసిన సంఘటనలు కూడ ఉన్నాయి అంటే ఈ ప్రజాస్వామిక వ్యవస్థ ఎక్కడకు వెళ్లుతుందో అర్థం కాని పరిస్థితి ఉంది. కాబట్టి ఇటువంటి వాటిని అరికట్టేందుకు ఏ రకమైన చర్యలు తీసుకొంటున్నారు? ఇటీవలనే బంద్‌ల గురించి కేరళ హైకోర్టు తీర్పు ఇవ్వగా, దానిని సుప్రీంకోర్టు కూడ కన్‌ఫర్మ్ చేయడం జరిగింది. అంచేత దానిని కూడ దృష్టిలో పెట్టుకుని బంద్‌లపై, ధర్నాలపై, ఇల్లీగల్‌గా చేస్తున్న కార్యక్రమాల్ని అరికట్టేందుకు మీరు ఏ రకమైన చర్యలు తీసుకొంటారో చెప్పవలసిందిగా కోరుతున్నాను.

మ.2.20

శ్రీ టి . దేవేందర్‌గౌడ్ :– అధ్యక్షా, గౌరవ శాసన సభ్యులు కొన్ని క్లారిఫికేషన్సు అడిగేరు. సరే, ఉద్యమం పైన రకరకాల అభిప్రాయాలు చెప్పారు. ఇంతకు ముందు నా జవాబులో చెప్పాను. చాలా ఇ–మెయిల్సు వస్తున్నాయి, మనకూ వస్తున్నాయి. ఇవన్నీ కోట్ చేయాలంటే it will take a lot of time. I don't want to take time of the House. టైము రెండున్నర అవుతోంది, చాలా మంది ఇప్పటికే ఆకలితో ఉండి ఉంటారు.

అధ్యక్షా, ఈరోజు గౌరవ ప్రతిపక్ష నాయకులు రాజశేఖరరెడ్డి గారు కొన్ని విషయాలు అడిగారు. రవీంద్రనాథ్‌రెడ్డి గారు అడిగారు. సారీ, వారు మొదట అడిగేరు, చెప్పడం మరచిపోయాను. ఒక లైనులో పోతూ వుంటే మధ్యలో ఇంకో సబ్జెక్టు అడిగేరు. టర్న్ తీసుకోవడంలో ఇబ్బంది అయింది. ఈరోజు వారు ఒక యాక్టు గురించి చెప్పారు. ఆ సెటప్‌లో ఉన్నాం . ఉద్యమాలు జరుగుతాయి. కాకపోతే ఒక పరిమితి దాటి పోతే కష్టం . ఒక లిమిటేషను ఉంటుంది. ఆ లిమిటేషను దాటి, చివరకు ఎంటైర్ యాక్టివిటీ, పబ్లిక్ లైఫ్ డిస్టర్బ్ అయ్యేలా, బందులు, రాస్తారోకోలు చేస్తే, ఇన్నొసెంట్ పీపుల్ సఫర్ అవుతారు. They are not even part of it. They are not even part of the decision - decision to give a call for Bandh. బంద్ కాల్‌కు వారు పార్టీ కారు. వారికి సంబంధం ఉండదు. కాని వారు సఫర్ అవుతారు. గౌరవసభ్యులు చెప్పినట్లు, భయభక్తులుంటాయి. మనకు అనుభవాలున్నాయి. బందులు, లూటీలు చూశాము. అవి జరిగినపుడు సహజంగానే వారు భయపడి, బంద్ చేసుకుంటారు. ఒకరోజు బంద్ చేస్తే రాష్ట్రం మొత్తం మీద ఎంతో నష్టం కలుగుతుంది. ముఖ్యంగా ఆర్టీసీ విషయంలో మన మోహనరెడ్డి గారు చాలా బాధతో ఉన్నారు. ఎక్కువగా నష్టపోయింది తమ ఆర్టీసీయే ననీ, ఏడున్నర కోట్ల రూపాయలు నష్టం వచ్చిందని

చెబుతున్నారు. ఆర్టీసీ మేజర్ సఫరర్. కొన్ని వందల బస్సులు పోయాయి. లాసెస్ అవుతూ ఉంటాయి. We are in a Democreacy. ఏ రకంగా ఉంటే బాగుంటుందో దాని పైన డిబేట్ చేస్తే మాకు అభ్యంతరం లేదు. డిబేట్ లేకపోతే బందులు, డెమోక్రసీ, యాక్టివిటీలు ఆంధ్రప్రదేశ్‌లో ఆపుతున్నారనే అభిప్రాయం వస్తుంది కనక, Let us have a debate on it. . ఉద్యమాలు ఏ టైపులో నిర్వహించుకోవాలో, ప్రభుత్వం ఏ టైములో ఎలా బిహేవ్ చేయాలో, ఎవరికి ఎప్పుడు పర్మిషను ఇవ్వాలో అనేవి చర్చిస్తే మాకు అభ్యంతరం లేదు. దానిపైన డిబేట్ చేసి, కావాలంటే యాక్టు తీసుకురావచ్చు.

రాజశేఖరరెడ్డి గారు రెండు మూడు విషయాలడిగేరు. ముఖ్యంగా ఎంక్వయిరీ గురించి అడిగేరు. సుధాకరరెడ్డి గారిపైన కేసుల గురించి అడిగేరు. ఎలక్ట్రిసిటీ రోల్‌బ్యాక్ గురించి అడిగేరు. సుధాకరరెడ్డి గారు, గుమ్మడి నర్సయ్య గార్లపై కేసులు నేను తప్పకుండా పరిశీలిస్తాను. ఏ ఏ సెక్షన్సు క్రింద పెట్టారో చూస్తాను. అవసరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకుంటాను. అదే విధంగా జుడిషియల్ ఎంక్వయిరీ ఉంటే బాగుంటుందని చెప్పారు. ఓవైసీ గారు కొన్ని చెప్పారు. It is an open thing. మొత్తం మినిట్ – టు – మినిట్ లైవ్ టెలికాస్ట్ జరిగింది. ఏ విధంగా జరిగిందో, దీనికి ఎవరు కారకులో మొత్తం కేసెట్సు ఇస్తాను, చూడండి. మీరు చూడండి. గౌరవ సభ్యులకు ఇస్తాను చూడండి. ఏ విధంగా లైవ్ ప్రొసెషన్ స్టార్టు అయింది, ఎక్కడ బ్యారికేడ్స్ పోయాయి, ఎవరు ముందు స్టోన్ పెల్టింగ్ చేశారు. జెండాకర్రలు, పెద్ద కట్టెలు తీసుకుని ఎవరు ముందు స్టార్టు చేశారు. ఎక్కడకు వెళ్లాల్సి ఉంటే ఎటువైపు మళ్లేరో, యాక్చ్యువల్‌గా పర్మిషను ఎక్కడ ఉందో, ఏ వైపు క్రాస్ చేశారో. These are all facts. ఎలక్ట్రానిక్ మీడియా పుణ్యమా అని, ఎవరూ తప్పించుకునే పరిస్థితి లేదు. ఇన్‌క్లూడింగ్ ఫైరింగ్, టియర్ గ్యాసింగ్ . Whatever reaction taken by the police. ఆ విధంగా ఉన్న సందర్భంలో ఎంక్వయిరీ వేయడం వల్ల 'అవుట్ కం ' ఏదో వస్తుందని అనుకోవడం లేదు. There is all live-telecast. Let us see it and let us find out. దీనిలో చెప్పండి. మళ్లీ ఎంక్వయిరీ అవసరం లేదన్నది మీకు కూడా తెలిసిన విషయమే. ఎవరికి క్యాసెట్సు కావాలన్నా పంపిస్తాను. చూడండి. పొరబాటు ఆఫీసర్సుది ఉంటే చెప్పండి, తప్పనిసరిగా ఏ విధంగా ముందుకు నడవాలో ఆ విధంగా చేద్దాము.

రోల్‌బ్యాక్ మీద 7 రోజులు వేస్టు అయింది. దానిపైన సస్పెండయ్యారు. దానిమీదనే నిరాహారదీక్షకు కూర్చున్నారు. దాని పైనే నేను రిక్వెస్టు చేశాను. It is an economic activity. ఇదే పర్టిక్యులర్ ఇష్యూ మీద ప్రొలాంగ్డ్ యాజిటేషను వచ్చింది. ప్రజాస్వామ్యంలో మనం ఉన్నాం . దాని పైన ప్రజలే తీర్పు ఇస్తారు. మంచి జరిగితే మంచి అంటారు, చెడు జరిగితే చెడు అంటారు. ముఖ్యమంత్రి గారు ఒక ఆఫర్ ఇచ్చారు. కావాలంటే సభా కమిటీ ఏర్పాటు చేసుకోమన్నారు. కమిటీ ఫాం చేసి, ఇతర రాష్ట్రాలకు వెళ్లమన్నారు. సెక్టారు గురించి ఆలోచించమన్నారు. సెక్టారును ఇంప్రూవ్ చేసుకోవాలని సజెషన్సు ఇవ్వాలని చెప్పారు. మళ్లీ జనవరిలో రెగ్యులేటరీ కమిటీ కూర్చుంటే, జన్‌కో, ట్రాన్స్‌కో తరపున ప్రభుత్వం తప్పనిసరిగా కమిషన్ ముందుకు వెడతామని చెప్పారు. ప్రభుత్వమే ఇనీషియేటివ్ తీసుకుంటుంది. ఆ విధంగా ఎలాంటి అవకాశాలు ఉన్నప్పటికీ ప్రజలకు ఇబ్బందులు లేకుండా ఆ చర్యలు తీసుకుంటామని చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. కనుక దానిని పరిశీలించండి. సజెషన్సు ఇవ్వండి. అదే విధంగా ఎంఐఎం వారు కూడా అడిగేరు. ఇంతకు ముందు చెప్పాను. అదే విధంగా నర్సింహయ్య గారు అడిగారు. వెస్టు బెంగాల్ గురించి మాట్లాడితే, ఎందుకన్నారు. అది కూడా ఒక రాష్ట్రమే. ముఖ్యంగా, ఆ రోజు రైటర్ బిల్డింగులో పర్మిషన్ విషయంలో సేమ్ సిట్యుయేషను. They wanted to gherao. ఆ విధంగా ముందుకు వచ్చారు. '' ఆ పరిస్థితులలో ఒక రెస్పాన్సిబుల్ గవర్నమెంటుగా నేను ఆపేను '' అని జ్యోతిబసు గారు చెప్పారు. He is a matured politician. బాగా అనుభవం ఉన్న వ్యక్తి. No responsible Government will permit people to enter into the Assembly. ఆ విధంగా వారు చెప్పారు. ఫర్మ్ గా ఉన్నారు. అయినప్పటికీ దురదృష్టకరంగా 13 మంది చనిపోయారు. అక్కడ కూడా చాలా పెద్ద ఎత్తున జరిగింది.

నిన్న జరిగిన ఫైరింగును డిఫెండు చేసుకోవడం కోసం నేను చెప్పడం లేదు. అసెంబ్లీ మీదకు ఉద్యమకారులు వస్తే, ఈ అసెంబ్లీ పరిస్థితి ఏ విధంగా ఉండేదో చెప్పడానికి ప్రయత్నం చేస్తున్నాను.

చంద్రమోహనరెడ్డి గారు కాంపెన్సేషను గురించి అడిగేరు. ఓల్డ్ ఎంఎల్ఏ క్వార్టర్సు గురించి అరుణ గారు అడిగేరు. ఓల్డ్ ఎంఎల్ఏ క్వార్టర్సులో గం . 3.15 ని.ల ప్రాంతంలో నిరాహారదీక్ష విరమించడానికి ముందు చాలా మంది జనాలు గుమిగూడేరు. ఒక టియర్ గ్యాస్ షెల్ రావడం, దాన్ని అవతలకు తోసి వేయడం, దాంతో ఒక్కసారిగా జనం ముందుకు వచ్చి రోడ్డు మీద ఒక బస్సును, ట్రాన్స్‌కో వ్యాన్‌ను ధ్వంసం చేసి, ముందు ఉన్న సబ్ స్టేషను మీద పడటం జరిగాయి. బ్యాంకు గ్లాసు ప్లాంక్స్ ఇప్పటికీ ఉన్నాయి. స్టేట్ బ్యాంక్‌ను మొత్తం రాళ్లతో పగలగొట్టేశారు. డోర్సు ఓపెన్ చేయడానికి ప్రయత్నం చేశారు. అప్పుడు లాఠీ ఛార్జ్ చేయడానికి ప్రయత్నించారు. అది మీరు కాకపోవచ్చు. అక్కడ ఉన్న జనం సంగతి చెబుతున్నాను. ఆ విధంగా రాళ్లతో పగల గొట్టేరు. మీరున్న ఎంఎల్ఏ క్వార్టర్సులో ఉన్న పోలీసులను కూడా కొట్టి, బైట గేటు వేసేశారు. మీకు రక్షణగా ఉన్న వారిని కూడా తోసి, గేటు వేసేశారు. ఇప్పుడు చెబుతున్నారు. ఈ విధంగా పరిస్థితులు పెట్టుకుని, పోలీసులను బ్లేమ్ చేస్తూ ఉండటం దురదృ ష్టం . కనుక ఈ విధంగా మరొకసారి అపీల్ చేస్తున్నాను.

శ్రీ ఎన్. నరసింహయ్య :- ఎక్స్ గ్రేషియా ఇవ్వండి.

శ్రీ టి . దేవేందర్‌గౌడ్ :- ఇటువంటి ఉద్యమాలలో ఎక్స్ గ్రేషియా ఇవ్వడం సాధ్యం కాదు.

డా. వై.ఎస్. రాజశేఖరరెడ్డి :- మేడమ్ స్పీకర్ , ప్రభుత్వం తన తప్పిదాలను కప్పిపుచ్చుకోవడం కొరకు జుడీషియల్ ప్రోబ్‌కు ఒప్పుకోవడం లేదని తేటతెల్లం అవుతోంది. జుడీషియల్ ప్రోబ్ హైకోర్టు సిటింగ్ జడ్జి చేత వేస్తే, నిజాలు బయటకు వస్తాయి. ఈ ప్రభుత్వం చేసిన తప్పిదాలు బయటకు వచ్చి, ప్రపంచానికి తెలిసిపోతుందనే భయంతోనే వారు ఎంక్వయిరీకి ఒప్పుకోవడం లేదు కనుక దీనికి సంపూర్ణంగా నా నిరశన తెలియజేస్తున్నాను.

మ . 2 30

అన్యాయంగా, అతి దారుణంగా, మరి జన్మభూమికి సంబంధించి వెళ్లే ప్రజ లకు గానీ, అధికారులకు గాని యాక్సిడెంట్స్‌లో చనిపోతే, రు . 5 లక్షలు కాంపెన్సేషన్ ఇస్తూ, ఇక్కడ పోలీసులు అమాయకులను పిట్టలు కాల్చినట్లు కాలిస్తే, వారికి కాంపెన్సేషన్ ఇవ్వకపోవడం చాలా అన్యాయం . దీనికి తీవ్రమయిన నిరసన తెలియజేస్తున్నాము . వందల కొలదీ కార్యకర్తలు క్షతగాత్రులయి, హాస్పిటల్లో వుంటే వారిని ఏమాత్రం పట్టించుకోకుండా, పరామర్శించకుండా, వారికి ఏ విధమయిన కాంపెన్సేషన్ ఇవ్వకుండా ఉండేదానికి ప్రయత్నం చేస్తున్నారు . దీనిపట్ల మా తీవ్ర నిరసన తెలియజేస్తున్నాము . ఇవన్నీ కాకుండా, సిపి ఐ జనరల్ సెక్రటరీ సుధాకర రెడ్డి గారిపై, గౌరవ శాసనసభ్యుడు గుమ్మడి నరసయ్య గారిపై పెట్టిన తప్పుడు కేసులు విత్‌డ్రా చేసుకోకుండా ఇంకా కాలయాపన చేసే ప్రయత్నం చేయడం చాలా తప్పు . దీనిపైన మా తీవ్రమైన నిరసన వ్యక్తం చేస్తూ వీటన్నింటికీ మొత్తం మీద కారణమయిన 8 కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు, ఆశలకు భిన్నంగా కరంటు చార్జీలు ఉపసంహరణ కాకపోవడం పట్ల అన్నింటికంటే తీవ్రమయిన నేరంగా భావిస్తు, ఈ ప్రభుత్వం చేస్తున్న చర్యకు నిరసనగా మేము వాకౌట్ చేస్తున్నాము .

( కాంగ్రెస్ పార్టీ సభ్యులు సభనుండి వాకౌట్ చేశారు )

శ్రీ ఎన్ . ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, మేము మొదటి నుండి చెబుతున్నాము జరిగిన సంఘటన ఏదయితే ఉందో అది దురదృష్టకరం . ఇది సరైనది కాదు . దీనియొక్క మంచిచెడుల విషయంలో ప్రజలే నిర్ణయం చేస్తారు . అయితే మనం ఈ విషయం మీద ఎ క్కువ సమయం తీసుకోకుండా ఈరోజు రాష్ట్రంలో అనేక జిల్లాలు వర్షంలో మునిగిపోతున్నాయి .

గోదావరి నీటిమట్టం పెరుగుతోంది    ఈరోజు మా ఆల్ ఇండియా అధ్యక్షులు బంగారు లక్ష్మణ్‌గారు ఏరియల్ సర్వేకు వచ్చారు . ప్రభుత్వం వెంటనే సహాయకచర్యలు చేపట్టి దీని గురించి రేపు ఈ హౌస్‌లో ఏ ఏ చర్యలు తీసుకున్నారనేది వివరించితే బాగుంటుంది    అవసరం అయితే రేపు బిఏసిలో దీనికి సంబంధించిన విషయాలు అక్కడ రిపోర్టు ఇస్తే , పాజిటివ్‌గా వరదలపైన ప్రభుత్వం తీసుకొన్న లేటెస్ట్ పొజిషన్, సహాయకచర్యలు చెబితే బాగుంటుందని మనవిచేస్తున్నాను .

SRI ASADUDUDDIN OWAISI: Madam Speaker, our party has demanded for a judicial inquiry with a sitting Judge of High Court . According to the High Court judgment of 1996 and when the High Court had clearly given a direction that whenever police firing occurs and people die, a case under Section 302 of IPC should be booked against the concerned police personnel. The Government has wilfully ignored the High Court's direction. We have asked for exgratia to the deceased persons, compensation to the injured persons and that the false cases booked against our Hon'ble MLA, Sri Gummadi Narsaiah and others should be withdrawn. For all these issue, the Government has not agreed to. In to-day's "The Hindu' daily news-paper, an editorial which is in favour of the Government, is published. I will read one sentence from it. "The killing of two persons who have been shot down during a melee of demonstration over the power hike in Hyderabad deserves forthright condemnation. Mr. N. Chandrababu Naidu's Government will do well to the Opposition demand that a judicial inquiry be conducted into the whole incident, refused to do so would be patently unjust." I think, the Hon'ble Chief Minister might have gone through this editorial which has praised him and the same news-paper in its editorial has asked that if a judicial inquiry is not ordered, it will be unjust. Of-course, it is the prerogative of the Government. As a representative of the people, it is our primary responsibility to bring it to the notice of the Government. I don't know as to what prevents this Government, if it orders a judicial inquiry. Four innocent people have lost their lives in this gruesome incident. When this Government is categorically stating tt they are transparent, let them conduct a judicial inquiry and let the culprits be brought to the book.

Madam Speaker, it has been mentioned that there is a fear in my word of expression. The history of Andhra Pradesh will tell that MIM is a party which has given night-mares to various Chief Ministers of Andhra Pradesh. My name is "Asad" which means "Tiger" in arabic, therefore fear in "Asad" cannot be there.

Lastly, Madam Speaker, as the Government has not acceeded to our rightful demand for a judicial inquiry into the brutal killing of four innocent people by the police and since this Government is worse than the "Pollpot" regime, we are walking out.

(The Legislators of MIM party staged a walk-out.)

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ప్రభుత్వం ప్రజాస్వామ్యం గురించి అనేక విషయాలు చెప్పారు . నీతి విషయాలు కూడా చాలా చెప్పారు .. కాని ఇప్పుడు మేము మట్లాడుతుంటే సోదరులు కొందరు కోరస్ ఇస్తున్నారు . దయచేసి, ప్రభుత్వంలో పారదర్శకత ఉంటే రాజ్యాంగం మీద, చట్టం మీద నమ్మకం ఉంటే, సిట్టింగ్ జడ్జితో ఎంక్వయిరీ చేయించండి, వెంటనే వాస్తవాలు బయటకు వస్తాయి. మీకు ఎలక్ట్రానిక్ మీడియా ఉంది . వాస్తవాలు వెంటనే ప్రజలకు కూడా తెలిసే అవకాశం ఉంది దయచేసి జుడీషియల్ ఎంక్వయిరీ ఆర్డరు చేయకపోవడం చాలా బాధాకరం . చనిపోయినవారిలో బడుగు బలహీన వర్గాల వారు ఉన్నారు . వాళ్లంతా గాయాలతో తల లు పగిలి చస్తున్నవాళ్లు వున్నారు . వారికి కనీసం ఎక్స్‌గ్రేషియా ఇవ్వండి . ఇవి పోలీసు హత్యలే అని మేమంతా చెబుతుంటే దాని గురించిప్రభుత్వం ఏమీ చెప్పడంలేదు.. ఇంత చెబుతున్నా వారిపైన బ్రూటల్ కేసులు ఎత్తివేయడానికి సిద్ధపడడంలేదు . ఇది ప్రజల మధ్య, ప్రపంచబ్యాంకు మధ్య ప్రభుత్వం మధ్య పోరాటం జరుగుతోంది ఈ ప్రభుత్వ దుర్మార్గాన్ని ఖండిస్తూ, సిపి ఐ ఎం పక్షాన మేము వాకౌట్ చేస్తున్నాము .

(సిపి ఐ ఎం పార్టీ గౌరవసభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు )

SRI P. ASHOKGAJAPATHI RAJU: Madam Speaker, Sri N. Indrasena Reddy, the Hon'ble Floor Leader of Bharatiya Janata Party has talked about weather conditions in the state. It is very important issue. The weather conditions in the state are changing from hour to hour and from day-to-day. The Government is ready to give the weather related information to this august House from time to time and there is no objection for it. Whichever way the Hon'ble Members would like to have information, whether it is orally or written, we are ready to provide. Madam Speaker, my appeal through you to this august House is that let us work together to provide succor and relief to the victims of the natural calamities.

మ.2.40

శ్రీ ఎన్.ఇంద్రసేనా రెడ్డి : అధ్యక్షా, చివరగా ఒక చిన్న రిక్వస్ట్. మొన్న అల్లర్లలో చనిపోయిన వారు కాని, లేదా ఇన్‌జూర్ అయిన వారు కాని ఎవరైతే వున్నారో, వారిలో ఇన్నోసెంట్స్ కూడా వున్నారు. కాబట్టి వారికి కంపెన్సేషన్ ఇవ్వడం కోసం పాజిటివ్‌గా ఆలోచిస్తే బాగుంటుందని మా అభిప్రాయం . దానికి పాజిటివ్‌గా స్పందిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : అధ్యక్షా, ఈ రోజు ప్రభుత్వం యొక్క స్టాండ్ చెప్పిన తరువాత, ప్రభుత్వం యొక్క డిఫికల్టీస్ చెప్పిన తరువాత, అపోజిషన్ వారు అండర్‌స్టాండ్ చేసుకుంటారని అనుకున్నాను. కాని దురదృష్టవశాత్తు వారు వాకౌట్ చేసారు. వారికి కాని, ఈ రాష్ట్ర ప్రజానీకానికి కాని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను, మనకు ఫ్లడ్ సిట్యువేషన్ కాని, ఇంకా అనేక సమస్యలున్నాయి. ఇంకా చాలా కార్యక్రమాలు తీసుకోవలసినవి వున్నాయి. ఇప్పుడు జరుగుతున్న వయొలెన్స్‌ను, హింసాత్మక సంఘటనలను చూస్తున్నారు. ఈ ఉద్యమాలను రకరకాలైన రూపాలలో తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నారు. వాటిని మానుకోవాలని, ప్రభుత్వానికి సహకరించాలని వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. మీరు సహకరించండి, రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోదాము, అనేక రంగాలలో అనేక సమస్యలున్నాయి, వాటి మీద దృష్టి సారిద్దామని కోరుతున్నాను.

సి.ఎం .గారి పేషీకి రోజూ ఇతర దేశాలనుంచి ఇ-మెయిల్స్ వస్తున్నాయి. ఏ విధంగా ఇక్కడ జరుగుతున్నది, పోలీసులను కొట్టడం ఏమిటని వారు అడుగుతున్నారు. It is a Law Enforcing Agency and it is one of the State Government's main wings. మనం వారికి అధికారాలను ఇచ్చాము, డ్యూటీలను చెప్పాము. అటువంటి వారిని ఈ విధంగా తరిమి కొడుతున్నారేమిటని ఇ-మెయిల్స్ వస్తున్నాయి. పబ్లిక్ ఒపీనియన్ కూడా చాలా స్పష్టంగా ఇవన్నీ తెలియజేస్తోంది. నేను వారికి మరొకసారి అపీల్ చేస్తున్నాను. ప్రశాంతమైన వాతావరణం కలుగచేయడానికి సహకరించాలని కోరుతున్నాను.

MADAM SPEAKER: Now, the House is adjourned to meet again at 8.30 a.m. on Thursday, the 31st August, 2000.

(The House then adjourned at 2.43 p.m. to meet again at 8.30 a.m. on Thursday, the 31st August, 2000.)

*****